7-73

ఆంధ్రసచిత్రవారపత్రిక

50 పైసలు





"పుట్టినిల్లు – మెట్టినిల్లు" లో శోభన్‌బాబు.

21224




సీతారామాంజనేయ మూవీస్

నిండుకుటుంబం

నిర్మాత: అమరా రామసుబ్బారావు దర్శకత్వం: పి. సాంబశివరావు

విడుదల: శ్రీకల్యాణి పిక్చర్స్ సహనిర్మాత: కొవిశెట్టి శివప్రసాద్ (బాబు) సంగీతం: ఎస్. రాజేశ్వరరావు Roopkala

సీడెడ్: పియస్.ఆర్.పిక్చర్స్, నైజాం: విజయశ్రీ పిక్చర్స్, గుంటూరు: యస్.కంబైన్స్, విశాఖ శ్రీకాకుళం ఒరిస్సా: నార్త్, విశాఖపట్టణం బర్మా రివాత్రియేటర్స్ రిలీజ్.



ఉత్తరాలు

ముఖచిత్రం

22—6—73 సంచికలో రెండవ అట్ట పేజీ రోజారమణి నాకు చాలా బాగా వచ్చింది. చాలా కాలం తర్వాత సత్యమూర్తిగారి కార్టూన్లు చూసి వ్నాం.

యస్. వి. చెట్టి, (విశాఖపట్నం)

(15—6—73) వారపత్రిక చాల బాగుంది రోజారమణి ముఖచిత్రం పత్రికకు నిండు చేకూర్చింది. పత్రికలో కధలు రెండు బాగున్నాయి. కొంగీడి, కీటకి కధలు బాగున్నాయి. రచయితలకు అభివందనములు. సీరియల్ చాల ఇంట రెస్టింగా ఉన్నాయి అని చెప్పటం సందేహంలేదు. శ్రీనివాస్‌గారు చిత్రసీమ గురించి వారం వారం విషయాలు తగ్గిస్తున్నారు. కారణం తెలియుటం లేదు. సినిమా బ్లాకులు ఈవారం చాల బాగు న్నాయి. చరితార్థులు సీరియల్ ఈవారంచాల బాగుంది. వ్యాసాలలో రావుగారి 'ఆంధ్ర సమస్య పరిష్కారం అంటే ఏమిటి.' బాగుంది. తమ్ముల లో ఉన్నది ఉన్నట్లు చెప్పారు.

శోభన, (ప్రత్తిపాడు)

ఫిజీలో ఆంధ్రులు

ఇటీవల ఫిజీ ద్వీపాలలోనున్న ఆంధ్ర సంఘం పాఠశాల వారికి ఉత్తరం రాయడం జరిగింది. వారినుంచి జవాబు వచ్చింది. వారు రాసిన అంశాలు కొన్ని రాస్తున్నాను.

ఫిజీలో 14 వేలమంది ఆంధ్రులున్నారు. వారు అంత విద్యాధికులు కారు. తెలుగుభాష నేర్చు కోవాలని, పత్రికలు, పుస్తకాలు చదవాలని వారికి ఆసక్తి. అక్కడ నాలుగు ప్రాంతాలలో నాలుగు శాఖలున్నాయి. 1941 లో ఆంధ్ర సంఘము ఏర్పరుచుకొన్నారు. దాని జనరల్ మేనేజర్ శ్రీ మాకయ్యగారు. శ్రీ చిన్నవరెడ్డి ఒక తెలుగు స్కూల్‌లో తెలుగు నేర్పుతున్నారు.

అక్కడి ఆంధ్రులకు తెలుగు పత్రికలు, పెద్ద బాలశిక్ష, వీరబ్రహ్మంగారి తత్వాలు, తెలుగు, ఇంగ్లీషు డిక్షనరీ. 1 నుంచి 9 వరకు తెలుగు పాఠ్యగ్రంధాలు కావాలి. వీటి సహాయంవల్ల వీరికి తెలుగు భాషలో తప్పక ఆసక్తి, పరిచయం, ప్రావీణ్యం కలుగుతాయని వారి ఆశ. పత్రికల, పుస్తకాల ప్రచురణకర్తలు, ఆసక్తి అవకాశము వున్న వ్యక్తులు వారికి ఈ సహాయం చేస్తారని ఆశిస్తూ ఉన్నారు. పాతవైనా, పత్రికలు ముఖ్యంగా పిల్లల మాస పత్రికలు, వారపత్రికలు, సినిమా పత్రికలు వారికి పంపవచ్చు. ఫిజీలో ఆంధ్రులు మనకందరికి తమ అభివందనములు తెలియజేయమన్నారు.

వారికి ఉత్తరం రాసేవారు ఏదైనా పంపే వారు ఈ కింది అడ్రసుకు పంపవచ్చును.

Andhra Sangham School
Box 243, Lautoka,
FiJi Islands.

అప్పి కోనేటిరావు, (శ్రీకాకుళం)

ప్రత్యేక రాష్ట్ర సమస్య

ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అత్యవసర పరిస్థితు లలో, హక్కుల పరిరక్షణకోసం సుమారు 5 మాస ములు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని సాగించి యున్నారు. ప్రజా పరిపాలనను రద్దు గావించి రాష్ట్రపతి పాలన విధించుట జరిగినది.

ఈ ఢిల్లీ పాలనలో హెచ్. సి. శరీన్‌గారు కొన్ని విధ్వంసాత్మక కార్యక్రమాలను తలపెట్టి యున్నారు. అందులకు ఆంధ్ర ప్రజలు వీరిని అభినందించ వలసిందే.

ఆంధ్రులు ఉద్యమం ఉధృత రూపం దాల్చి,

అశాంతిని వదలి, శాంతిని నెలకొల్పితే చర్చలు కొనసాగిస్తామని, సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అధికారవర్గం ప్రస్తుతం ఏం చేస్తున్నట్టు?

మళ్ళీ ఆరు నెలలు రాష్ట్రపతిపాలన పొడిగించుట ఢిల్లీ నాయకులకు న్యాయముగాదు. ఒకవేళ పొడిగించిన ఇందిరాగాంధీగారికి ప్రజాపాలనపైగని, ఆంధ్ర ప్రజలపైగాని సదభిప్రాయము లేదని చెప్పాలి.

జై ఆంధ్ర!—జై తెలంగాణా!!

మెట్టు ఆంజిరెడ్డి,
గుంటూరుజిల్లా నిరుద్యోగ సంఘ కార్యదర్శి
(గుంటూరు)

ఆకాశవాణి

ఈ సంవత్సరములో హైదరాబాద్, విజయవాడ కేంద్రాలు సంక్షిప్త శబ్ద చిత్రములు వినిపించినవే వినిపించుటలో ఎక్కువగా పోటి పడుచున్నవి. యీ సంవత్సరములో జనవరినుండి జూన్ వరకు 12 చిత్రములు ప్రసారము చేసిరి. అందులో హైదరాబాద్—7. విచిత్రబంధం, శ్రీకిష్ణ విజయం (2), మనుషులు మారాలి (3), ఇల్లు—ఇల్లాలు (యీ చిత్రం మద్రాసు—బి కేంద్రం ప్రసారము చేయగా దానిని రికార్డుచేసి వినిపించిరి.) రామాలయం (2), మనుషులు మారాలి (4), విచిత్రబంధం (2). యిక పోతే విజయవాడకేంద్రం వారు 5 శ్రీకృష్ణాంజనేయ యుద్ధం(2), మట్టిలో మాణిక్యం (2), అమ్మమాట (2) బుల్లెమ్మ—బుల్లోడు (3) అమ్మమాట (3) (బ్రాకెట్‌లోని సంఖ్యలు ఎన్నిసార్లు ప్రసారము చేసినది తెలుపును.) యీమధ్య వచ్చిన చిత్రాలలో 12 నుండి 14 చిత్రాలు వరకు సంక్షిప్త శబ్ద చిత్రములుగ ప్రసారము చేయవచ్చును కాని ప్రసారము చేసినవే మరల మరల ప్రసారము చేయుచు తెలుగు శ్రోతలను నిరుత్సాహ పరుస్తున్నారు. ఏదో మొక్కుబడికి అన్నట్లుగా ప్రసారము చేయుచున్నారే కాని ప్రత్యేక శ్రద్ధ కనపరచుటలేదు.

సెద్దిరెడ్డి శంకర్‌బాబు, (మచిలీపట్నం)

ఉత్తరాలు

కథలు

15—6—73 పత్రికలో 'కిటికీ' కథలో డాక్టర్ ముదిగొండ శివప్రసాద్‌గారు మహాకవి కాళిదాసు భోజరాజుకు గుణపాఠం నేర్పడానికి కల్లు పాకవద్ద నిలచిన సందర్భంలో భోజరాజు కాళిదాసు నుద్దేశించి అరే బ్రాహ్మణుడివి కల్లు త్రాగుతావా? మాంసం తింటావా? అని అడుగుతాడు. ఏ కావ్యంగానీ ఏ కథగానీ, సినిమా కథగానీ అతనిని బ్రాహ్మణుడిగా రాయలేదే? యాదవుడిగానే చెప్పున్నాయి కదా? అతడు బ్రాహ్మణుడెలా అయ్యాడు. పోనీ మారువేషమా అంటే అలా గెక్కడా వర్ణించలేదే నివరించగలరు.

జగన్నాథశాస్త్రి,
ఆంధ్ర యూనివర్సిటీ
(వాల్తేరు)

* జవాబు

కాళిదాసు యొక్క అసలు కులాన్ని గూర్చిన ప్రసక్తి ఈ కథలో ఎక్కడా లేదు — అవసరం కూడా లేదు 'కాళిదాసుమారువేషం వేసుకొని' (26వపుట 3వ కాలం—24వ పంక్తి 15—6—73 సంచిక)అని స్పష్టంగా కథలో వుంది. అంటే కాళిదాసు 'బ్రాహ్మణవేషం'ధరించాడని అర్థం కాబట్టి కాళిదాసు జన్మసిద్ధంగా బ్రాహ్మణుడు కాడ అనడానికి ఈ కథ అభ్యంతరం చెప్పదు. సరికదా ఇంకా ఉపబలకంగాకూడా వుంటుంది— ఈ కథాశ్లోకానికై వల్లాలకవి,రచించిన 'భోజ ప్రబంధమ్' సంస్కృతగ్రంథం చూడ గలరు—

డాక్టర్ ముదిగొండ శివప్రసాద్. ●

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)
శుక్రవారం : 6—7—73
శ్రీప్రమాదినామ సం॥ ఆషాఢమాసం. శుద్ధసప్తమి
సంపుటము : 66 సంచిక : 42


స్థాపితం 1908
సంపాదకుడు .
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
7. తంబుచెట్టి వీధి, మద్రాసు-1
విడి ప్రతి వెల 50 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం
'రాముడే దేవుడు'లో వాణిశ్రీ.
(చిత్రకారుడు శ్రీ కొండూరు నాగేశ్వరరావు)

సీరియల్ నవలలు :

వ్యాసాలు, శీర్షికలు, సినిమా :


ఇతన్నెలా నమ్మేది? నిన్న నన్ను ప్రేమిస్తున్నానన్నాడు!
చైనా
బ్రెజ్నేవ్
నిక్సన్
కష్టమైన పని
ఆచరణలో చిక్కులు
ప్రజాస్వామ్య సామ్యవాదం అమలు
ఆవిర్లు కక్కుతున్న పాత్ర
ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి
అధిక ధరలు
తమిళనాడులో మద్యనిషేధం రానీ గాక- నేను మాత్రం మద్యపానంలోనే ఉంటాను.
ముఠా తత్వం
అధికార కాంగ్రెస్

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

'......ఇక్కడ ఉన్నాడే'

'భగవంతుడు ఎక్కడో లేడు. నీలోనే ఉన్నాడు' అని వేదాంతులు అన్నట్లు, 'అక్కడ వుండే పాండురంగడు ఇక్కడ వున్నాడే!' అని పండరి భజనపరులు అన్నట్లు ఆంధ్రప్రదేశ్ సమస్యా పరిష్కారం ఢిల్లీలో లేదు, ఇక్కడే ఉందని కేంద్ర దేశీయాంగశాఖా సహాయమంత్రి జూన్ 12న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్న మాటలు. అధికారంలో వున్నా లేకపోయినా, చీటికీ మాటికీ, అయిన దానికి కాని దానికి ఇంద్రప్రస్థానికి పరుగులు తీసే మన నాయకులకు మరొకమారు కనువిప్పు కలిగించి వుంటాయని ఆలోచనాపరులు భావించడం అసంభావ్యం కాదని అనుకోవచ్చు. ఆయన మాటలను బట్టి రాష్ట్రపతి పరిపాలన దాని గడువును మించి కొనసాగడం స్పష్టమయిపోయింది. ప్రజాపాలకులకు వుండవలసిన పట్టువిడుపులు మన నాయకులకు లేనడం, విశాల జాతీయ దృష్టితో కాక అల్పాల్ప విషయాలకే మనం పట్టుకొని ప్రాకులాడుతూ ఉండడం ప్రపంచానికి మరొకమారు వెల్లడయాయి. నాకు చూడగా మన సమస్య సుందోపసుందుల కథలాగ, ముల్కీ సమస్య భస్మాసురుని మోహింప జేసిన మోహినిలాగ కనిపిస్తుంది. శాంతం పాపం!

సంచార గ్రంథాలయం

త్వరలో జంటనగరాల వీధులలో లక్ష రూపాయల ఒక సంచార గ్రంథాలయం మూడువేల గ్రంథాలతో సంచరించడం ప్రారంభిస్తుందని ప్రభుత్వ గ్రంథాలయ శాఖ డైరెక్టరు శ్రీ కె. వి. వి. సుబ్బరాజు ఆ మధ్యన ప్రకటించి విద్యావినోదులకు ఆనందం కలిగించారు. ఇలాటి సంచార గ్రంథాలయం ఏలూరు ప్రాంతంలో దాదాపు యాభై గ్రామాలకు సేవచేస్తున్నదని ఆయన [illegible] ఆశ్చర్యం కలిగినమాట నిజం. మనం వింత కాదన్నా కొన్ని ప్రాంతాలవారు కొన్ని విషయాలలో ముందుంటారనేది నిర్వివాదాంశం. 'పూను స్థైర్యము స్పర్ధలందే' అన్నట్లు మనం వాళ్ళకంటె ముందుకు ఎలా పోతామా అన్న దృష్టితో మెలగాలి గాని, అసూయతో కాదు. సంచార సైకిల్ గ్రంథాలయాలు సంచార సైకిల్ రిక్షా గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నామని పంచమ పంచవర్ష ప్రణాళికలో గ్రంథాలయకార్యకలాపాల విస్తరణకు దాదాపు మూడుకోట్లు కేటాయించబడ్డాయని ఆయన తెలిపినప్పుడు గ్రంథాలయోద్యమ ఫలం వింత మధురముయింది అనిపించింది.



ఆం. ప్ర. లలితకళా అకాడెమీ ప్రదర్శనలో ప్రదర్శించిన "విడెమొసేయవే!" (వర్ణచిత్రం: శ్రీమతి ఇనామిత్ర)

శ్రీ నరీన్ సూక్తి:

పరిపాలన దక్షులను సన్మానించడం ఉచితమని శ్రీ నరీన్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ద్వితీయ వార్షికోత్సవం ప్రారంభిస్తూ అన్నప్పుడు ఈ సన్మానమే ఏర్పాటుచేస్తే, మనదేశంలో ఏ రాష్ట్రానికి జరగాలి ఈ సన్మానం అని ఆలోచిస్తే, కనిష్ఠికా వంగలేదు, అనామికవంగలేదు. బహుమానాలు, సన్మానాలు సంగతి ఎలా వున్నా, లంచగొండితనం వంటి అవినీతిని తొలగించడం అతిముఖ్యమని విజ్ఞులు అనుకున్నారు. లంచం తీసుకొన్నవారిని, ద్రవ్యహీనులను చేసి దేశంనుంచి వెళ్లగొట్టాలని— ఉత్కోచజీవినో ద్రవ్యహీనాన్ కృత్వా ప్రవాసయేత్— అన్నాడు యాజ్ఞవల్క్యుడు. ద్రవ్యమనేమాట అర్థం ధనరూపంలోనైనా, వస్తురూపంలోనైనా అని. ప్రస్తుత వ్యవస్థలో తప్పు చేసినవారిని దండించడమో, బాగా పని నిర్వహించినవారిని బహూకరించడమో అసాధ్యప్రాయమయిందని ఆయన అన్న మరొకమాట ఆలోచించదగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజానికి ప్రతిపౌరుడూ పరిపాలన యంత్రాంగం తనదిగదా అనుకొని వ్యవహరించాలి, కాని, అస్వతంత్ర దశలో వుండిన మనస్తత్వం మనకింకా పోలేదు. ప్రభుత్వాన్ని పరాయి దానినిగానే చూస్తున్నాము. స్వాతంత్ర్య రజతోత్సవం చేసుకొన్నప్పటికీ, విధానాలు రూపొందించడం పైవారి పని అయినా, వాటిని నిర్వహించేవారికి కొంత స్వాతంత్ర్యం ఇవ్వాలని ఆయన చేసిన సూచన నేటి రాజకీయ నాయకులు గ్రహించ వలసింది. భగవంతుడు తానే సృష్టించి తానే లయం చేసినట్లు ఈ

నాయకులు తామేక విధానం స్పష్టస్త్రయా దానికి తామే అడ్డం వస్తుంటారు; అడుగడుగునా. దీనివల్ల కార్యనిర్వాహకులు పని చేయలేక పోవడమే కాక, పరపతి కూడా కోలుపోతుంటారు. తాము విధానాల చేయడం, తక్కిన వారు వాటిని సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా చూడడం, సక్రమంగా లేకపోతే వారితోనే అని బాగా జరిగేట్టు చూడడం — ఇంతమాత్రం చేస్తే పరిపాలన చక్రం పదివందల మైళ్ళవేగంతో నడుస్తుంది.

ఉత్తర ప్రదేశ్ కళా ప్రదర్శనం:—

ఆంధ్రప్రదేశ్ లలిత్ కళా అకాడెమి జూన్ 9వ తేదీ నుంచి 10 రోజుల పాటు కళా భవన్‌లో ఏర్పాటు చేసిన ఉత్తర ప్రదేశ్ కళాకారుల కళాఖండాల ప్రదర్శనం కళా ప్రేమికులకు చాలా ఆనందం చేకూర్చింది. దీనిని ఉత్తర ప్రదేశ్ లలిత కళా అకాడెమి అంతరరాష్ట్ర లలిత్ కళా ప్రదర్శన పరివర్తన పథకం కింద ఆంధ్రప్రదేశ్ లలిత్‌కళా అకాడెమి సహకారంతో ఏర్పాటు చేసింది. దీనిలో 34 వర్ణచిత్రాలు, ఐదు బాతిక్కు, ఆరు గ్రాఫిక్కులు, 12 శిల్పాలు ప్రదర్శించబడినాయి. ప్రాచీన సంప్రదాయ సిద్ధమైన చిత్రాలు మొదలు ఆధునిక సంప్రదాయ పద్ధతికి కూడా ఉండడంవల్ల అన్ని అభిరుచులనూ ఈ ప్రదర్శనం సంతృప్తి పరచిందనవచ్చు. జి. ఎస్. చతుర్వేది 'బందీ', జగదీశ్ గుప్త 'గ్రూప్ ఆన్ మూన్' ఎన్. ఎన్. రాయ్, 'స్ట్రీం అండ్ బ్రైడ్' శ్రీమతి ఇన మిత్ర రచించిన 'విడ్డెము సేయవే' ఎ. ఎస్. పన్వార్ 'కంపోజిషన్ శిల్పం, తపన్ శాంతికారి' 'స్ప్రింగ్ గర్ల్' 'శిల్పం, మొదలయినవి చాలా ఆకర్షకంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, సంఘసేవాశాఖా కార్యదర్శి శ్రీ ఎం. వి. హాశీం ప్రదర్శనం ప్రారంభిస్తూ అన్నట్టు ఇలాటి ప్రదర్శనాలు దేశంలోని వివిధ రాష్ట్ర కళాకారుల మధ్య సమైక్యం కలిగిస్తాయనడం నిర్వివాదం.

శ్రీ బొజ్జం నరసింలు

అర్ధశతాబ్దిగా, తాము పుట్టిన మున్నూరు కాపుకులానికేగాక, తక్కిన వెనుకబడిన కులాలకు కూడ సేవచేస్తూన్న

ప్రాచీన వైద్య పద్ధతులు

అమిత తేనుపులను హరించేవి

1. త్రేనుపులు అధికంగా ఉన్నప్పుడు కొంచెం వోమును నమలి మింగిన త్రేనుపులు తగ్గుతాయి.

2. నాలుగు ఔన్సుల ఉలిమిడిచెట్టు త్రానూ చెక్కను చిదుగగొట్టి ముప్పై ఔన్సుల మంచి పరిశుభ్రమైన నీటిలో వేసి ఇరవై ఔన్సుల నీరు మిగిలేటంత వరకూ బాగా మరగకాచి— వడపోసి—ఆ కషాయాన్ని పూటకు రెండు ఔన్సుల చొప్పున రోజుకు రెండు పూటలా పానం చేయిస్తే అతి త్రేనుపులు నివృత్తిస్తాయి. ఉలిమిడి చెట్టును సంస్కృతంలో వరుణ, తిక్తశాఖ, అశ్మరిఘ్న అని అంటారు. తెలుగులో దీనిని ఉడుముడిచెట్టు, ఉరుమిడిచెట్టు అని కూడా అంటారు. దీని ఆకులు కోలగా వుంటాయి. దీని కాయలు గుండ్రంగా నిమ్మకాయలంతేసి ఉంటాయి. పండితే ఎర్రగా ఉంటాయి.

3. నిమ్మగడ్డితో తయారు చేసిన నూనెను—సుమారు మోతాదు పన్నెండు చుక్కలుండేటట్లుగా లోనికి యిస్తే అమిత త్రేనుపులు కడతాయి.

4. పచ్చి కొబ్బరికాయ (పిందెకన్నా కాస్త పెద్దది. ఇంకా గుజారు కట్టనికాయ) డొక్క రసాన్ని మోతాదు ఒక ఔన్సు చొప్పున రోజూ మూడు పూటలా పానం చేయిస్తే అతి త్రేనుపులు, పుల్లత్రేనుపులు కడతాయి.

5. పుదీనా చెట్టు సమూల చూర్ణాన్ని పూటకు ఒకటి లేదా రెండు చిన్నముల ఎత్తు చొప్పున రోజూ మూడు పూటలా సేవిస్తే అమిత త్రేనుపులు నివృత్తిస్తాయి. దీనిని సంస్కృతంలో పూతని అని, రోచనీ అని అంటారు.

6. లవంగాలు రెండేసి చొప్పున రోజుకు మూడు లేదా నాల్గుసార్లు తిన్నట్లయితే అమిత త్రేనుపులు తగ్గుతాయి.

ఎక్కిళ్ళను హరించేవి

1. నల్లేరుకాడలను కుమ్ములో ఉడికించి రసంతీసి (మోతాదు ఒకటిలేదా రెండు డబ్బుల ఎత్తురసం) అందులో కొద్దిగా తేనెకలిపి యిస్తే దారుణమయిన ఎక్కిళ్ళు కడతాయి.

2. పంచదార, ఏలక పలుకులు నూరి ఆ చూర్ణాన్ని నోట్లో వేసుకొని చప్పరిస్తే ఎక్కిళ్ళు హరిస్తాయి.

3. పావుతులం సోపు చూర్ణాన్ని పటిక పంచదారతో కలిపి తింటే ఎక్కిళ్ళు కడతాయి.

4. ఒక అవున్సు జీలకర్ర కషాయంలో పటిక పంచదార చూర్ణం కలిపి త్రాగితే ఎక్కిళ్ళు హరిస్తాయి.

5. రెండు చిన్నముల ఎత్తు అడవి పసుపు చూర్ణాన్ని —మంచినీళ్ళతో కలిపి త్రాగితే ఎక్కిళ్ళు హరిస్తాయి.

6. అరతులం ఉలవల చూర్ణాన్ని మంచి నీళ్ళలో కలిపి త్రాగితే ఎక్కిళ్ళు కడతాయి.

7. చినాపంచదార తిన్నట్లయితే మాములు ఎక్కిళ్ళు కడతాయి.

8. పంచదార కలిపిన నిమ్మపండ్ల రసం త్రాగితే ఎక్కిళ్ళు హరిస్తాయి.

9. అరఅవున్సు తేనె నాకినట్లయితే ఎక్కిళ్ళు కడతాయి.

10. ఒక అవున్సు ధనియాల కషాయం త్రాగితే ఎక్కిళ్ళు కడతాయి.

11. పల్లేరు, ముయ్యాకుపొన్న, కొండపొన్న ములక, వాకుడు (అఘుపంచమూలములు) వీనితో సిద్ధం చేయబడిన లజపేయను— సైంధవ లవణసహితంగా తగు మోతాదులో పానం చేయిస్తే, దారుణమైన ఎక్కిళ్ళు గల జ్వరితుని ఎక్కిళ్ళు కడతాయి.

(వయస్సుకు, శరీరబలానికి తగ్గట్టు పిల్లలకిచ్చే మోతాదు తగ్గించాలి.)

ఆనికాయలను హరించేవి

(కాలి మడమలయందు— అరిపాదములలో దళసరిగా వున్న చోటులందు — కాలి బొటనవ్రేళ్ళ అడుగున చర్మం దళసరి అయి, కట్టిగా కాయలవలె అగును. వీనికి ఆనికాయలని అంటారు.)

1. ఏనుగు లద్దెను అరిపాదాలకు కొన్నాళ్ళ పాటు నలుచుకుంటే ఆనికాయలు హరిస్తాయి.

2. జీడిమామిడిగింజలోని చమురును కొంచెం వెచ్చచేసి— కొన్నాళ్ళు పైనపూస్తే— ఆనికాయలు హరిస్తాయి.

3. రోజుకొకసారి నల్లజీడి గింజలలోని జీడి ఆనికాయలపై అంటించి— పైన కొంచెం పాడిసున్నం జల్లినట్లయిన ఆనికాయలు హరిస్తాయి.

4. మనిషి చెవిలోని గుబిమిని పూస్తూ వుంటే ఆనికాయలు హరిస్తాయి.

సేకరణ : అఖండి నారాయణమూర్తి

హైదరాబాద్ ...

శ్రీ బొజ్జం నరసింలుగారి వజ్రోత్సవం జూన్ 11వ తేదీన గాంధీభవన్‌లో మహావైభవంగా జరిగింది. తమ జీవితమే వెనుకబడిన కులాలవారి రాజకీయ చైతన్యానికి కొలమానమైన శ్రీ బొజ్జం 1898లో ఇబ్రహీం పట్నంలో జన్మించినా యావదాంధ్ర జాతి సొమ్ము. ఆయన చిన్ననాట వేంకటేశ్వర భక్త సమాజం స్థాపించిన భక్తుడు; పెక్కు పౌరాణిక నాటకాలలో వివిధ పాత్రలు ధరించిన నటశేఖరుడు. 1920లో శ్రీ వామన్‌నాయక్ నాయకత్వాన కాంగ్రెస్‌లో చేరి నిస్వార్థంగా హరిజనుల ఇతర దళిత జాతుల శ్రేయస్సే ప్రధానంగా పరిగణించిన నిస్వార్థ సేవకుడు; గోలకొండ పత్రికకు రెండు దశాబ్దాల పాటు జనరల్ మేనేజర్‌గా వుండి శ్రీ ప్రతాపరెడ్డిగారికి బాసట అయిన ధీరుడు; శ్మశాన వాటిక మొదలు నారాయణగూడ బాలికల పాఠశాల విషయాల వరకు అన్ని సంఘకార్యక్రమాలలోను శ్రద్ధ చూపిన సంఘ సంస్కర్త; సమకాలిక ప్రముఖులతో పాటు నిజాంషాహీని ఎదిరించిన వీర దేశభక్తుడు. ఉత్సవానికి అధ్యక్షత వహించిన మైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు అన్నట్టు శ్రీ బొజ్జం తెలంగాణాలో దళిత జాత్యుద్ధరణోద్యమ పిత; డాక్టర్ చెన్నారెడ్డి, ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తూ అన్నట్టు ఎప్పుడు పదవుల కోసం ప్రాకులాడిన వారు కారు శ్రీ బొజ్జంను తూచిన—తులాభారం చేసిన—వెండిరూపాయలు రూ 3760లు, నిత్య కూలీలకు అరువివ్వడానికి నిర్ణయించడం ఎంతైన సమంజసంగా వుంది.

ఉపశ్రుతి

'ఏమిటి చదువుకున్నారు?' అన్నాను ఏదో కరపత్రం చూస్తున్న ఒక బస్సు ప్రయాణికుడ్ని. 'శ్రీ అజిత్‌సింగ్ పంచి పెట్టిన 'బస్సు ప్రయాణికులకు విజ్ఞప్తి' అన్నారు ఆయన. 'మనం రాజ్యాంగాన్నే ఖాతరు చేయడం లేదు గదా! ఇలాటి కరపత్రాలు లెక్కా పక్కా?' అన్నాను. 'అలా అనకండి. గోపాయి చిట్కాలూ పని చేస్తాయి ఒకొకప్పుడు?' అన్నారు ఆయన.

ఒక పౌర్ణమిరాత్రి



దివాభాష్యం సూరీడు

✸ ఆ నాడు పౌర్ణమి.

అది రాత్రి పదిగంటల సమయం.

తెల్లని గ్లాస్కో దుస్తులలోవున్న నేను అప్రయత్నంగా ఆ మేడ మెట్లు ఎక్కుతున్నాను. ఆ వ్యక్తి నా ముందర నడుస్తూ నాకు దారి చూపిస్తున్నాడు. నా మనసు విపరీతంగా కలవరపడుతోంది. అడుగులు భారంగా పడుతున్నాయి. ఈ పనినుండి నన్ను తప్పిద్దామని విశ్వప్రయత్నం చేసి ఓడిపోయిన నా అంతరాత్మ ఏడుస్తోంది. దాని ఏడుపు వినిపించుకునే స్థితిలో లేను నేను. మనసులో ఎక్కడో మూల దాగివున్న ఓ కోరిక—ఇంతయి, ఇంతింతయి, ఆ పనిని చేయమని పురిగొల్పింది. దాని ప్రేరేపణకు దాసుణ్ణయిపోయాను. మిన్ను ముట్టే సుఖమేదో అనుభవిద్దామని, ఆ మేడ మెట్లు ఎక్కుతున్నాను.

నా ఎదుట ఒక గుమ్మంవద్ద ఆగేడు ఆ వ్యక్తి. అతని వెనుక నేనూ ఆగేను. కొద్ది క్షణాలలోనే తలుపు రెండూ తెరుచుకున్నాయి. నావద్ద సెలవు తీసుకుని, మెట్లు దిగి వెళ్ళిపోయాడు ఆ వ్యక్తి. ఎదురుగానున్న సన్నటి తెరను తొలగిస్తూ, సందేహంగా ఆ గదిలో అడుగు పెట్టాను. తెలిసీ తెలియని మంచి పరిమళమేదో నాకు ఆహ్వానం పలికింది. ఎదురుగా ఎవ్వరూ లేరు. ఖరీదైన సోఫా సెట్టు మాత్రం ఖాళీగా కనిపించింది. ఏమి చెయ్యాలో తోచక అలాగే నిలబడ్డాను.

ఒక్క నిముషం నిశ్శబ్దంగా గడిచిన తర్వాత, నడివయస్సులోవున్న ఒకతె ప్రక్క గదిలోనుంచి వచ్చింది. చేతిలోవున్న చెక్క పొడిసీసా సెంటర్ టేబిల్ మీద ఉంచుతూ, 'కూర్చోండి బాబూ! వెన్నెలాంటి మీ మనసు గురించీ, వెన్నెలలాంటి మీ అందం గురించి ఆ సుందరం చెప్పాడు. మీలాంటి కళారాధకులు ఎవ్వరో గాని మా గుమ్మాలు తొక్కరు. మీ అభిరుచికి సరిపోయేలాగా ఏర్పాట్లన్నీ చేశాము. పాప ముస్తాబవుతోంది. ఇప్పుడే వచ్చేస్తుంది' అని చెప్పి, అంతర్ధానమయింది.

నా హృదయభారం సగం తగ్గినట్లయింది. 'ఆమె మాటల్లో ఎంత ఆత్మీయత ఉట్టిపడుతోంది?! ఈ లాలనకోసమే ఇటువంటి చల్లని మాటలకోసమేనా నేనింతదూరం వచ్చాను?' అనుకుంటూ ఆ సోఫాలో కూలబడ్డాను. ఫోమ్ రబ్బర్ మెత్తదనంలో మునిగిపోయాను.

నా ప్రయత్నమేమీ లేకుండానే, ఒక్కసారిగా నా 'జానకి' గుర్తుకు వచ్చింది. లేత గులాబి రంగులో, నున్నగా మెరుస్తూ, నా ఎదురుగానున్న గోడపై, అందమైన ఆమె రూపం, అమాయకమైన నా పాపతి వదనాలూ కనిపించాయి. నా వంటినిండా

చెమటలు పోశాయి; భయం భయంగా నా ముఖాన్ని మరో వైపు త్రిప్పుకున్నాను. గుండెలపై కుడిచేతితో రాసుకుంటూ మరో నిముషానికల్లా ధైర్యం కూడగట్టుకున్నాను అంతవరకూ వచ్చాక, అన్నిమెట్లు ఎక్కాక, నేను పిరికిపందలా ప్రవర్తించకూడదు! చేయదలచుకున్న తప్పు, జీవితానికంతకూ ఒక్కసారి, ఒకే ఒక్కసారి మొట్టమొదటి సారిగా చేసేసి, ఆ పాడు కోరికను నా హృదయకుహరంలోనుంచి శాశ్వతంగా పార ద్రోలాలి! ఆ కొద్ది క్షణాలలో, నేననుభవించే కళాత్మకమైన అనుభూతు లన్నింటినీ చిరస్మరణీయంగా నా మనసులో ముద్రవేసి ఉంచుకోవాలి! అంత రాత్రివేళ గ్లాస్కో బట్టలు కట్టి, ఇంటి బయట కాలు పెట్టి నప్పుడే, ఖరీదయిన కిళ్ళీని నా నోట నొక్కి నప్పుడే—నాకు తెలుసు—నా వ్యక్తిత్వం పతనమార్పుబడిందని. అంతవరకూ వచ్చాక, అన్ని మెట్లు ఎక్కాక, ఆ ఫోమ్ రబ్బర్ సోఫాలో కూలబడ్డాక, ఇంక ఆ విషయం తర్కించడం అనవసరం!!

తెర వెనుకనున్న తలుపులు తెరుచుకున్న శబ్దం గుర్తు చేసింది నేనక్కడున్నానని. అప్రయత్నంగా అటువైపు చూచాను విలువైన సిల్కు తెర వెనుక ఒక చక్కని

ఒక పౌర్ణమి రాత్రి

మోహనాంగి రూపం కనిపించి, ఆ గదిలోకి నన్ను రమ్మని ఆహ్వానించి, అంతర్ధాన మయింది మరోసారి నాకు నేనే ధైర్యం పలుకుని, ఒక్క నిట్టూర్పు విడచి, సోఫాలోనుంచి లేచి, మౌనంగా అటు వైపు నడిచాను. మెల్లిగా గొంతు సవరించుకుని, తెర తొలగిస్తూ ఆ గదిలో అడుగు పెట్టాను. నా వెనుక తలుపు దానంతటదే మూసుకుంది. ముదర నీలిరంగు కాంతి గదినంతా ఆవరించి వుంది. గదిలోని వస్తువులన్నీ మసక మసకగా కనిపిస్తున్నాయి. విశాల మయిన ఆ గది మధ్య అత్యాధునికమైన రెండు మంచాలపైన పరిశుభ్రమైన పరుపులు రెండు ప్రక్క ప్రక్కగా పరచబడి వున్నాయి మృదువైన పర్షియన్ తివాచీ పాదాల క్రింద గిలిగింతలు పెడుతోంది. నీలిరంగులో ముచ్చటగా మెరుస్తున్న గోడలపై శృంగారరస ప్రధానమైన రంగు రంగుల చిత్రాలు అక్కడక్కడ కనిపిస్తు న్నాయి. నా ఎదట ఎడమవైపు మూలగా, మనిషంత ఎత్తునగల ఖరీదైన నిలువుటద్దం, దాని ముందర అత్తరులు సెంటు సీసాలూ కళ కళ లాడుతూ కన్నులపండుగ చేస్తున్నాయి. మరో మూల ఆ గోడవార బ్రౌన్ రంగు సోఫా ఒకటి సొంపుగా కనిపిస్తోంది. ఎయిర్‌కండిషన్ ప్రభావంవల్ల గది అంతా చల్లగా వుంది తెరలు తెరలుగా వస్తున్న యూడికొలోన్ వాసనలు ఘ్రాణేంద్రియాన్ని నషాళిస్తున్నాయి. నా కుడి చేతివైపు ఒక చక్కని నైలాన్ తెర, ఈ గోడనుండి ఆ గోడ వరకూ విస్తరించుకుని మనిషంత ఎత్తున వ్రేలాడుతోంది ఆ తెర వెనుక తూర్పువైపున వున్న గోడకు విశాలమైన కిటికీ, దానికి అమర్చబడిన రంగు రంగుల తలుపులు, రమ్యంగా కనిపిస్తు న్నాయి గదిలోకి తొంగిచూచే చందమామ కాంతి కిరణాలు ఆ అద్దాల తలుపుల ద్వారా అరడుగులమేర—నైలాన్ తెర వరకూ, భూమిమీద రంగు రంగుల ముగ్గులు పెడు తున్నాయి. ఎప్పుడో నే రాసిన కథలూ ఎక్కడో నే విన్న గాథలు సినిమా రీళ్ళలా నా మనసులో మెదిలాయి.

అంతవరకూ రోదించిన నా అంతరాత్మ అలసిపోయి నిద్రపోయింది. నాలోని కళారాధకుడు ఒక్కసారిగా కన్ను విప్పి, నా శరీరంలోని ప్రతి అణువునూ నిద్ర లేపాడు. తొలి యవ్వనంలో నాలో కల్గిన భావ పరంపరలలో, ఆనాటి ఆనందంలో, ఆ విషాదంలో ... వాటన్నింటి మైకంలో మునిగి తేలుతోంది నా మనసు! నే పూనిన పని తప్పుగా నాకేమాత్రం అనిపించడం లేదు! మళ్ళీ అన్నాళ్ళకి అటువంటి రాత్రి ఒక్కటే చాలు! స్వర్గం అన్నది వేరే వున్నదో లేదో, ఆ క్షణంలో ఆ గదిలో, నే స్వర్గాన్నే చూస్తున్నాను!! ఆ అనుభూతి నే మరచి పోలేను!!

నైలాన్ తెరకు అవతలివైపున ఒక కదలిక నన్ను ఆకర్షించింది అటువైపు చూచాను మల్లెపువ్వులాంటి తెల్లని టెరిలిన్ చీర మేలిముసుగులోనున్న ఒక యువతి అటువైపుగానున్న రేడియోగ్రామ్ సవరించి, గదిలోని కాంతిని మరికొంత తగ్గించి, విశాలమైన ఆ కిటికీ ముందర, రంగుల ముగ్గుల్లో ఒక చక్కని భరత నాట్య భంగిమలో కూర్చుంది వైణిక సార్వభౌమ శ్రీ చిట్టిబాబుగారి వీణావాద్యం వీనులవిందుగా వినిపిస్తోంది అతి సున్నితంగా—ఆ రేడియోగ్రామ్ ద్వారా! అది వినిపించే రాగం విషాదమయం ఆ రాగమంటే



విజయవాడవాస్తవ్యులు శ్రీ నిమ్మగడ్డ వెంకటకృష్ణారావుగారి ద్వితీయ కుమార్తె చి. సౌ. దుర్గాభవానీకి దెందులూరువాస్తవ్యులు శ్రీ కొనదాల శ్రీమన్నారాయణ చౌదరికి మే 23న వివాహం జరిగింది.

నాకు పరమాయిన్నం ... ఆ వెన్నెల కాంతి నాకు పరమన్నపేతి! వళ్ళంతా తెల్ల టెరిలిన్ చీరలో కప్పుకున్న ఆ అందాల భరిణ, రంగు రంగుల వెన్నెల కాంతిలో మునుగుతూ దివినుండి దిగివచ్చిన దేవతా స్వరూపంలా కనిపిస్తూంది. మందారపుష్పంలోని మకరందం త్రాగుతున్న మధుపంలా ఆమెవైపు చూస్తూ మౌనంగా కొన్ని మధురక్షణాలు గడిపాను.

నా వెనుక ఏదో అలజడి! తలుపు తెరుచుకుంది. నే వింతకు ముందు చూచిన ఆ వయసు మళ్ళిన వయ్యారి అందమైన పళ్ళెంలో పెట్టి మధువుతెచ్చి, ఆ సోఫా ముందున్న మేజామీద వుంచి వెళ్ళి పోతూంది! వెంటనే నాకు గుర్తుకు వచ్చింది నేనున్నది నా ఊహాలోకాలలో కాదని, ఖరీదైన ఒక వేశ్య యింట్లోనని!! నా మనస్సు చివుక్కుమంది, అందరి విటులలాగే నన్నూ జమకడుతున్నారని!! నేను వేరని, నా మనసు వేరని వాళ్ళకు తెలియదు. మధువు లేకుండానే మత్తెక్కించే ఆవేశం నాలో దాగివుందనీ అసలైన ఆనందం అనుభవించడానికి మధువు అవసరం అని వాళ్ళకు తెలియాలని నే నూహించుకోడం పొరపాటు! అయినా ఆ విషయం ఆమెకు చెప్పాలనిపించింది! ఆ యింట అడుగిడిన తర్వాత, మొట్టమొదటి సారిగా నానోట మాట వచ్చింది.

'ఇలా చూడండి! అవి నాకు అనవసరం! తీసికెళ్ళి పోవచ్చు!' అన్నాను ఆమె మద్దేశించి.

ఆమె నా భావాలను తేలిగ్గా పసిగట్టేసింది. 'నొచ్చుకోకు బాబూ! నీకోసం నీ స్నేహితుడు మాకు పంపిన డబ్బుకు మేము చేయవలసిన కనీసపు సౌకర్యాలలో ఇది ఒకటి! నీకు నచ్చకపోతే పుచ్చుకోకు. నీవు అందరిలాంటి వాడివి కాదని తెలిసికూడా ఈ విషయంలో పొరపాటు చేశాను. రోలా అనుకోకు' అంటూ గోడమీదకు ఒకసారి చెయ్యి పోనిచ్చి, తలుపు తెరుచుకుని అక్కడి నుండి వెళ్ళిపోయింది. గదిలో కాంతి మరింత తగ్గిపోయింది. తలుపు తిరిగి మూసుకుంది. అయోమయంగా కొన్ని క్షణాలు అటువైపే చూశాను. వృత్తిలో వింతవైన పుణ్యాం?! ఆ ఖాతాదారుల అవసరాలపై వారికి వింత శ్రద్ధ! తమ సేవలోని వివరాలను వింత నిశితంగా పరిశీలిస్తున్నారు?! ఆ సృష్టిధానికి ఆమెకు మనసులోనే జోహారు లర్పించుకున్నాను.

ఎదురుగావున్న గోడ గడియారం అతి సున్నితంగా పదకొండు గంటలు కొట్టింది. కాలం వృధా చేసుకోవద్దని అది నన్ను హెచ్చరిస్తున్నట్లనిపించింది! అవును! నేనా మధుర క్షణాలను వృధా చేసుకోకూడదు!!

ఆ తెరకు — అవతలివైపున — రంగుల వెన్నెలలో — ఆ మేలిముసుగులో ఆమె! — తెరకు ఇవతలివైపున ఆమెకు ఓ అయిదు మీటర్ల దూరంలో గుమ్మం దగ్గర నేను!!

తలుపు గడియ మూశాను.

ఒక్కసారి గదినంతా పరిశీలించాను.

ఆమెతో మాట్లాడాలి. ఒక వార కాంతతో, ఒంటరిగా, రహస్యంగా, మొట్ట మొదటిసారిగా మాట్లాడాలి! ఇప్పుడో నే రాసిన కథలలో, అలాంటి పరిసరాలలో నా కథానాయకునిచే పలికించేటప్పుడు బహుశా

(62వ పేజీ చూడండి)

'సెంటిమెంటల్ పిక్చర్స్ బోర్...'

'సెంటిమెంటల్ పిక్చర్స్ బోర్... దేవదాసులాంటి పాత్రలు నాకు ఇష్టముండదు. నాచురాలిటీని లైక్ చేస్తాను. అతిశయాలు నాకు ఇష్టం లేదు...' అన్నది కుమారి పి. వి. రమణమ్మ, క్వీన్ మేరీస్ కాలేజీ బి. ఏ. ఫైనల్ (తెలుగు) విద్యార్థిని.

'సినిమాల్లో అల్లరి చిల్లరగా వేసే వేషాలుకూడా నాకు ఇష్టముండదు. శోభన్‌బాబు అంటే నాకు ఇష్టం' అన్నది నటుల గురించి మాటాడుతూ.

క్విక్కింటర్వ్యూ

'హిందీ పిక్చర్లంటే నాకు బాగా యిష్టం. ఈమధ్య వచ్చిన తెలుగు వాటిల్లో 'పండంటి కాపురం' నచ్చింది' అంది.

తెలుగు హీరోయిన్స్‌లో శారద అంటే నాకు అభిమానం.

హిందీలో జయభాదురి జితేంద్ర అంటే యిష్టం.

కుమారి రమణమ్మ కథలూ అవీ రాస్తుంటుంది. రావికొండ, బీనాదేవి, ప్రేమేదుల విశాలాక్షి అభిమాన రచయితలు.

'క్లాసులు ఎగ్గొట్టి ఎప్పుడయినా సినిమాకు వెళ్తారా...' అడిగాను.

'ఫ్రెండ్సు బలవంతం చేస్తే వెళ్ళాను' అంది.

'పరీక్షల్లో కూడానా...?' అంటే— 'లేదు. పరీక్షల్లో వెళ్ళను. బుద్ధిగా చదువుకుంటాను' అని సమాధానమిచ్చింది.

లౌ మారేజెస్‌మీద దురభిప్రాయం లేదట... 'గాఢంగా అంతటి పరిస్థితి ఏర్పడుతుందని నేను అనుకోవడం



పి. వి. రమణమ్మ

లేదు...' అంది ఆమె.

ఇంకా పై చదువులు చదవాలని లెక్చరరుగా స్థిరపడాలని రమణమ్మ కోరిక.

ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం అర్థం లేని ఉద్యమం అంటుంది రమణమ్మ. ...ఈ సందర్భంగా నిరాహార దీక్షలో పాల్గొన్నది! —సితదాసు.

డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎస్. ఎన్. ఆర్. వినుకొండ

3 సం.ల క్రితం బాబు పుట్టి, బలహీనంగా వుండి, తల నిలపక, చేతులు కాళ్ళు కదల్చక, 1½ సం.లు బ్రతికి చనిపోయాడు. ఆ బాబుని కడుపుతో వుండేటప్పుడు నాకు బి. పి. వుందని చెప్పారు. మరల ఇంకొక బాబు పుట్టాడు. ఇప్పుడు బాబు వయస్సు 2 నెలలు. ఈ బాబు లావుగానే వున్నాడు. మెడలు నిలవటం లేదు. మాకు భయంగా వున్నది.

* రెండవ నెలలోనే మెడలు నిలవటం లేదనేది మీలోని భయాన్ని సూచిస్తోంది. మెడలు నిలవటం దాదాపు 4వ నెల చివరి వరకూ జరగవచ్చును. ఇంతకుముందు కాన్పులో పిల్లవాడికి 'సెరిబ్రల్ పాల్సీ' వచ్చి వుంటుంది. అందువలన అలా అయింది. ఈ బాబు చేతులు కాళ్ళు కదల్చ కలుగుతున్నాడు కాబట్టి ఏం ప్రమాదం లేదు.

ఒక సోదరి—చిత్తూరు

బహిష్టు అయిన రోజులలో విపరీతమైన కడుపునొప్పి వస్తుంది. దానికి నివారణోపాయం ఏమిటి?

* ఇలా కడుపునొప్పి ఆడవారిలో నూటికి నలభై శాతం, ఏదో ఒక సమయంలో, వుంటూనే వుంటుంది. దీనిని 'డిస్‌మెనోరియా' అంటారు.

బహిష్టు అయినప్పుడు, రక్తస్రావం గర్భాశయంలో జరుగుతుంది. ఈ నెత్తురు గర్భాశయ ద్వారం చిన్నదిగా వుండటం వల్ల, రక్తం ముద్దలు ముద్దలుగా వుండటంవల్ల బయటికి రాక ఈ నెప్పి వస్తుంది. ఇలా జరగటం పిల్లలు కలగని స్త్రీలలోనూ, వివాహము కాని వారిలోనూ ఎక్కువగా కనిపిస్తుంది.

నెప్పి ఉన్నప్పుడు, ఆస్పిరిన్, బరాల్గాన్ వంటి మందులు, నోవాల్జిన్ మాత్రలు వేసుకొంటే తాత్కాలికంగా ఉపశమనం కలుగుతుంది.

కె. ఎస్. ప్రసాద్—చింతలపూడి

సిఫిలిస్ షాంకర్‌ని తెలియక అశ్రద్ధ చేశాను. శస్త్ర చికిత్స వల్ల ప్రమాదమా? పెన్సిలిన్ రియాక్షన్ ఇచ్చినప్పుడు, ఆ మందులాగే పనిచేసేవి వున్నాయా?

* సిఫిలిస్ ఏ దశలో వున్నా, క్రమబద్ధంగా మందులు వాడినప్పుడు తగ్గటానికి అవకాశము వున్నది. సిఫిలిస్‌కు, శస్త్ర చికిత్సకు సంబంధము లేదు. (షాంకర్‌కు) పెన్సిలిన్ రియాక్షను వున్నవారు వైద్యుల సలహా ప్రకారం ఇతర మందులు (అక్రోమైసిన్ వంటివి) వాడవచ్చును.

కె. మురళీమోహన్, జమ్మలమడుగు

చింతచిన్న దెబ్బ తగిలినా, గట్టి వస్తువులుతిన్నా చిగుళ్ళవెంట నెత్తురు కారుతుంది.

* మీరు నెత్తురు పరీక్ష చేయించుకోవాలి. (బ్లీడింగ్‌టైమ్, క్లాటింగ్‌టైమ్) విటమిన్ 'సి', విటమిన్ 'కె' మాత్రలు వాడవలసి వుంటుంది. రోజుకి 500 మిల్లీగ్రాముల విటమిన్ సి, (నిరంతరంగా) 10 మిల్లీగ్రాముల విటమిన్ కె (10 రోజులపాటు) తీసుకొంటు ఫలితం కనిపిస్తుంది.

ఎస్. రేవతి, మద్రాసు

నాకు 15 సం.లు వయస్సు. అప్పుడప్పుడూ గుండెనెప్పి, కడుపునెప్పివస్తుంది. ఇంట్లోనివారు నమ్మటంలేదు.

* ఎక్కువకారం, పులుపు తీసుకోకండి. మజ్జిగ, పాలు, అరటిపండ్లు మున్నగువాటి వల్ల, మంచి ఫలితం కనిపిస్తుంది. ఆహార విషయంలో నియమాలు పాటించక మింటేకి మందులు మటుకు వాడితే ప్రయోజనం లేదు.

ఇక మందులు — ఆగ్రిట్స్, యూనియెంజైమ్ — ఈ రెండు పూటకి ఒకటి చొప్పున మూడుపూటలు తీసుకోండి. ఇలా దాదాపు ఒక నెలరోజులు తీసుకొని నిలిపి వేయండి.

శ్రీమతి సూర్యకుమారి వేణుగోపాల్, జమ్మలమడుగు

'ప్రెగ్నెన్సీ' సమయంలో ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాలి? విటమిన్ మాత్రలు తీసుకొంటే పిల్లలకు బుద్ధిమాంద్యము వస్తున్నదని చదివాము. ఈ సమయంలో కాళ్ళ వాపులు ప్రమాదమా?

* తల్లి గర్భవతి వున్నప్పుడు, ఆహార విషయంలో తగు జాగ్రత్త చూపించాలి. ఆకుకూరలు, పాలు, పండ్లు, బాగా తీసుకోవాలి, మామూలు వ్యాయామము చేస్తూనే వుండాలి (అంటే మామూలుగా చేసుకొనే ఇంటిపని) పూర్తి విశ్రాంతి హానికరము.

ప్రతినెలా, బ్లడ్ ప్రెషర్, మూత్రములో ఆల్బ్యుమిన్ హెచ్చు, నెత్తురులో హిమోగ్లోబిన్ హెచ్చు చేయించుకోవాలి. అదిగాకుండా, గర్భంలో శిశువు యొక్క పొజిషన్ మొదలయినవి అప్పుడప్పుడు పరీక్ష చేయించుకోవాలి.

కాళ్ళు వాపు వున్నప్పుడు, బి. పి. వున్నప్పుడు, అశ్రద్ధ చేస్తే టాక్సీమియా ఆఫ్ ప్రెగ్నెన్సీ రాగలదు. అలా జరిగితే తల్లికి, శిశువుకి ప్రమాదము వచ్చును. ఉప్పు తగ్గించటం, లిపిడెక్స మాత్రలు డాక్టర్ల సలహాతో వాడాలి. విటమిన్ మాత్రలకి పిల్లల బుద్ధి మాంద్యానికీ, నిర్ధారణగా ఇంతవరకూ ఏ సంబంధము లేదు.

సి. రామారావు, విశాఖపట్నం

నాకు తెలిసిన ఒక అమ్మాయి, తన తోటివారు పిల్లల తల్లులైనా, ఇంకా రజస్వల కాలేదు, ఆ అమ్మాయి చాలా మానసిక వ్యధ చెందుతోంది.

* ఆ అమ్మాయిని నిపుణులైన లేడీ డాక్టర్లకి చూపించండి. ప్రైమరీ ఎమెనోరియా వల్ల రజస్వల అవకుండా వుండవచ్చును. పిట్యూటరీ, సెక్స్ గ్రంథులు సరిగా పనిచేయక పోవటం, గర్భాశయంలో లోపాలు, మొదలగునవి కొన్ని కారణాలు.



'సుశీ! అర్నెల్ల క్రితంవరకూ నీ జీవితం నా యిష్టమొచ్చినట్లు నడిచింది! ఇప్పుడూ నీవు నా చెప్పుచేతల్లో వుండాలని భావించటం నా మూర్ఖత్వమే! ఐనా, నీ శ్రేయస్సు కోరేదాన్నిగా, నిన్ను నిర్దేశించటానికి సాహసిస్తున్నాను. అక్కడికి వెళ్ళగానే పిచ్చి ఆలోచన్లు చేయక వెంటనే బావకు ఉత్తరం రాయి. నీ ఉత్తరం చూసుకుని బావ సంతోషపడాలి! బావ సంతోషమే నా సంతోషం...'

ఆకాశాన్ని మబ్బులు అల్లుకుంటున్నాయి. చలిగాలి ప్రారంభమైంది! ప్లాట్‌ఫారంమీద జనం వెయిటింగ్‌హాల్లోకి సర్దుకుంటున్నారు. ఐదు నిమిషాలు నిశ్చింతగా నిల్చున్న రైలు గార్డు విజిల్ వినగానే ఉలిక్కిపడ్డట్లు కూతేసి సంచలనం రేపింది. జనం రైలు పెట్టెల దగ్గరికి పరుగెత్తుకొచ్చారు. రెండో కూతేసి నత్త నడక సాగించింది రైలు. చేతనైనమేరకు జనంకూడ పెట్టెల ననుసరించారు. క్రమంగా బండి వేగాన్ని పుంజుకోవటం, టప టపమని చినుకులు రాలటం ఒకేసారి జరిగింది!

ఆడవాళ్ళ పెట్టెలో కిటికీ దగ్గర కూర్చుంది సుశీల. ఇంటి దగ్గర బయల్దేరేటప్పుడు అక్కయ్య చెప్పిన మాటలు మనసును కెలుకుతున్నాయి. ఎంత జాణతనం ప్రదర్శించింది! బావ సంతోషంకోసం తన్నా విధంగా నిర్దేశించవలసి వచ్చిందట! చివరకు స్టేషన్‌కుకూడ రాలేదు సాగనంపటానికి! అంత అపరాధం తనేం జేసింది? నిజమే! అర్నెల్ల క్రితం వరకూ తన జీవితం అక్కయ్యా వాళ్ళ ఆధీనంలోనే గడిచింది! ఇప్పుడు తను స్వతంత్రురాలు! స్వతంత్ర జీవితంలో జీవితాన్ని గురించి ఆలోచించటం నేర్చుకుంది. తప్పనిసరిగా నేర్చుకుంది. మనిషి చుట్టూ విశాలమైన సమాజం వుంది! కొరుకుడు పడని పరిస్థితులన్నాయి! తనూ, తన ఉద్యోగం తనకు కొత్త! అంతవరకూ ఒకరు చెబితే వింటానికి అలవాటు పడ్డది. వివరేం చెప్పినా వినటమే తెలుసు! నోరు తెరిచి మాట్లాడవలసిన అవసరం కలగలేదు. కానీ, ఉద్యోగంలో చేరాక పరిస్థితి వేరు. అనేక సందర్భాల్లో సహచరుల దగ్గర తనూ తన అభిప్రాయాలు ప్రకటించవలసి వస్తోంది! నిద్రాణమైయున్న మనసు మేలుకున్నట్లుగా

అత్యుత్సాహమైన ఉత్సాహం కలిగేది! క్లాసులో పిల్లలతో కలకలిసి పరేసరి! హాయ్! తనకూ ఇంత బాగా మాట్లాడటం చేతవును? తన మనసులో యున్న అభిప్రాయాలు నిద్రపోతున్నాయి కాబోలు! మాటల్ని ఇంత పొందికగా పేర్చగలుగుతుంది! అవి లివ్వపడిన క్షణాలున్నాయి! తన్ను తాను విరక్త్యంధానే మనిషి జీవితంగా నాలుగో పంతమ్మా శర్పవుతుందనిపించింది! అదో అనివార్యమైన బానిసత్వం! చదువు సంధ్యలు నేర్చి, స్వతంత్రంగా బతికే స్థితి వచ్చేవరకూ పెద్దం భావాలకు దాసులుగా మెలగడమే వ్యక్తుల మనుగడకున్న ఏకైక లక్ష్యం అనుకుంది తను. తన మనుగడ లక్ష్యం మారింది! అర్నెల్ల క్రితం తన స్థితి వేరు! ఇప్పటి స్థితివేరు! ఎక్కడా పోలిక లేదు! అందుకే, అక్కయ్యతో తన వుద్దేశాన్ని నిర్భయంగా తెలిపింది! కనీసం రెండేళ్ళనా, స్వేచ్ఛగా బ్రతక నియ్యమని అర్థించింది! కాని ఏం ఏం ప్రయోజనం? 'కృతఘ్నత' అన్న పదం వాడనే వాడింది! అక్కయ్య వయస్సులో తనకంటే చాల పెద్దది! కన్నతల్లి కన్న మిన్నగా ప్రేమించి, పెద్ద జేసిన పుణ్యాత్మురాలు! తన జీవితానికి అర్థం ఏర్పడింది ఆమె సంకల్పం వల్లనే! బావ మనసు నొప్పించకుండా, బావ ఒక్కసారైనా విసుగు చెందటానికి అవకాశమివ్వకుండా, దాదాపు పదేళ్ళు తన్ను కడుపులో పెట్టుకుని కాపాడింది! అలాంటి అక్కయ్య తన్నెందుకు కఠినంగా శిక్షించాలనుకుంటుందో అర్థం కాలేదు. బావ తన పట్ల నిర్దయుడయినా ఉంటే సహజమని సరిపెట్టుకోగలదు తను. బావకు నచ్చ చెప్పవలసిన అక్కయ్య తన్నే నిందించింది. నాలుగుమాట్లు సంపాదించటం చేతనయ్యే సరికి తన కళ్ళకు కావరమెక్కిందట! మెచ్చుకోవటానికి తప్ప నోటికి రాని తన బ్రతుకు పచ్చగిల్లి పొగరు పెంచుకుందట! తను అన్నీ సహించుకుంది! అక్కయ్య పైకి అనకపోయినా, మాటల్లో ప్రకటించిన తీవ్రమైన కసికి కారణాన్ని తను సులభంగానే వూహించగలిగింది! కళ్ళు చెమ్మగిలాయి! ఏ వూహా పైకే తన మనసుకు అన్నేళ్ళగా దూరం జేసిందో, ఆ భయంకరమైన వూహకే అక్కయ్య వూపిరి పోసినప్పుడు తన గుండె

ఆరోజు రాకపోదు

పెట్టి పోయింది!

'ఏమ్మా, అట్లా ఠక్కున కొడుతుంటే తడుస్తూ కూర్చున్నావు. చలి వేయటం లేదూ?'

పక్కామె పలకరింపుతో తెప్పరిల్లింది సుశీల. సమిటి చెంగుతో ముఖం తుడుచుకుని, తప్పని సరైనట్లు చిన్నగా నవ్వింది కిటికీలన్నీ మూయటం వల్ల పెట్టెంతా దాదాపు చీకటిగా వుంది! తనొక్కతే వర్షాన్ని పట్టించుకోలేదన్నమాట! అన్నట్లు, వూరు విడిచి గంట కావస్తున్నా. వర్షం వెంటాడుతుండటం గమనించనే లేదు తను.

'ఏ వూరు పోవాలమ్మా?' పక్కామె ప్రశ్నించింది.

'అనుపాలెం! ఇంకెంత, అర్ధగంటలో దిగిపోతాను!' కిటికీ అద్దం వేస్తూ జవాబు చెప్పింది సుశీల.

'మీ పుట్టిల్లా?' పక్కామె వూరుకోలేదు.

'కాదు...'

'అత్తగారూరా?'

'కాదండీ...'

'మరేం పనిమీద పోతున్నావు?'

ఎందుకో ఆ ఆరాలన్నీ? అర్ధగంటలో దూరమైపోయే వ్యక్తిని గురించి ఏదో తెల్సుకోవాలని ఆమె ప్రయాస! లేనిపోని లంపటం! చెప్పనందువల్ల ప్రయోజనం లేకపోయినా, ఆమె తృప్తికోసం అనుపాలెంలో ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పింది సుశీల. అంతటితో తృప్తిపడి మరో పక్కకు తిరిగిందామె!

ముందు పరుగెత్తుతున్న రైల్లో సుశీల మనసు అంతకన్న వేగంగా వెనక్కి పయనించి సమాధి స్థితిని పొందింది, పెట్టెలో ఆవరించివున్న తద్భిన్నమైన వాతావరణం లోనే!

తను పుట్టిన సంవత్సరానికి అమ్మ చనిపోయింది! అక్కయ్యకు అప్పటికి పన్నెండేళ్ళు! మగపిల్లలు లేరు. తమ కుటుంబానికి అక్కయ్యే ఆడదిక్కయింది! అక్కయ్య చదువు మాన్పించారు నాన్న. వయసుకు మించిన బాధ్యత అక్కయ్యమీద పడ్డది. ఇంటిపని, వంటపని, తన పోషణ అక్కయ్యకు అలవిమాలిన పన్లే! ఐనా, నాన్న దాన్ని ఆ విషయాల్లోనే అంతేలేరట్లు జేశాడు! నాన్న గవర్నమెంటు ఉద్యోగి! ఒక్క ఆదివారాలు మినహాయిస్తే, మిగతారోజులన్నీ నాన్న హడావిడితోనే గడిచిపోయేవి! అక్కయ్య జీవితానికి అప్పటినుంచే ఒక క్రమం ఏర్పడింది.

మరి రెండేళ్ళకు అక్కయ్య రజస్వల కావటంతో నాన్న దిగులు పడ్డాడు. అక్కయ్య పెళ్లి సమస్యయింది! ఎలాగో పెళ్ళిజేసి అక్కయ్య బరువు వదిలించుకున్నా తను నాన్నకు కొరకరాని సమస్య! మూడేళ్ళ పసిదాంతో ఆడదిక్కు లేకుండా వీలా నిర్వహించాలో నాన్న అనుభవానికి అర్థంకాలేదు! మూర్తీభవించినఅమాయకత్వం అక్కయ్యది! అరవ చాకిరీ చెయ్యటం తప్ప దానికి మరొక ప్రసక్తి తెలీదు! అప్పుడప్పుడు నాన్న తెలిసిన వాళ్ళతో అక్కయ్య పెళ్ళి విషయం సంప్రదిస్తుంటే, తలుపు చాటు నుండి విని, కంటతడి పెట్టుకునేది. పెళ్లయితే, నాన్నను, తన్ను విడిచి భర్త దగ్గరకు వెళ్ళి తీరాలన్నది దానికి ఖచ్చితంగా తెలిసిన సత్యం! వద్దనే ధైర్యం మొదలే లేదు! పెళ్ళిని నిరాకరించటం మహాపరాధమని కూడ దాని వుద్దేశం! మొత్తానికి నాన్న అక్కయ్య పెళ్లి ప్రయత్నం ముమ్మరంగానే చేశాడు! బెజవాడలో రైల్వే వుద్యోగం చేస్తున్న బావ దొరికాడు. పెళ్ళికొడుకు కుండవలసిన కనీస అర్హతలున్నాయి బావకు! బుద్ధిమంతుడు, అమ్మాయిల ముఖాల్లోకి కన్నెత్తి చూడలేని పిరికివాడు. కాఫీని ఇంట్లో తప్ప, అదీ రోజుకు రెండుసార్లే, హోటల్స్‌లో తాగని పొదుపరి! అన్నిటికీ మించి అక్కను మెచ్చినవాడు. వెయ్యి రూపాయలిస్తే చాలన్న ఉదారుడు. పెద్ద సమస్యనుకున్న అక్కయ్య పెళ్ళి సులభంగా సలక్షణంగా జరిగిపోయింది! అర్నెల్లన్నా గడవకుండా అక్కయ్యను వెంటబెట్టుకు పోయాడు బావ.

అక్కయ్య వెళ్ళిపోయాక ఒక సంవత్సరంపాటు నాన్న తనతో చాలా బాధలు పడ్డాడు. ఇల్లూడవటం, అంట్లు తోమటం తప్పితే అన్ని పన్లూ నాన్నే చక్కబెట్టుకోవలసి వచ్చేది! సగం స్త్రీత్వాన్ని సంతరించుకున్నాడు! అక్కయ్య ఏటా దీపావళి పండక్కు మాత్రం వచ్చి నాలుగురోజులుండి వెళ్ళేది. అక్కయ్య వున్న నాలుగు రోజులు

విజంగా నాన్నకు పండగే అనిపించిందట! ఏడాదిగా పొందిన అలసటను తృప్తిగా తీర్చుకున్నాడు!

మొదట్లో ఎవరెంత నూరిపోసినా చెవి కెక్కించుకోని నాన్న, పరిస్థితులకు తట్టుకోలేక, మళ్ళీ పెళ్ళి జేసుకున్నాడు. పిన్ని అక్కయ్య కంటే ఐదారేళ్ళు పెద్ద! పిన్నివాళ్ళు నాన్న ఆగర్భ దరిద్రుడు! అమ్మాయి ఒక యింటిదైతే చాలనుకుని రెండో సంబంధానికిచ్చాడు! కట్న కానుకలు ఇవ్వలేదు. నాన్న వయస్సు కూడ నలభై లేవు! అక్కయ్య లాగే పిన్నికూడ మూడు నాలుగు తరగతులతోనే చదువు ముగించింది! విచిత్రమల్లా, నాన్న వివాహానికి అక్కయ్య బావ రాక పోవటమే!

కట్టుకున్న భర్త దృష్టిలో, ప్రత్యక్షంగా ప్రేమాదరాల్ని అనుభవించే తనలాంటి పసి మనస్సుల్లో ఏ స్త్రీకైనా మన్నన లభిస్తుంది! ఆ స్త్రీ తల్లిగానీ, సవతి తల్లిగానీ! కానీ లోకం-లోకం దాకా ఎందుకూ, ఇరుగు పొరుగు వాళ్ళ చాలు ఏడిపించి విశ్రమన్ను చెయ్యటానికి! తన కప్పట్లో ఏం తెలిసేది కాదు. చుట్టుపక్కల ఆడ వాళ్ళు పిన్ని దగ్గర కూర్చోబెట్టుకుని ఏవేవో చెబుతుండేవాళ్ళు! అన్నీ పిన్ని గురించే! అనేకసార్లు వాళ్ళు తన చెంపలు నిమిరినట్లూ, కళ్ళల్లోకి జాలిగా చూసినట్లూ లీలగా గుర్తు! వాళ్ళ వ్యథేమిటో తన కర్థమయితేగా! బహుశః వాళ్ళే తనకు పిన్నిని 'పిన్నీ' అని పిలవాలని బోధించివుంటారు.

సవతితల్లి నడక 'నరకం'లాంటి దేదీ చవిచూడకుండానే తనకు పదేళ్ళొచ్చాయి! వయసుతో పాటు వూహా పెరిగింది! పొరుగమ్మల మాటలకు టీకా తెలీకపోయినా, తాత్పర్యం గ్రహించగలిగేది! ఆ ఐదారేళ్ళ కాలంలో అక్కయ్య రెండుమూడుసార్లు మాత్రం వచ్చింది! ప్రతిసారీ వెళ్ళిపోయే ముందు తన్ను ఆమె గుండెల కదుముకుని కన్నీళ్ళు కార్చేది! కారణం తనకు అంతు బట్టలేదు.

తన చదవు విషయం కూడా ప్రస్తావించుకోవాలి మరి! నాన్న తన్ను నిర్లక్ష్యం చేశాడని కొందరి అభిప్రాయం! సవతితల్లి సవతిబిడ్డని బాగుపడనివ్వటం ఏకాలంలో వుందీ అని తన కళ్ళముందే మూతి విరిచిన వాళ్ళున్నారు. ఏమైనా, తను బడిముఖం చూడనిమాట నిజం! అంతమాత్రం చేత చదువు రాలేదని చెప్పటం సాధ్యంకాదు. ఎన్నో పలకలు పగలగొట్టింది! పుస్తకాలు చించింది! బలపాలను చిలిపిగా పిండి జేసింది! శతకాల్లో పద్యాలు ఎన్నో నోటికి వచ్చు! ఇరవై ఎక్కాలను అర్థగంటలో అప్పజెప్పగలిగిన తన సామర్థ్యాన్ని బడికి వెళుతుండే పొరుగుపిల్లలు మెచ్చుకోవటం బాగా జ్ఞాపకం. పిన్నికి తనపట్ల ప్రేమ వుందో లేదోగాని, చదువులో తన ఈడు వాళ్ళతో సమవుజ్జీగా వుండటానికి పిన్ని శ్రద్ధాసక్తులే కారణం!

సరిగ్గా ఓ ఏడాది గడిచేటప్పటికి మిన్ను విరిగి మీద పడినట్లుంది! తనకు కాదు! మొదట పొరుగమ్మలకు, కొంచం ఆలస్యంగా అక్కయ్యకు. పిన్నికి బాబు పుట్టాడు. తనెంత మురిసిపోయింది! ముద్దులు మూటకట్టే ముఖం, చాక్లెట్ లాంటి చిన్నముక్కూ, బుజ్జి చేతులూ ఎన్నిసార్లు స్పృశించినా తనివి తీరేదికాదు. వాడు నవ్వినా, కేర్‌మని చెవులు చిల్లులు పడేలా ఏడ్చినా ఒకేవిధమైన ఆనందం పొందేది తను! పుస్తకాలకంటే వాడే ప్రియమైపొయ్యాడు! పిన్ని అప్పుడప్పుడూ తన్ను మందలిస్తుండేది! చదవు మానేసి అస్తమానం బాబుతో కాలక్షేపంజేస్తే అక్కయ్యదగ్గరికి పంపేస్తానని బెదిరించింది కూడ! అయినా, తనేం భయపడ లేదు! బాబు నిద్రపోయే సమయాల్లో పుస్తకాలు ముందరేసుకునేది తను.

పిన్ని ఏ ఉద్దేశంతో అన్నదోగానీ, ఆ తర్వాత పిన్నిమాటే అక్షరాల యదార్థమైంది! ఓరోజు అనుకోకుండా వూడిపడ్డది అక్కయ్య. ఆఫీసుకువెళ్ళే తొందరలో వున్నాడు నాన్న. మామూలుగా యోగక్షేమాలు విచారించటమయింది! నాన్న కోటు తొడుక్కుంటువున్నప్పుడు, ఆమె రాక కారణం చెప్పింది అక్కయ్య. నాన్న మ్రాన్పడిపోయాడు, ఎవరో గుండె కత్తిరించినట్లుగా పిన్ని విలవిల్లాడింది! సజల నేత్రాలతో తన కళ్ళలోకి అతిదీనంగా చూట్టం తన పసిమనసుకే రంపపుకోతయిందంటే అతిశయోక్తి లేదు.

'నాన్నా! సుశీల ఇక యిక్కడవుండటం క్షేమంకాదు. అసలు దాని పుట్టుకలోనే మనం సవరించలేని లోపం ఏర్పడింది! కనీసం, దాని రెక్కలమీద అది బ్రతికే వీలైనా మనం కల్పించగలగాలి! ఇక్కడ అది సాధ్యపడదు! అందుకే నేను దాన్ని తీసుకుపోదామని వచ్చాను. మూడుగంటల బండికి వెళ్ళిపోతాం! మీరేం బాధపడొద్దు...'

ప్రతి పదాన్ని నొక్కిచెప్పింది అక్కయ్య. ఆమె నిర్ణయాన్ని అభినందించాలో, అభిశంసించాలో తేల్చుకోలేకపోయాడు నాన్న. పిన్నికి చేతనయింది, అచేతనంగా వుండి



పోవటమే. తన స్థితి అవ్యక్తం!

అక్కయ్యకు సమాధానం చెప్పకుండానే నాన్న ఆఫీసుకు వెళ్ళిపోయాడు. రెండు గంటలవరకూ ఇల్లు స్మశానంలా తయారైంది! వివరిమధ్య మాటల్లేవు. అరాచకాన్ని సహించలేని శాంతిప్రియుడిలా బాబు కూడ మౌనముద్ర వహించాడు.

పావుగంటలో తన బట్టలన్నీ పెట్టెలో సర్దేసింది అక్కయ్య. మాటమాత్రంగా పిన్నితో చెప్పి రోడ్డుమీదికి వెళ్ళిపోయింది, 'రావే సుశీ' అని తన్ను హెచ్చరించి. ఏమిటో! గుండెల్లో దుఃఖం వీగదట్టింది! క్షణం నిల్చుంటే కళ్ళు కాలవలైతవేమో నన్న భయం ఒకవంక! బాబునుమాత్రం గుండెక్కున ముద్దుపెట్టుకుని, కుంటినడకతోనే వెళ్లి అక్కయ్యను కలుసుకంది తను.

అక్కయ్యకి బావకి తనో దురదృష్టవంతురాలని నమ్మకం. కానీ, ఏదో ఆశ వాళ్లిరువురినీ పీడిస్తుండేది. తన జీవితానికి ఓ పరమార్థం ఏర్పడితీరాలని సంకల్పం! వాళ్ల దురాశకు తను నవ్వుకునేది నిర్లిప్తంగా! అయినా, వాళ్ల ప్రయత్నానికి సహకరించకపోతే ద్రోహం జేసినట్లవుతుం దని, అహోరాత్రాలు కృషిజేసింది. ఇద్దరు ట్యూషన్ మేష్టర్లు! ఒకాయన ఉదయం వచ్చి మెట్రిక్యులేషన్ పుస్తకాలు నూరిపోసి పోతుండేవాడు సాయంత్రం మేష్టారు హిందీకి ప్రత్యేకం! మొత్తం పదేళ్ల ప్రణాళిక! ప్రణాళిక విజయవంతమైతే అక్కయ్య కోరిక నెరవేరుతుంది! తనూ ఏహిందీ పండిట్ వుద్యోగంలోనో పొట్ట బోసుకుంటుంది!

ప్రణాళికలో ప్రథమార్థం పూర్తయ్యేసరికి మెట్రిక్యులేషన్ పాసవటంతోపాటు, మరికొన్ని హిందీ పరీక్షల్లోకూడ నెగ్గింది తను. బెజవాడ టౌను కావటంవల్లా, తదితర పుస్తకాలు చదవటంవల్లా కొద్దో గొప్పో ప్రపంచజ్ఞానమూ అమిరి వుండొచ్చు! లేకపోతే తన మనసులో కొత్త ఆలోచనలు రేకెత్తటానికి ఆస్కారంలేదు. ఆ ఆలోచన్లు సాధారణమైనవికావు, కృంగదీసేవి!

మొదటిదీ, ముఖ్యమైందీ దేవుడు తన్ను అన్యాయం జేశాడన్నది. అంతవరదాకా తన కాలు కుంటిదని దిగులు పడిన క్షణం లేదు. పిన్ని దగ్గరువున్నప్పుడు పొయ్యిమంత్రం

ఆరోజు రాకపోదు

పూట బయట అరుగుమీద కూర్చునీ, పిల్లలు పరుగు పందేలు తీస్తుంటే సంతోషంతో చప్పట్లు చరుస్తుండేది! పిల్లలూ తనపట్ల ప్రేమగా వుండేవాళ్లు. కానీ, యీడు ముదిరాక ఆలోచనారీతి మారిపోయింది!

కొరుక్కు తింటానికి పనికొచ్చే అందచందాలున్నయి! పరీక్షలు పాసు కావటానికి వలసిన తెలివితేటలకు కొరత లేదు! మరో ఐదేళ్లు కష్టపడితే వుద్యోగార్హత కూడ వస్తుంది. అంతేనా జీవితం? అలా వంటరి జీవితాన్ని జీవితాంతం గడపటం సాధ్యమా? అనుభవించటానికి అక్కరకు రాని లావణ్యం ప్రసాదించాడు దేవుడు అంగవైకల్యాన్ని తోడుజేసి. తన్నెవరు కోరి వివాహం జేసుకుంటారు? పురుషుడి సాహసానికి, తెగింపుకీ అగ్ని పరీక్షగా నిలిచే అంగవైకల్యం!

ఆలోచనలను అదుపులో వుంచుకుంటూ హిందీ పరీక్షలన్నీ పాసుకావటం, హిందీ పండిట్ ట్రైనింగ్ కూడ పూర్తి చేయుటం తర్వాత ఐదేళ్ళలో తను సాధించిన ఘనవిజయాలు. అవ్యక్తమైన గర్వం పొడసూపింది తనలో! తనూ వుద్యోగస్థురాలవుతుంది. పరాశ్రయంలో బ్రతకాల్సిన దుస్థితి వుండదు. వస్తుతః కుంటి వాళ్ళంటే ఎవరైనా జాలిపడతారు. ఎవ్వరూ గేలి చేయరు! హేళన చేయరు. కనీసం ఆర్థికంగానైనా స్వతంత్రం లభిస్తుంది. ఆపాటి జీవితమైనా ఎంతమంది స్త్రీలకు లభ్యమవుతోంది?

బావ విశేష ప్రయత్నం వల్ల జిల్లా పరిషత్ స్కూల్లో హిందీ పండిట్‌గా నియమింపబడ్డది తను. అదే సమయంలో బావకు చిత్రంగా ట్రాన్స్‌ఫర్ అయింది బెజవాడ నుంచి మంగళగిరికి! అక్కడికి దాదాపు యాభైమైళ్ళ దూరంలో వున్న అనుపాలెంలో తన వుద్యోగం! పరాయిచోట వంటరిగా బ్రతకాలి అన్న లేశ మాత్రమైన భావన తన కళ్లలో మేఘాలు సృష్టించింది! కానీ వెళ్లి తీరాలి! బ్రతుకు తెరువుకోసం పొరుగూరే కాదు, ఖండాంతరమైనా వెళ్ళక తప్పదు! అందులోను తనలాంటి దైహోపహతులకు అన్నీ కోరుకున్నట్లు జరుగుతాయా? జరగాలని ఆశిం

చటం పెద్ద నేరమవుతుంది!

ఉద్యోగంలో చేరింది! కొత్త ప్రదేశంలో మనుషులు కొత్త అనిపించినా. వాళ్ళ ఆదరాభిమానాల్లో, నడతలో వింత గోచరించలేదు. తనమాటే వాళ్లని ఆకట్టుకుందో, రూపురేఖలు ఆకర్షించాయో, తన అంగవైకల్యమే వాళ్లల్లో వాత్సల్యాన్ని ప్రవహింపజేసిందో చెప్పలేదు. మొత్తానికి జీవితం తృప్తికరంగా సాగిపోతోంది!

చేరిన మూణ్ణెల్లకీ దసరా శలవలొచ్చాయి! మనసంతా బాబు ఆక్రమించాడు. ఆనాటి పిన్ని విషాదస్వరూపం కళ్ల ముందు ద్యోతకమయింది! నాన్న వీలా వున్నాడో? బాబు పదేళ్లవాడయి వుంటాడు!

బాబుదగ్గరికి వెళ్లాలన్న బలీయమైన కోరిక, ఎంతయెత్తుగా లేచినా విరిగిపడే కెరటంలా, అక్కయ్య జ్ఞాపకంతో మనసులోనే నొరిగిపోయింది! ఉద్యోగంలో చేరాక మొదటిసారిగా వచ్చిన శలవలు! అక్కయ్యను చూట్టమే ధర్మం!

తనెంతో మారిపోయిందనీ, ఇదివరకులేని హుందాతనం శరీరంలోని ప్రతి అంగుళంలోనూ వెల్లివిరుస్తుందనీ అక్కయ్య పొగడలేక తబ్బిబ్బైంది! కాని, సిగ్గు ముంచుకు రావటానికి కారణం బావ మెచ్చుకోలు! తనూ మనిషి, అందునా స్త్రీ, సహజంగానే తెగముడిసిపోయింది!

ఆ రాత్రి...

సమయం పదిగంటలు! ఇంతకీ నిద్ర రాలేదు. తన వ్యర్థ సౌందర్యం గురించే తపన చెందుతోంది మనసు. చివరకు తను చేసుకున్న నిర్ణయం, పురుషుణ్ణి గురించి కలలోకూడ తలచకూడదని! అదే తన జీవయాత్రకు పునులు బాటను కుంది!

ఆ సమయానికే పక్కగదిలోంచి అక్కయ్య బావల మాటలు వినిపించి, చెవులప్పగించిందట!

'మీ మేనల్లుడు సుందరం. మరీ పోకిరిగా తయారైనా డంటున్నారుగా! అతన్నొక మార్గంలో పెట్టాలంటే నేనో వుపాయం చెబుతాను...' అంది అక్కయ్య.

'ఏమిటో అది?' బావ నవ్వాడు.

'సుశీలను ముడిపెడితే దాని బ్రతుకూ పరిపూర్ణమవుతుంది! దాన్ని అంటిపెట్టుకుని ఉన్నాటికైనా మనిషవుతాడతను. ఏమం

టారు?'

'బంగారంలాంటి పిల్లాడు...'

'అబ్బబ్బ! అది బంగారమేనండీ! అందుకే, దానికీ జీవితసుఖం అబ్బాలని నా ఆరాటం! ఎంత బంగారమైనా కుంటి దాన్ని పొవందల్చి ఎవరు చేసుకుంటారు?'

'అదీ నిజమే!'

'కాబట్టి వాళ్ళిద్దరికీ వివాహం చేద్దాం! సుశీల ఎంతో సంతోషిస్తుంది. పెట్టి పోషించలేకపోయినా, సుందరాన్ని పువ్వుల్లో పెట్టి పూజిస్తుంది. దాని సంగతి నాకు తెలుసు.'

'సరే! నీకు లేని అభ్యంతరం నాకేమిటి? సుశీల నడిగి తెలుసుకో...'

'సుందరాన్ని ఒప్పించే బాధ్యత మీది.'

'రేపే ఉత్తరం రాసి రప్పిస్తా!'

'పొద్దున్నే సుశీలతో చెప్పేస్తా నేను. అది మటుకు కాదంటుందేమిటి?'

'కాదంటే నువ్వూరుకుంటావా?'

'పిన్ని దగ్గరే ఇప్పటిదాకా వున్నట్లయితే ఇంటెడు చాకిరీచేస్తూ పనిమనిషిలా బతుకుతుండేది! నాన్నమీద కసికొద్దీ, సుశీలను తీసుకొచ్చి ఇంతదాన్ని చేశాను. ఈ పెళ్ళి కూడ జరిపించావంటే నలుగురూ వాళ్ళిద్దరినీ దుయ్యబట్టటం తథ్యం!'

'ఘనమేలే! ఇక లైటార్పి పడుకో...'

'ఈ ఘనత మీకూ దక్కుతుందిలే!'

అంతటితో వాళ్ళ మాటలు ఆగిపోయినయి! నవ్వాలో, ఏడవాలో అర్థంకాలేదు తనకు. వివాహాన్ని గురించిన వూహ మధురంగా వుండాలి! జీవితంమీద వెగటు కలిగించి. వివాహపు కోరికనే నమూలంగా రూపుమాపే ప్రతిపాదన విన్నప్పుడు అశ్రువులు ఒలికించవలసింది కన్నీళ్ళనే! తెల్లవారుతుంది! అక్కయ్య తన్ను నిలదీసి అడుగుతుంది! ఏదో సమాధానం చెప్పాలి! అహం! ఏదో చెబితే సరిపోదు! ఆమెకు తృప్తికరంగ వుండాలి! విద్యాబుద్ధులు నేర్పించి, ప్రయోజకురాలుగా జేసినందుకు అమె ఆశించే 'కృతజ్ఞత'కు ఏమాత్రం విరుద్ధంగా వుండకూడదు! తనకు పరీక్షాసమయం!

సుందరం! అప్పటికి నాలుగైదుసార్లు స్కూలుఫైనల్ పరీక్ష తప్పి, ఇంటికి పెద్దవాడుగా తల్లిదండ్రుల చేతి కందిరాక, జులాయిగా తిరుగుతున్న మగవాడు! బావ మేనల్లుడు! బావ భాషలోనే 'పోకిరివాడు.'

అతనికి తన్ను ముడేస్తోందట అక్కయ్య! తనేం మగవాడి తోడుకోసం తపించిపోవటం లేదే! తహతహలాడటం లేదే! వ్యక్తిగా తన అర్హతలన్నీ, అంగవైకల్యం ముందు తృణప్రాయమన్నమాట! అక్కయ్య ఎంత సంకుచితంగా ఆలోచించింది! ! ఆనాడు నాన్న విషయంలోనూ అంతే! పునర్వివాహం చేసుకున్నందుకు ఆయన వాత్సల్యాన్ని శంకించింది; సవతితల్లి అన్న నెపంతో పిన్నిని ద్వేషించింది! తన్ను ఆదరించటంలో అక్కయ్య అంతర్యం, వాళ్ళిద్దరినీ అపఖ్యాతిపాలు చేయటమే! నిజంగా తన దౌర్భాగ్యం కాకపోతే అక్కయ్యను గురించి జుగుప్సాకరమైన ఆలోచన రావటమేమిటి? బుద్ధి వికసించటం, వివేచనాజ్ఞానం విస్తరించటంకూడ మనిషికి ప్రతిబంధకమేనేమో! రాత్రంతా కంటతడితోనే కరిగిపోయింది!

మర్నాటి ఉదయం! కాఫీ చేతికందిస్తూ 'సుశీ' అంటూ నవ్వింది అక్కయ్య. ప్రతిగా నవ్వటం తనవల్ల కాలేదు.

'సుందరంతో నీ వివాహం సెటిల్ చేద్దామనుకుంటున్నా! బావకూడా 'యస్' అన్నాడు. నీ వుద్దేశం చెప్పు...'

ఇరేకానయారే! సెటిల్ చేసే శాంతి అన్నాడు! బావ 'ఎస్' అనటం ఆశ్చర్యం కాబోలు!

'నాకు యిష్టంలేదక్కయ్యా! సుందరం కాదు—పెళ్ళి...' తప్పించుకునే ప్రయత్నం చేసింది తను.

'ఇదేమిటే పిచ్చిదానా, పెళ్ళి యిష్టం లేకపోవటమేమిటి?'


'కుంటి బ్రతుక్కి ఆ దొక్కటే తక్కువా?'

'సుశీ!'

'ఔనక్కయ్యా! ప్రశాంత సాగరం లాంటిది నా ప్రస్తుత జీవితం. తొందరపడితే సెను తుపాను పుట్టిందని పెళ్ళిని నిందించుకోవల్సి వస్తుంది! కన్నులోనే మంట కాటుకెందుకు?'

'ఇంత డొంకతిరుగుడెందుకే, సుందరం యిష్టంలేదని ఒక్కమాటతో నా పరువు తియ్యరాదూ?'

అంతలోనే ఆవేశం! కళ్ళల్లో మంటలు! ఒకళ్ళపట్ల చెను తలంపుతో మరొకరికి మంచి చేసి, ఆ మంచిని పెంచుకుందామనే తాపత్రయంలో చెడుని వూహించలేని అయోమయస్థితిలో వుంది అక్కయ్య. అంతకంటే



నిమ్మళంగా నిలా మాట్లాడుతుంది? తనూ ఆవేశపడితే అనవసరపు రభస!

'అక్కయ్యా! ఇందులో నీ వయసు పోయ్యేదేముంది చెప్పు! పెళ్ళిపట్ల నాకు ఆసక్తి లేదు! దయచేసి నన్ను అపార్థం చేసుకోవద్దు...' అంది వినయంగా తను, కుంటికాలివంక చూస్తూ.

అప్పుడే వరసగా, 'కృతఘ్నత', 'పళ్ల పొగరు', 'కళ్ళకావరం'లాంటి కఠిన పద జాలాన్ని ప్రయోగించింది అక్కయ్య.

ఆ రోజు రాకపోదు

వారంరోజుల శెలవలు గడ్డుగానే గడి చాయి! సుందరం రాలేదు! బహుశః బావ ఉత్తరం రాయలేదేమో అనుకుంది తను. శెలవలు పూర్తయి బయల్దేరేటప్పుడు అక్కయ్య గావించిన ఉపదేశం, వెళ్ళిన వెంటనే ఉత్తరం రాయమని! అమె సంతోషంకోసం కాదు. బావను సంతోష పెట్టటానికి! అంటే, అయన తన ఉన్నతికోసం త్యాగంజేసిన డబ్బుకు కృతజ్ఞతా సూచకమైన జాబు!

'టీచర్రోయ్, టీచరు! హిందీ టీచ రొచ్చింది...' ఇద్దరు ముగ్గురు పిల్లలు అరుచుకుంటూ ప్లాట్‌ఫారంమీద దూకు లాడుతుండటంతో, ఉలిక్కిపడి కిందికి దిగింది సుశీల!

'నమస్తే టీచర్, నమస్తే టీచర్...' అనుకుంటూ పిల్లలు సుశీల దగ్గరికి చేరారు.

ఒకడు చేతిలో పెట్టె లాక్కున్నాడు. మరొకడు బుట్ట గుంజుకున్నాడు. ఏదీ దొరకని మూడోవాడు టీచర్ చేతిలోని పర్సువంక కుతూహలంగా చూశాడు. అది వాడి చేతిలో పెట్టి ముందుకు సాగింది సుశీల.

* * *

సాయంత్రం ఆరుగంటలు! ఇంటి ముందు ఖాళీ ప్రదేశంలో మంచం వాల్చుకు కూర్చుంది. అప్పుడప్పుడు వీస్తున్నగాలికి, వేపకొమ్మలు వీరసంగా కదులుతున్నాయి! ఇంకా వెలుగు మూత పడలేదు.

ప్రియమైన అక్కయ్యకు చెల్లెలు నమస్కరించి వ్రాయునది! మూడుగంట లకు ఇక్కడికి క్షేమంగా చేరుకున్నాను. రేపటినుంచి స్కూలు! ఆ వాతావరణంలో ఇమిడిపోతే ఉత్తరం వ్రాయటానికి ఆలస్య మవుతుందన్న భయంతో ఈరోజు సాయం త్రమే ఆ పని పూర్తిచేస్తున్నాను. నాకు వివాహకాంక్ష లేదని చెప్పలేను. కాని అందని పండుకు అర్రులు చాచటం మూర్ఖత్వం కదూ! అసలా ప్రయత్నమే విరమించుకుంటే అదో రకమైన తృప్తి! ఏదో అండకోసం అంగలారిస్తే జీవితం చీడపురుగు నాశ్రయించే చిగురుటాకు వంద మవుతుంది. అంతకన్న ఇది మేలైనది! పోనీ, ఎప్పటికైనా వివాహేచ్ఛ ప్రబల మైతే కన్నెలందరిలాగే, నన్ను కోరుకున్న వాడినే చేసుకుంటా. 'ఆరోజు రాకపోదు' అన్న ఆశతో జీవిస్తా! ఇంకేం వ్రాయను? శెలవ్,

నీ చెల్లి

సుశీల.

భారతీయ చిత్రకారులు

రచన, చిత్రాలు: కాళిపు సోమరాజు

పిరాజీ సాగరా

శ్రీ పిరాజీ రాజస్థాన్‌లో 1931లో జన్మించేరు. కాని అహమ్మదాబాద్‌లో స్థిరనివాస మున్నారు. అంచేత ఈ రెండు ప్రాంతాల ప్రభావం వీరి చిత్రాల మీద కనిపిస్తుంది. అహమ్మదాబాద్‌లోను, బొంబాయి జె. జె. లోను చిత్ర కళాభ్యాసం చేసేరు.

మొదట్లో వీరు పెయింటింగ్ చేసే వారు. కాని ఆతర్వాత కొలాజ్ శైలిని స్వీకరించేరు. కొలాజ్ శైలిలో వీరి చిత్రాల్ని సులువుగా గుర్తించ వచ్చును. వీరు కర్ర, గాజుపూసలు, లోహము, ప్రింటింగ్ బ్లాక్సు ఉపయో గిస్తారు.




వీరికి తళుకు రంగులు యిష్టం. వర్తులాలు, అర్ధవృత్తాలు, సర్పాకృతు లపై పూసలు అమర్చబడి తాంత్రిక ఆ కృతుల్ని సంతరించుకొని ఉంటాయి వీరి చిత్రాలు.

1963లో అహమ్మదాబాద్‌లో వీరి చిత్రాలు మొదట ప్రదర్శింప బడ్డాయి. తర్వాత ఢిల్లీ, బొంబాయి లలో నాలుగుసార్లు ప్రదర్శితమయ్యాయి. అంతర్జాతీయ ప్రదర్శనాలలో వీరి చిత్రాలున్నాయి. 1963లో లలితకళా అకాడమీ వారు, గుజరాతు, బెంగాల్ ప్రభుత్వాలు వీరికి చాలా బహుమతు లిచ్చి సన్మానించేరు.

సీరియల్

వీడని మబ్బులు



తమిరిశ జానకి

జరిగిన కథ

నిలయ చెల్లెలు రోజ. రోగంతో తీసుకుంటున్న ముసలి తండ్రి ఒకడున్నాడు. సంసారం బాధ్యత అంతా నిలయదే. ఆమె ఒక ఆఫీసులో పని చేస్తున్నది. ఆ ఆఫీసులోనే పని చేస్తున్న భాస్కర్రావు ఆమెని పెళ్ళాడతానన్నాడు. కాని, కుటుంబ పరిస్థితి దృష్ట్యా నిలయ అంగీకరించలేదు. రోజకి సినిమాలంటే పిచ్చి. ఆమెకి తగినవాడే మోహన్. సినిమాల్లో చేర్పిస్తానని రోజని మద్రాసు తీసుకు వచ్చాడు మోహన్. నిలయా మధూ ఒకరినొకరు ప్రేమించుకున్నారు. కాని మధు తల్లి అందుకు సమ్మతించలేదు. వేరే సంబంధం గురించి చెప్పింది. మధు తల్లడిల్లి పోయాడు.

6

రోజులు గడిచిపోతున్నాయి. మధు అప్పుడప్పుడు వచ్చి కబుర్లు చెప్తుండడంవల్ల కొంత తృప్తిగానూ, మనసుకి ఉల్లాసంగానూ అనిపించేది...కానీ ఇప్పుడు...మధు విదేశంలో ఉన్నాడు. నా అన్నవాళ్ళుగానీ, ఆత్మీయవాళ్ళుగానీ ఎవరూ లేరింక. ఆఫీసుకో భాస్కర్రావు. ఇరుగు పొరుగువాళ్ళల్లో పార్వతమ్మగారు మాత్రమే ఉన్నారు తనని పలకరించేవాళ్ళు. యాంత్రికజీవితం తప్ప మార్పులేదు. విశ్వనాథంగారి ప్రవర్తన మూలంగా ఆ ఇంట్లో అడుగుపెట్టటం లేదు తను. క్షమించి రాగాన పడకముందే స్వాగతం పడటం తనకి శ్రేయస్కరం.

తిన్నగా తలుపు తట్టిన చప్పుడై నిలయ ఆలోచనలకి అంతరాయం కలిగింది. 'నేను నిలయా. తలుపు తియ్యి' పార్వతమ్మగారి గొంతు గుర్తుపట్టి తలుపు తీసింది.

'రండి. కూర్చోండి'

'అబ్బే! కూర్చోడానికి రాలేదు. ఈ మధ్య మరీ ఒంటరిగా కాలం గడపడం ఎక్కువై పోయింది నీకు. సాయంత్రం సినిమా ప్రోగ్రామ్ వేశారు పిల్లలు. నువ్వుకూడా రావల్సిందేనంటూ పట్టుపడుతున్నారు వాళ్ళు. నాకూ అదే మంచిదిగా తోచింది. ఒక్కదానివీ ఈ నాలుగ్గోడలమధ్యా ఎన్నాళ్ళిలా? కాస్త సరదాగా మాతోనైనా కాలం గడుపుతూ ఉండు, సాయంత్రం సిద్ధంగా ఉండు. అందరం కల్సి వెళ్దాం.'

పెద్ద చిక్కులో పడ్డట్టయింది నిలయకి.

'నేనెందుకులెండి. మీరందరూ వెళ్ళి రండి. నాకు పెద్ద ఇంటరెస్టు లేదు.'

'బాగానేఉంది వరస. ఎప్పుడో ఓ సినిమా కెళ్ళేందుకు ఇంటరెస్టేమిటి నా మొహం. అడ్డు చెప్పకు.' అంటూనే ఎలా వొచ్చిందో అలాగే తిరిగి వెళ్ళిపోయింది పార్వతమ్మ.

'భగవంతుడా! ఇదెక్కడి సమస్య. నేనెంతదూరంగా ఉందామనుకుంటే అంత దగ్గిరగా ఎందుకు తీసుకెళ్తావు వాళ్ళకి. సవ్యంగా వాళ్ళ జీవితం, నా జీవితం సాగనీ భగవాన్!'

మనసులోనే దేవుడికి మొక్కుకుంది నిలయ.

తప్పనిసరిగా తయారై సాయంత్రం వాళ్ళతో బయల్దేరింది. విశ్వనాథంగారి మూడు మూటగా గుమ్మకున్నట్టయ్యాయి. సుశీలా, చిట్టి చెరోపక్కనా కూర్చున్నారు నిలయకి. చిట్టిపక్కన రమని ఒళ్ళో కూర్చోపెట్టుకుని పార్వతమ్మ కూర్చుంది. ఆవిడ పక్కన కూర్చున్నారు విశ్వనాథంగారు. ఇంటర్వెల్‌దాకా బాగానే నడిచింది. ఆ తర్వాత మళ్ళీ సినిమా మొదలయ్యేసరికి పార్వతమ్మకి రమతోనూ, చిట్టితోనూ నానా తిప్పలూ మొదలయ్యాయి. చిట్టి ఇంటికెళ్ళిపోదామంటుంది రమకి నిద్రొచ్చి తిక్కరేగి ఏడుపు. తప్పనిసరిగా ఆ పిల్లని ఎత్తుకుని హాల్లో ఏడిపించడమెందుకని బయటికి నడిచిందావిడ. తల్లి వెనకే తనూ బయటికి నడిచింది చిట్టి లోపల కూర్చోడం ఇష్టం లేక. కాసేపు చూసి, అప్పటికీ పార్వతమ్మ లోపలికి రాకపోవడంతో బయటికి వెళ్ళి 'రమని నేనెత్తుకు నిల్చుంటానిక్కడ. మీరు సినిమా చూడండి' అంది నిలయ. కానీ ఆవిడ ఒప్పుకోలేదు. 'పర్వాలేదు. నువ్వెళ్ళి కూర్చో. ఆయనకోపం వచ్చిందంటే మహాచికాకు.' అంటూ నిలయని లోపలికి నెట్టింది, సుశీల ఎంతో కుతూహలంగా సినిమా చూస్తోంది. పక్కన పిడుగుపడ్డా పట్టించుకునేటట్టులేదు. అంత లీనమైపోయిందా సినిమాలో. జేబులోంచి రూపాయి నోటు తీసి 'సుశీ! మీ ముగ్గురికీ ఏవన్నా కొని పెట్టమని అమ్మకి చెప్పు. మీకేం కావాలో కొనుక్కు తినండి. తినడం పూర్తయేదాకా లోపలికి రాకండి. ఊ...వెళ్ళు.' అంటూ సుశీల చేతిలో పెట్టారు విశ్వనాథంగారు. అయిష్టంగా మొహంపెట్టింది సుశీల. 'ఇందాక ఇంటర్వెల్‌లో సోడాలు తాగాంకదా! నాకింకేం వొద్దు నాన్నగారూ. నేను సినిమా చూస్తాను.' 'సంతోషించావులే! వెళ్ళు ముందు.' అంత చీకట్లోనూ కూడా, తండ్రి గొంతుబట్టి ఆయన మొహం ఎంత కోపంగా ఉండి ఉంటుందో ఊహించుకోగలిగింది సుశీల. అందుకే మాటాడకుండా చిన్న మొహంతో బయటికి వెళ్ళిపోయింది. కుర్చీలో ఇబ్బందిగా కదిలింది నిలయ.

'నువ్వెళ్ళకు. వాళ్ళ తిప్పలేవో వాళ్ళు పడతారులే. నిన్నుకూడా రమ్మని అడగమని పిల్లలకి చెప్పిపెట్టింది నేనే.' చిన్నగా అంటూ నిలయ పక్కని కుర్చీలోకి చటుక్కున మారేరు విశ్వనాథంగారు. 'వాళ్ళు

బయటికి వెళ్ళడంలా మనకి మంచి అవకాశమే దొరికిందికదూ!'

అతి కష్టంమీద కోపాన్ని దిగమింగి వణుకుతున్న స్వరంతో అంది నిలయ 'దయచేసి నన్ను నవ్వులపాలు చెయ్యకండి.'

'ఓహో! పలుగురూ చూస్తారేమోనన్న భయంతప్ప లేకపోతే ఇష్టమేనన్నమాట.'

'ఛీ!' అప్రయత్నంగా నిలయ నోటి నించి చీత్కారం వచ్చింది. తనది ఆఖరి వరసవడం, వెనక గోడతప్ప మనుషులు లేకపోవడం గుడ్డిలో మెల్ల కొంత నయమనుకుంది.

'రేపు సాయంత్రం మీ ఆఫీసుదగ్గర కొస్తాను. తిన్నగా అటునించి పార్కుకి వెళ్దాం.' గబగబా ఆ మాట చెప్పేసి లేచి మళ్ళి వెళ్ళి ఏమీ ఎరగనట్టు తన సీట్లో కూర్చున్నారాయన. ఒళ్ళు జలదరించినట్లయింది నిలయకి. గుండె వేగంగా కొట్టుకోడం మొదలెట్టింది. భయంతోనూ కోపంతోనూ నోట మాట రాలేదు. లేచి బయటికి వెళ్ళిపోదామనుకుంటుండగా పార్వతమ్మ పిల్లలతో లోపలికి వచ్చింది. రమ ఆవిడ భుజంమీద నిద్రపోయింది.

కొంచెం కొంచెంగా మొదలైన తలనొప్పి ఇంటికి వెళ్ళేటప్పటికి బాగా ఎక్కువైంది నిలయకి. మంచినీళ్ళు ఓ గ్లాసుడు తాగి మంచంమీద వాలిపోయింది.

* * *

మర్నాడునిద్రలేస్తూనే రాత్రివిశ్వనాథంగారన్నమాటలు గుర్తొచ్చి బాధతో తల్లడిల్లింది మనసు. మొదట, ఆఫీసుకి సెలవ పెట్టేసి ఇంట్లోనే కూర్చోవాలన్న ఆలోచన వచ్చింది. కాని మళ్ళీ, దానివల్ల ప్రయోజనం వుండదని నిర్ణయం మార్చుకుంది.

సాయంత్రం అయిదవగానే ఆఫీసులోంచి



విడిన మబ్బులు

బయటికి రావడానికి కాళ్ళల్లో వణుకు పుట్టింది. అడుగులు తడబడినట్టయింది.

'ఇవాళ పొద్దున్నించికూడా అదోలా ఉన్నారు. ఒంట్లో బాగులేదా?' భాస్కర్రావు ప్రశ్నకి వెంటనే జవాబు చెప్పలేక పోయింది. కాసేపటికి 'అబ్బే! బానేఉంది' అంటూ రోడ్డుమీద అడుగుపెట్టింది. అనుకున్న దృశ్యమే కంటపడి కళ్ళల్లో నీళ్ళు తిరిగినంతపనైంది. రోడ్డు కటువైపు నిలబడ్డ విశ్వనాథంగారు నిలయని చూస్తూనే ఓ అడుగు ముందుకివేసి, అటూ ఇటూ ఓసారి చూసి ఎవరూ తనని గమనించట్లేదని నిశ్చయించుకున్నాక నిలయ వంక తిరిగి వెకిలినవ్వు నవ్వారు. చిర్రెత్తుకొచ్చింది నిలయకి. భార్యాపిల్లలతో కాపరం చేసుకొంటున్న ఈ మనిషి కిదెక్కడిబుద్ధి? ఆయనని చూడనట్టే గబగబా నడుస్తూ భాస్కర్రావుతో మెల్లిగా మాటకలిపి నడక సాగించింది. అప్రయత్నంగా వెనక్కి తిరిగి చూసింది మధ్యలో. కొరికేసేలా గుర్రుగా చూస్తూ వెనకే వొస్తున్నారు విశ్వనాథం గారు. చటుక్కున తల తిప్పుకుని అడుగులు త్వరత్వరగా వేసిన నిలయ ఇంటికి చేరుకునే దాకా మళ్ళీ తలతిప్పి చూడలేదు. ఇంటికి చేరుకున్నాక ఆ రోజుకేదో పెద్ద గండం తప్పినట్టు అనుభూతి పొందింది. రోజూ ఇంకో దోవన ఇంటికివెళ్ళే భాస్కర్రావు ఆరోజు మాట్లాడుతూ కబుర్లలో తనతో కల్సి తమ వీధిలోంచి వెళ్ళడం మంచిదైంది అనుకుంది.

అప్రయత్నంగా అనేసింది కూడా 'ఈరోజు మీరు మా వీధిలోంచివచ్చి మంచి కంపెనీ యిచ్చారు నాకు' అని. నవ్వి ఊరుకున్నాడు భాస్కర్రావు.

* * *

అదిమొదలు రోజూకూడా భాస్కర్రావు నిలయతోకల్సి, ఆఫీసునించి నిలయ ఇంటిమీదుగానే వెళ్ళడం మొదలుపెట్టాడు ఇది నిలయకి కష్టంగానే ఉంది. కానీ ఆ వీధి తన సొంతం కాదుకదా! మా వీధిలోంచి వెళ్ళద్దు, వేరే దోవన వెళ్ళండని చెప్పడానికి. అందుకే మౌనంగా ఉండిపోయింది. ఆఫీసులో గుసగుసలు మరింత యెక్కువయ్యాయి. అవేమీ భాస్కర్రావు పట్టించుకో లేదు. అతని మంచితనంమీద నమ్మకమున్న నిలయ అందరి మాటలూ వింటూ కూడా మామూలుగా ఉండడానికి ప్రయత్నిస్తోంది. ఇరుగుపొరుగు కూడా రోజూ భాస్కర్రావుతోకలిసి వస్తున్న నిలయని చూసి చెవులు కొరుక్కోడం మొదలుపెట్టారు.

'తనమాట కాదని, తన ముచ్చట తీర్చకుండా ఆ కుర్రాడిని పట్టుకుంది. దీనికెంత పొగరు! హు! అదీ చూస్తాను... ఆ కుర్రాడితో ప్రేమాయణం ఎంతవరకూ సాగుతుందో!' విశ్వనాథంగారి గుండెల్లో మంట రోజురోజుకీ ఎక్కువవుతోంది.

అందుకే నిలయమీద పేరుకున్న కసి అంతా భార్యదగ్గిర వెళ్ళగక్కారారోజు. 'చూడు .. నిలయ...నిలయ అంటూ కలవరించి పోతుంటావు ఎంతో బుద్ధిమంతురాలనీ, అదనీ, ఇదనీ ఆకాశాని కెత్తేస్తావు.'

'ఏం? ఇప్పుడేమైందీ?'

'ఓహో! ఊరంతా కోడై కూస్తున్నా నీ చెవులకిమాత్రం వినపడటం లేదన్నమాట. మొన్నమొన్నటిదాకా ఆ చంద్రశేఖరంగా రబ్బాయిని వలలోదింపి ఆ కుర్రాడితోకల్సి తిరిగింది. ఇప్పుడబ్బాయి దేశంలోనే లేకుండా పోవడంతో తన ఆఫీసులోనే పనిచేసే ఇంకోడిని వలవేసి పట్టింది పాపం అతను పెళ్ళయి కాపరం చేసుకుంటున్నవాడే. సాటి ఆడదాని ఉసురు తగలకపోతుందంటావా? అసలైనా ఇటువంటి ఆడవాళ్ళు సంఘానికి ప్రమాదకరం కూడా...'


నిలయ మంచితనం తెల్సిన పార్వతమ్మ అంత చెడ్డగా ఊహించుకోలేక పోయింది. మధుతో నిలయ కేర్పడిన స్నేహం, వాళ్ళిద్దరూ పెళ్ళిచేసుకోవాలనుకోటం చూచాయగా తెలుసావిడకి. అందుకే ఇప్పుడెవరితోనో తిరుగుతోందంటే నమ్మలేకపోయిందావిడ మనసు. ఆఖరి ముక్కగా విశ్వనాథంగారు 'ఇదిగో నే చెప్పేది విను. నువ్వా పిల్లతో మాటలు తగ్గించాలి. అటువంటి వాళ్ళతో జాగర్తగా లేకపోతే నీకే ముప్పు' అంటూ ముగించారు.

* * *

ఆరోజు పక్కింట్లో కెవరో కొత్తవాళ్ళు వచ్చారు. అంతకుముందున్న వాళ్ళు, పాత బజార్లో ఇల్లు కొనుక్కుని అక్కడికి మారిపోయి పదిహేను రోజులైంది. పదిహేనురోజులబట్టీ ఆ ఇంట్లో దీపం లేదు.

నిలయ ఆఫీసుకెళ్ళడానికి తయారై, ఇంటికి తాళం వేస్తుండగా టాక్సీలోంచి దిగారు కొత్తవాళ్ళు. ఇరవయ్యేళ్ళమ్మాయి నాజూకుగా దిగుతూ నిలయ మొహంలోకి చూసింది. ఒక్కక్షణం నాలుగు కళ్ళూ కల్సుకున్నాయి. ఎందుకో తెలియదు నవ్వొచ్చింది నిలయకి. మనిషం తో కింది పెదవిని నొక్కిపెట్టి తలవంచి ముందుకి నడిచింది.

ఎదురింట్లో విశ్వనాథంగారు వరండాలో



పదార్లు చేస్తూ నిలయని చూసి వెకిలిగా నవ్వబోయి, నిలయ తనవంక చూడట్లేదని గ్రహించి పళ్ళు కొరికాడు చిరాగ్గా. అంతలోనే వెనకనించొచ్చి నిలయని కల్సుకుని, పక్కనే మాట్లాడుతూ నడుస్తున్న భాస్కర్రావుమీద పడిందాయన దృష్టి. 'హు!' అంటూ గట్టిగా మూలుగులాంటి నిట్టూర్పు విడిచి ఊరుకున్నాడు చేసేది లేక

ఆఫీసులో అడుగు పెడుతుండగా 'అబ్బే! ఇద్దరూ విడివిడిగా ఎందుకొస్తారూ! విడివిడిగా ఎందుకెళ్తారూ? రాణిగారి వెనక రాజాగారుండాల్సిందే. ఏటొచ్చీ ఇద్దరికీ వెనక సేవకుల్లేరంతే. పబ్లిగ్గానే ఇద్దరూ కల్సి తిరగడం మొదలెట్టిన వీళ్ళకింక అడ్డేమిటి?' అని రామనాధంగారు పక్క గుమాస్తాతో అంటున్న మాటలు వినక పోలేదు నిలయ. మౌనంగా తలవంచుకుని వచ్చి సీట్లో కూర్చుంది. ఒక్క నిమిషం భాస్కర్రావుమీద కోపం ముంచుకొచ్చింది. అసలే తమిద్దరిమీదా ఇప్పటికే ఉన్న పుకారు చాలదన్నట్లు ఇతను రోజూ తనతో కల్సిరావడం, పోవడం మొదలెట్టాడయ్యో! అర్థం చేసుకోడెందుకనీ కొంచెం కూడా...' మళ్ళీ అంతలోనే నీటిబుడగలా చెదిరిపోయిందా కోపం. అతని మనసు మంచిదే. అటువంటప్పుడు మొహమాటం లేకుండా అతనితో ఏమని చెప్పగలదు? ఎలా చెప్పగలదు? ఏ తప్పూ లేనప్పుడు ఇంకోళ్ళకెందుకు భయపడాలి? అతనంతట అతనే గ్రహించుకుని దూరంగా మెలిగితే మంచిదే మరి. ఏది ఏమైనా చదువుకున్నా. ఉద్యోగం చేస్తున్నా ఆడది అబలే, నిస్సహాయురాలే అయిపోతోందీ సంఘంలో. అందులో తన సంగతి మరీను... అన్నవాళ్ళు లేక మరీ చులకన ఈ సంఘానికి ...తన జాగ్రత్తలో తనుందామని ప్రయత్నించినా కూడా ఉండనివ్వదే లోకం...భగవాన్!' ఆలోచనతో బుర్ర వేడెక్కింది నిలయకి. ఆలోచన్లకి బలవంతాన అడ్డుకట్ట వేసి పనిలో తలదూర్చింది.

* * *

మధు వెళ్ళిన తర్వాత తల్లిదండ్రులకి ఎంత విధిగా ఉత్తరాలు రాస్తున్నాడో అంత శ్రద్ధగానూ నిలయకూ ఉత్తరాలు రాస్తున్నాడు. ప్రతి ఉత్తరంలోనూ,

తప్పకుండా తను నిలయనే పెళ్ళి చేసుకుంటానన్న మాట అతి ప్రేమతో రాస్తూనే ఉన్నాడు. మధుకి మొట్టమొదటి జవాబు రాస్తున్నప్పుడు నిలయ చేతులు వణికాయి. తను చేస్తున్నది తప్పో ఒప్పో తనకే తెలియక అనుమానంతో, భయంతో అదో రకమైన సిగ్గుతో కొట్టుమిట్టాడింది మనసు. ఉత్తరం రాస్తున్నంతసేపూ ఆ రోజు మధుతో వాళ్ళమ్మగారన్నమాటలే చెవుల్లో ప్రతిధ్వనించాయి. తన జీవితం ఏ మలుపు తిరుగుతుందోనన్న భయం నరనరాల్లోనూ నిండిపోయింది. మధుకిలాగే ఉత్తరాలు రాస్తూ అతనితో స్నేహం ఇలాగే ఉంచుకుంటే, అతను తిరిగివచ్చాక తప్పకుండా, తనని తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకోనంటాడు. పెద్దల అంగీకారం, ఆశీర్వాదం లేని పెళ్ళి గొడవలకి దారి తీయకుండా ఎలా ఉంటుంది. వాళ్ళమ్మగారి అభిప్రాయం స్పష్టంగా తనకి తెల్సిపోయింది. ఆవిడ అభిప్రాయం మార్చుకునే రకం కాదు. తన మూలంగా మధు కన్న వాళ్ళకి దూరం కావాలి. మొదట్లో అదేమంత బాధించకపోయినా రానురాను చుట్టూ పరిస్థితులు, మసిలే మనుషులు బాధ తెలిసే పరిస్థితి కల్పించడానికి అవకాశం ఉంది. మధు మనసులో, అప్పుడు తుఫాను రేగక మానదు. అప్పుడు సంసారంలో శాంతి ఉంటుందో, కరువవుతుందో ఇప్పుడే చెప్పడం కష్టం. ఇటువంటి ఇబ్బందులకి గురి అయి మధు మనసుకి ప్రశాంతత లేకుండా చేసేకంటే ఈ స్నేహం ఇంతటితో తుంచేయడం మంచిది. కొన్నాళ్ళు మొదట్లో తనని మర్చిపోలేక బాధపడినా, తర్వాత కాలక్రమేణా మెల్లిగా గతం మరుగున పడుతుంది. తనని మర్చిపోతాడు. తల్లితండ్రులకి వచ్చిన పిల్లనే చేసుకుని హాయిగా కాలం గడుపుతాడు. అతను సుఖంగా, ప్రశాంతంగా ఏ గొడవలూ లేకుండా, ఏ ఇబ్బందులకీ గురి కాకుండా జీవితం గడపటంకంటే తనకింకేం కావాలి?' ఈ ఆలోచనతో నిలయ మనసు కొంత ఊరట పొందింది. అంతే... మెల్లిమెల్లిగా మధు రాసిన ఉత్తరాలకి సమాధానాలు వ్రాయటం మానుకుంది స్థిర నిశ్చయంతో.

విడిన పొబ్బాలు

* * *

'ఎక్స్‌క్యూజ్ మీ! నా పేరు ఝాన్సీ. మే ఐనో యువర్ నేమ్ ప్లీజ్!' పెరట్లో మల్లె అంటుకి నీళ్ళుపోస్తున్న నిలయతో మాట కలిపింది పక్కింట్లోకి కొత్తగా వచ్చిన రామారావుగారమ్మాయి, గోడవతల్నించి.

'నాపేరు నిలయ' చిరునవ్వుతో జవాబిచ్చింది నిలయ.

'లోన్లీగా ఉండడం... అబ్బ... హారిబుల్ ... మీ రొక్కరేటగా ఉండేది ఇంట్లో.'

'ఔను.'

'భయం వెయ్యదూ మీకు ... రియల్లీ వెరీ డిఫికల్ట్.'

'అలవాటైపోయింది నాకు ... పైగా ఇరుగుపొరుగు ఇంత దగ్గిరగా ఉన్నప్పుడు భయం దేనికి?' అలా పరిచయమైంది ఝాన్సీతో నిలయకి. చాలాదూరపు ఊళ్ళో ఉద్యోగం చేస్తున్న ఒక అన్నయ్య ఉన్నాడు ఝాన్సీకి. ఝాన్సీ బి ఏ ప్యాసైంది. సంబంధాలు చూస్తున్నారు రామారావుగారు. ఝాన్సీతో పరిచయమైన కొద్దిసేపటికే ఆ పిల్ల ఇంగ్లీషు పిచ్చిదని గ్రహించుకుంది నిలయ. రానురాను ఆ ఇంట్లో ముగ్గురితోనూ బాగా పరిచయమైంది నిలయకి. రామారావుగారు కూతురితో మాట్లాడినట్టే నిలయతోనూ మాట్లాడతారు. ఝాన్సీకి నిలయకి ఎంతో స్నేహమైనా, కొన్ని కొన్ని విషయాల్లో వాళ్ళిద్దరి అభిప్రాయాలు కలిసేవికావు. ఇద్దరూ వాదించుకుంటూ కూర్చునేవారు. ఆరోజు ఆదివారం. ఝాన్సీ వాళ్ళింట్లో కూర్చుని కబుర్లు చెప్తోంది నిలయ.

'ఏం తోచట్లేదు రోజూను. ఆదివారం నీకాఫీసుండదు కాబట్టి నీతో కబుర్లు చెప్తుంటే గడిచిపోతుంది. మిగిలినరోజుల్లో ఎక్కడికైనా బయటికివెళ్ళినా సాయంత్రం కాసేపేకదా వెళ్ళేది. మిగిలిన టైమంతా తోచనట్టుగా ఉంటుంది. ఎన్ని పుస్తకాలు కొన్నా నిమిషంలో చదవడం అయిపోయినట్టుగా ఉంటోంది. చదవడం అయిపోగానే మళ్ళీ [illegible] తోంది' విసుగ్గా అంది ఝాన్సీ.

'నా దగ్గరేవో కొన్ని పుస్తకాలున్నాయి, కావాలంటే తీసుకుని చదువుకో.'

ఇంగ్లీషువేనా?

'ఇంగ్లీషువి నాదగ్గిర చాలా తక్కువున్నాయి. పైగా అవిపాటికి నువ్వు చదివేసే ఉంటావు. తెలుగువే ఎక్కువున్నాయి.'

'మైగాడ్!' భుజాలెగరేసి నవ్వింది ఝాన్సీ.

మొహం అదోలా పెట్టి అంది 'ఐ హేట్ దట్ బుక్స్. హౌ కెన్ యూ రీడ్ దట్ నాన్‌సెన్స్? బి. ఏ. చదివినదాన్ని తెలుగు కథలు చదువుతూ కూచుంటానా?'

నిలయ మొహంలో చిరునవ్వు విరిసింది. 'బి. ఏ. కాదు. ఎమ్. ఏ. ప్యాసవు. దానిదేముంది? కానీ నీవెంత చదివితేమాత్రం తెలుగు కథలు, తెలుగు పుస్తకాలు చదవకూడదని రూలెక్కడుంది? చదువుకీ తెలుగు భాషకీ లింకె పెడతావెందుకూ? కాలేజీలో చదివినంతమాత్రాన స్వంత భాష పనికిరాని దవుతుందా? ఎవరి మాతృభాషలో వాళ్ళు పుస్తకాలు చదువుకున్నంత మాత్రాన విలువ తరిగిపోతుందా? 'వేయి పడగలు' చదివావా?'

'లేదు.' తల అడ్డంగా ఊపింది ఝాన్సీ.

'వైతాళికులు?'

'ఉహూ...'

'కోనంగి, నారాయణరావు, నవ్వవర్ని?'

'లేదు ఆపేం చదవలేదు.' ఎందుకలా అడుగుతోందో అర్థంకాలేదు ఝాన్సీకి.

'అవన్నీ పురాతన నవలలంటావేమో! పోనీ ఇవి చెప్పు...మోహనవంశి చదివావా? మనం మిగిలేం, చివరకు మిగిలేది, కృష్ణవేణి...ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయిలే. ఇప్పుడు నేను చెప్పినవాటిల్లో ఏ ఒక్కటన్నా చదివావా పోనీ?'

తల అడ్డంగా ఊగించింది ఝాన్సీ.


పట్టుబడిపోయినందుకన్నట్టుగా ఆ పిల్ల తల వంగిపోయింది.

'అసలేమీ చదవకుండానే తెలుగులో మంచి కథలు, మంచి పుస్తకాలు లేవన్న నిశ్చయానికొచ్చిన నీ అమాయకత్వం చూస్తుంటే నవ్వొస్తోంది. మంచి, చెడూ

(4 వ పేజీ చూడండి)


గాలిలో మేళవించిన సౌందర్యం...
అరచేతిలో అతిస్వల్పం
అమితంగా వెదజల్లుతుంది పరిమళం
సుమసౌరభం గాలిలో మేళవిస్తుంది
ల- ల - ల - ల - ల - ల -
లక్మె లవెండర్ బ్యూటీ టాల్క్
రాసుకోండి- మనోల్లాసకరమైన పౌడరు
ఫ్రెంచి లవెండర్ పుష్పాల సువాసనలు
అనుభవించండి
లక్మె
లవెండర్ బ్యూటీ టాల్క్
లక్మె— సౌందర్య పోషక నిపుణులు
Lakmé
Lakmé

dCP/LL/1a Tel



వాళ్ళిద్దరూ-నేనూ

విహారి & శాలివాహన

తాగటం తప్పని అననునేను. ఎంచే తంటే మంచీ—చెడూ, తప్పూ—ఒప్పూ ఇవన్నీ నమ్మకానికి సంబంధించిన విషయాలు. అయితే ఫ్యాషన్‌కి త్రాగటం మాత్రం నాకు సుతరామూ గిట్టదు. నన్నొదిలెయ్యండి' —తన ముందున్న గ్లాసును ప్రక్కకు నెట్టేడు, రాజారావ్,

వెన్నున చరచినట్లయింది.

రఘు నా కళ్లముందు మెదిలేడు. పదేళ్లనాడు—అతనన్న మాటలు! సరిగ్గా యివే మాటలు !!

రఘు కాలేజ్ యూనియన్ సెక్రటరీగా గెల్చిన రోజున మంచిపార్టీ జరిగింది. జట్టుజట్టంతా కలిసి రఘుని మోసేశారు. రమ, వసంత, సునంద అయితే రఘుకి జై కొట టంలో పరిసరాలూ, తమ శరీరాలే మరచిపోయేరు. ఆ కోలాహలం తర్వాత శంకరం రూమ్‌లో చాలా రహస్యంగా 'వెట్‌పార్టీ' జరిగింది. నాతో యిప్పుడు రాజారావ్ అన్నమాటలే—ఆరోజు రఘు శంకరంతో అన్నాడు. సరిగ్గా యివే మాటలు!

రఘు మాటల్ని గేలిచేస్తూ ఆరోజు శంకరం అన్నాడు, 'అయితే ఫ్యాషన్‌కి తాగటం, ఆచారానికి తాగటమంటూ వున్నాయేరా రఘూ. అహఁ, నాకు తెలీక అడుగుతున్నాన్లే '

నేనూ శంకరం మాటని బలపరుస్తూ,' 'అలాగయితే ఆచారానికే తాగరా పూర్‌ఫెలో.' అన్నాను.

అంతా గొల్లున నవ్వేరు. రఘు చిన్న బుచ్చుకున్నాడు. అమ్మాయిల చూపులు అతన్ని మరీ బాధించినై.

'ఎందుకనోగానీ, నాకీ అలవాటంటే కాస్త అసహ్యం కూడా మూర్తిగారూ. ఇందులో ఏదో ప్లెజర్ వుందంటారు గానీ. ఐడోన్ట్ ఫైండ్ ఇట్..

రాజారావ్‌కేసి చూసి సన్నగా నవ్వు కున్నాను, అతను అదోలా మొహం చిట్లించుకుంటున్నాడు.

నా చేతులు 'బీహైవ్' మీదికి వెళ్లినై. మరో రౌండ్ పూర్తి చేశాను.

ఉన్నట్టుండి నా చూపులు రాజారావ్ చేతిమీద నిలిచినై, అతని కుడిచేతి వ్రేళ్ల మధ్యన సిగరెట్—కాలిపోతోంది. సిగరెట్ సగంవరకూ నుసి—అలాగే అంటిపెట్టుకుని వుంది. శంకరంకూడా ఇంతే. ఎంతసేపయినా సిగరెట్ నుసి విదిల్చేవాడు కాదు. ఎవరన్నా హెచ్చరిస్తే. 'ఇదో ఆర్ట్ బ్రదర్. సిగరెట్‌ని ఇలాగే తగలెయ్యాలి—జీవితాన్ని తగలేసినట్లు ! ఈ నుసివుంది చూశారూ —ఇది మనలో మిగిలిపోయే జీవితానుభవాలకి ప్రతీక' అంటూ చిత్రంగా నవ్వేవాడు. శంకరం నవ్వు ఎంత 'కేర్‌ఫ్రీ'గా వుండేది !

'రేపు మీరు 'ఛార్జ్' తీసుకుంటారన్న మాట.' రాజారావ్ నన్నీలోకంలో పడేశాడు.

'అవును.' అని, 'ఆల్‌రైట్. మీ మామూలు కూల్‌డ్రింక్ తీసికోండి పోదాం' అన్నాను.

'నో. థాంక్స్. ఈ వాతావరణంలో

కూల్‌డ్రింక్ పడదునాకు.'

'తుమ్మితే ఊడేముక్కు' అనుకుని, 'మొత్తానికి — పెద్దఫరమ్‌కి మేనేజర్ వయినా, నీ 'ప్రిన్సిపల్స్' మారలేదు.' అని నవ్వేను.

'ఏదో—మీదయ' అంటూ అతనూ నవ్వేడు.

బేరర్ చిల్లరనోట్లు, నాణేలూ వున్న సాసర్‌ని చూసేడు. నోట్లు తీసుకుని బయటికి నడిచేను.

'మళ్లీ కలుద్దాం. వస్తాను' అంటూ సెలవు తీసుకున్నాడు, రాజారావ్.

కారు స్టార్ట్ చేసేను. చల్లటిగాలి వీస్తోంది. ఏక్షణాన్నయినా వానని కుమ్మరించేట్టుంది, వాతావరణం.

కారు సాగిపోతోంది.

తన పి. ఏ. గా పనిచేసిన రాజారావ్ ఇవాళ మరో ఫరమ్‌లో మేనేజరు అదృష్టవంతుడు కనుకనే తమ కంపెనీని వదలి బయటికి పోయాడు.

రాజారావ్ మాటల్ని తలచుకుంటుంటే, రఘు శంకరం గురించిన ఆలోచనలు మనసును ముసురుకుంటున్నై.

శంకరం, రఘు, తను— ముగ్గురు విడిపోని 'ట్రయో!' 'త్రివేణి' అని నవ్వుతూ వుండేవాళ్లు—లెక్చరర్స్ కొందరు. ఐతే, తమ ముగ్గురివీ మూడురకాల జీవన విధానాలు, మూడు విభిన్న దృక్పథాలు! అన్నివిధాలా మూడు తెగలకు చెందినవాళ్లు!

శంకరం చైర్మన్‌గారబ్బాయి. నోట్లో వెండి చెంచాతోపుట్టి, ఆతర్వాత వెండి ఫోర్క్‌లు వాడటానికి అలవాటుపడిన అదృష్టవంతుడు. తల్లిలేని పిల్లవాడుగా, వాళ్ల నాన్నగారి గారాబాన్ని అమితంగా అనుభవించి పెరిగినవాడు. జీవితాన్ని తాగెయ్యటమే బ్రతుకు పరమార్థమనే సూత్రాన్ని నిర్వచిస్తూ, ఆచరణలో పెట్టినవాడు. ఆ రోజుల్లో— 'కాలేజ్ బ్యూటీ' వసంతనే పెంపుడు పిల్లిలా తన చుట్టూ తిప్పుకోగలిగిన నేర్పరి. ఆ పిల్లతో వ్యవహారం సాగించి, పీకలమీదికి తెచ్చుకున్నాడని తామంతా ఎంతగానో 'వర్రీ' అయిపోతే, 'ఆఁ, ఇంతమాత్రానికే కంగారా' అని తేలిగ్గా పెదవి విరిచేసిన ఘనుడు. చివరికి, ఆ పిల్లదే తప్పని ఆమె తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి వాళ్లచేత 'అపాలజీ' చెప్పించుకున్న మగధీరుడు!

శంకరం జీవితం రఘు జీవితం సరిగ్గా బొమ్మా బొరుసులాంటివి. శంకరం బ్రతుకు వెన్నెలలాటిదైతే, రఘు బ్రతుకొక నీడవంటిది.

వారాలు చేసుకుంటూ గడుపుతూవుంటే రఘుని చూస్తుంటే—తనకెందుకో గర్వం కలిగేది. ఎన్నోరకాల కుటుంబాల్లో; ఎంతో మంది గృహస్థులతో, గృహిణులతో, వాళ్ల పిల్లల్తో 'అడ్జస్ట్' అయి పూటలు గడపగలగటం మనిషి శక్తియుక్తులకు, సహనానికే పరీక్షగా భావించేవాడు తను. వాటిన్నిటినీ తన స్వంతం చేసుకున్నవాడు రఘు. అలాగే, స్కాలర్‌షిప్‌ల భిక్షతో చదువు సాగించిన రఘు. నిచ్చెన మెట్లన్నీ ఒపిగ్గా ఎక్కినవాడు. పైకి చేరగలిగేది! ఎవరికీ ఏమీకాని పిచ్చి మొక్కలాంటి రఘు చిత్రంగా తనకూ, శంకరానికీ మిత్రుడైనాడు.

ఇక తను! ఏ విలక్షణతా: ప్రత్యేకతా లేని జీవితం తనది. మామూలు మధ్యతరగతివాడు. తనకు జీవితం గురించి ప్రత్యేకమైన ఆశలు, కలలు వుండేవికావు జీవితం తనకేమిస్తుందో దాన్ని అందుకు ఆనందించగలిగిన స్వభావాన్ని అలవరుచుకున్నవాడు. జీవితం తనకు గొప్ప అదృష్టాన్నే ప్రసాదించింది అనుకూలవతియైన భార్య—రాజ్యం! జీవితావసరాలు గడవటం కంటే కొంచెం హెచ్చుగానే ముట్టజెప్పే—ఉద్యోగం!

అసంకల్పంగా యాక్సిలరేటర్‌మీది పాదం ప్రక్కకి తప్పుకుంది. బ్రేక్‌నొక్కేను సర్రుమంటూ ఆగిందికారు.

ఎవరో బిచ్చగాడు. కర్రసాయంతో రోడ్డు దాటుతున్నాడు.

చలిగాలి రివ్వున వీచింది కారు 'విండోస్' మూసేసాను. బ్రిడ్జిక్రిందికి వెళ్లిపోయాడు, బిచ్చగాడు.

వానజల్లు మొదలైంది. వైపర్స్‌ని 'ఆన్' చేసి కారుడ్రైవ్ చేయసాగేను

దారికి అడ్డంగా వెళ్లిన బిచ్చగాణ్ణి తలచుకుంటే నాకో సంఘటన గుర్తుకొచ్చింది.

'థర్డ్‌యియర్'లో కాబోలు. శంకరం ఊళ్లోలేడు తనూ, రఘూ సెకండ్‌షో చూసి రూమ్‌కి వస్తున్నారు ఇలాగే సన్నని తుంపర పడుతోంది, రుమాళ్లు తలమీగ వేసుకుని నడుస్తున్నారు. రిక్షాలో వెళ్లిపోదామన్నాడు తను. రఘుమాత్రం. 'ఈ జల్లుకేమీ మొక్క మొలిచిపోము, నడిచి వెళ్దాం. పైగా నాకిలాంటి తుంపరలో నడవటమంటే మంచి హుషారు. అదుగో మామా— ఆ వీధిదీపాలమీద జలతారు తెరలా మెరుస్తున్న నీటిబిందువులు; ఉండుండి క్రిందికి జారుతున్న ఒక్కొక్క నీటిచుక్క —వీటిని చూస్తూ సరదాగా వెళ్లొచ్చు, అని ఏదో భావ సమాధిలో మునిగినట్టు చెప్పాగేడు. రఘు మాట కాదనలేపోయాడు తను.

ఓవర్‌బ్రిడ్జి దాకా నడుస్తున్నారు తాము చిన్నకారొకటి సర్రున మూలుతూ వస్తోంది పైనుంచీ. కర్రసాయంతో వో ముసలమ్మ రోడు దాటుతోంది హఠాత్తుగా ఒక్క అంగలో ముందుకు దూకేడు రఘు. కారుకూడా ముందుకు దూకింది. ఒక్క క్షణంసేపు ఏం జరిగిందో తెలీలేదు ముసలామెను అవతలికినెట్టి ప్రమాదంనుంచీ తప్పించగలిగేడు రఘు. కాని, తను తప్పుకునే లోగా కారుమీదికి వచ్చేసింది. రఘు పడిపోయాడు.

రఘు కుడికాలుకి 'ఫ్రాక్చర్' అయింది. కోలుకునేసరికి రెండునెలలు పట్టింది. రోజూ హాస్పటల్‌లో తనూ శంకరం చిరాకు పడేవాళ్లు, 'వెధవ పరోపకారం — కాలు విరిగింది' అంటూ. రఘు సన్నగా నవ్వేవాడు, 'పాపం ఆ ముసలామెకు ప్రమాదం తప్పింది, పైగా గుడ్డి బిచ్చగత్తె' అని తృప్తిగా ఊపిరి పీల్చుకునేవాడు.

తాము విడిపోయి పదేళ్లై దాటినై

రఘు ఇప్పుడెక్కడ వున్నాడో, ఏం చేస్తున్నాడో ?—

శం[illegible] మంత్రి[illegible] రాజకీయ[illegible] తున్నట్టు ఆమధ్య విన్నాడు తను!

కాలగర్భంలో ఎన్నోఏళ్లు మరుగున పడిపోయినా, తామందరి ఉనికీ విశేషం—ఒకరి సంగతి మరొకరికీ తెలియక పోయినా—ఆ మిత్రులు సంఘటనలు సంభవాలూ జ్ఞప్తికివస్తే—మనస్సెంత హాయిని పొందుతుంది? హృదయం ఎంత అవ్యక్తమైన ఆనందంతో పొంగిపోతుంది?

సృష్టిలో తియ్య[illegible] — స్నేహమని ఇందుకనే అన్నారు [illegible]

—పోర్టికోలోకి వచ్చి ఆగింది కారు. ఈ అసంకల్ప చర్యకు ఆశ్చర్యపోతూ కారు దిగేను.

'ఇంత లేటయిందేమండి ?' అంటూ గుమ్మంలోనే ఎదురైంది రాజ్యం.

సన్నగా నవ్వుతూ లోపలికి దారితీసేను సోఫాలో కూర్చుని బూట్ల లేసులు తీస్తుంటే, నాకెదురుగా కూర్చుని అదోలా నాకేసి చూడసాగింది, రాజ్యం

'ఏమిటే, అంత గుర్రుగా చూస్తున్నావ్ ? కోపం వచ్చిందా ?' అడిగేను

'అవును, నాకు మిమ్మల్ని చూస్తుంటే మండిపోతోంది' అంది బుంగమూతి పెట్టుకుని, కుర్చీలో అస్థిమితంగా కదుల్తూ.

'ఎందుకు ?' రాజ్యంకోపం చూస్తుంటే నాకు ముచ్చటగా వుంది

'ఎందుకా — దొరగారిని ఇప్పటిదాకా వెంట తిప్పుకున్న ఫ్రెండెవరా—అని,'

నేను నవ్వుకున్నాను రాజ్యంకు తెలుసు —ఎవరో వో మిత్రుడు కనపడకపోతే ఆరింటికే గూటికి చేరుతానని 'ఎందుకలా నవ్వుతా'రన్నట్లు కళ్లు చికిలించింది, రాజ్యం.

వాళ్లిద్దరూ—నేనూ!

'రాజారావ్ గుర్తున్నాడుకదూ, అతను కనపడ్డాడుకాని, అతను కారణంకాదు—నా ఆలశ్యానికి.'

'మరి ?'

సోఫాలో వెనక్కు వాలిపోతూ అన్నాను, 'ఇవాళ పదోతారీఖు.'

రాజ్యం ఠక్కున సోఫాలోనుంచీ లేచింది. 'అయామ్ సారీ—మర్చిపోయాను' అంటూ నొచ్చుకుంది. హడావిడిగా నాదగ్గరసా వచ్చింది కోటూ, షర్టు అందుకుంది ' త్వరగావెళ్లి మొహం కడుక్కురండి. క్షణంలో భోజనం సిద్ధంచేస్తా' అంటూ గబగబా లోపలికి వెళ్లిపోయింది.

నేను సన్నగా నవ్వుకున్నాను. ఇందుకనే రాజ్యంని తలచుకుంటే ఒక్కొక్కప్పుడు నాకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. ప్రతి నెలా పదోతేదీన రాజ్యం నాపట్ల వర్షించే అనురాగం, కనపరిచే శ్రద్ధ—చెప్ప నలవి కానివి ఐదేళ్లక్రితం ప్రారంభమైన ఒప్పందం—ఈనాటివరకూ మా దాంపత్యంలో ఏ పొరపొచ్చాలూ రాకుండా కాపాడుతోంది. ఆ ఒప్పందం ప్రకారం ప్రతినెలా పదోతేదీన మాత్రం నేను మందు పుచ్చుకుంటాను. అంతే — మర్నాటినుంచీ మళ్లీ బంద్. ఇందుకు రాజ్యం మన స్ఫూర్తిగా సమ్మతించింది. ఇదివరకు మేమున్నవూళ్లో లేడిస్ క్లబ్ మెంబర్లకి కొందరికీ సంగతితెలిసి చిత్రవిచిత్రంగా మాట్లాడుకున్నార్ట—రాజ్యం గురించి. ఆ విషయాలు చెప్పి తేలిగ్గా నవ్వేసింది, రాజ్యం. 'భర్త అభిరుచులకూ, హాబీలకూ అడ్డుచెప్పటల – అర్ధాంగి హక్కేమీకాదు. ఐతే అవి తన ఉనికికి ప్రమాదం తెచ్చి పెట్టకుండా చూసుకోవటం కూడా ముఖ్యమే ననుకోండి !' అంటుంది రాజ్యం. ఆమె ఎంత అణకువగా ఈ మాటల్ని అంటుందో, నాకు అంతగా గర్వం పొంగుతూ వుంటుంది. లోకంలోని భార్యలంతా రాజ్యంలాంటి వారైతే, కుటుంబ సౌఖ్యానికి కొరతే వుండదేమో !

'మీల్స్ రెడీ, మాష్టారూ !' అన్న పిలుపుకు ఉలిక్కిపడి లేచేను.

భోజనం చేస్తున్నంతసేపూ రాజారావ్ గురించీ, తాగుడు అలవాటు గురించీ తెగవాగించేసింది రాజ్యం.

—మర్నాడు,

నా డిపార్ట్‌మెంట్‌కు వెళ్లేను స్టాఫ్‌తో పరిచయం పూర్తయింది. చివరి సీటు దగ్గరికివచ్చి ఆగేరు, అందర్నీ పరిచయం చేస్తున్న పి. ఏ—ఆనందంగారు ఆయన వయస్సు మళ్లినవాడు, సౌమ్యుడు. ఆసీటు ఖాళీగావుంది,

ఆనందంగారు గట్టిగా నిట్టూర్చేరు 'ఈ సీటు లక్ష్మిది, సార్. ఆమె నెల రోజుల్నుంచీ సెలవులోవుంది ఆమె భర్తకు ఆరోగ్యం బాగాలేదు, ప్రస్తుతం హాస్పటల్లో వున్నాడు'—చెప్పేరు.

మౌనంగా ఛాంబర్స్‌లోకి నడిచేను.

—పన్నెండు గంటలవుతుండగా, ఆఫీసులో కలకలం బయల్దేరింది. అంతా ఏదో హడావిడి. ఒకరితో ఒకరు పెద్దగా మాట్లాడుకోసాగేరు. నాకు అర్థంకాలేదు.

ఇంతలో ఆనందంగారు ఛేంబర్స్‌లోకి వచ్చేరు. 'లక్ష్మి అని చెపితినే—ఆమె భర్త పోయాట్ట. చూసిరావటానికి వెళ్దామనుకుంటున్నారు, మనవాళ్లంతా. మీ పర్మిషన్...'

'అలాగే' అప్రయత్నంగా అన్నాను

నా మనస్సెందుకో కలుక్కుమంది. ఆఫీసులో ప్రవేశించిన రోజునే ఇలాంటి దురదృష్టకర సంఘటన జరిగిందేమా అనే బాధ కలిగింది—అందునా ఒక ఉద్యోగినికి.

మరుక్షణం నేనూ లేచాను.

—కారులో చాలామంది చోటు చేసుకున్నారు.

లక్ష్మికి ముగ్గురు ఆడపిల్లలు. భర్త పక్కా తాగుబోతు. సంసార నిర్వహణ బాధ్యత అంతా ఆమెదే. తాగుడు ఎక్కువై రక్తంపడుతున్న స్థితిలో అతన్ని హాస్పటల్‌లో చేర్చేరు. నెలరోజుల్నుంచీ పగలూ రాత్రీ హాస్పటల్‌లోనే వుంటూ అతనికి పరిచర్యలు చేస్తున్నది లక్ష్మి.

లక్ష్మి గురించి ఆనందంగారు చెప్పిన వివరాలు—యివి

'హాస్పిటల్ చేరేము.

శవానికి చుట్టూ మనుషులు పక్కగా కూర్చుని ఏడుస్తున్నారు – పిల్లలు ముగ్గురూ. పమిటకొంగు నోటికి అడ్డంగా వుంచుకుని, భర్త శవంమీదికి వంగి రోదిస్తోంది ఆమె.

హృదయ విదారకమైన దృశ్యం.

ఆనందంగారు లక్ష్మి దగ్గరగా వెళ్లేరు ఆమె ప్రక్కనే కూర్చుని అనునయంగా ఏదో అన్నారు.

ఆమె ప్రక్కకు తిరిగి బావురుమంది.

నేను అదిరిపడ్డాను! మెదడులో సరాలన్నీ కలకబారినట్లైంది కలో నిజమో అర్థంకాలేదు. ఆమెకేసి మరోసారి పరీక్షగా చూసినై—నా కళ్లు.

లక్ష్మి—

ఆమె—ఆమె వసంత! ఉరఫ్ వసంత లక్ష్మి.

'వసంత—వసంత'...నా పెదవులు అస్పష్టంగా పలికేయి ఆమె నాకేసి చూసి పైట చెంగును నోటికి అడ్డం వుంచుకుని దుఃఖించసాగింది.

వసంత పరిస్థితికి తల్లడిల్లిపోయేను. శంకరం వ్యవహారం జరిగిన తర్వాత వసంతావాళ్లు ఆ వూరు వదలి వెళ్ళిపోయేరు ఆ తర్వాత వసంత వివాహం జరిగిందన్నమాట. అనేక ప్రశ్నలు నా మేధస్సును తొలిచివేయసాగినై,

క్షణాల తర్వాత శవంమీది గుడ్డని తొలగించి నావైపు అర్ధవంతంగా చూసింది వసంత.

అటుకేసి చూస్తూనే అదిరిపడ్డాను. మరణించిన వ్యక్తి—రఘు!

గుండెలు పిండినట్లైంది. నా కళ్లు సజలాలైనాయి.

వసంత భర్త రఘు!

రఘు త్రాగుబోతా?—

నా మెదడు మొద్దుబారిపోతోంది.

ఆనందంగారిని పిలిచి కావలసిన ఏర్పాట్లు చెయ్యమని, చూపులతోనే వసంతకు నా సానుభూతి తెలిపి వచ్చేశాను.

—రఘు గురించిన వేదనతో ఇరవై రోజులు—బరువుగా గడిచినై.

ఈ ఇరవైరోజుల్లోనూ నేను రెండుసార్లు వసంత ఇంటికి వెళ్లేను. మొదటిసారి వెళ్లినప్పుడు ఇంటినిండా బంధువులున్నారు. వసంతతో వివరంగా ఏవీ మాట్లాడే అవకాశం కలగలేదు

రెండవసారి ఆమే తన కధని చెప్పింది.

'శంకరం ప్రవర్తనతో జీవితంమీదే విరక్తి కలిగింది నాకు. ఆత్మహత్యకు ప్రయత్నించీ అమ్మకు పట్టుబడ్డాను ఆమె నన్ను కడుపులో పెట్టుకు కాపాడింది.



మంగళగిరి గాలిగోపురం (ఫొటో: శ్రీమతి ఐ. ఉమారాణి)

నాన్నమాత్రం నా మొహంకేసి సూటిగా చూసేవాడు కాదు. చివరికి అమ్మ పట్టుదల వలనే ఆ పూట మారేము. నా చదువూ మధ్యలోనే ఆగింది. ఆ తర్వాత రోజులకు—హఠాత్తుగా—వారోనాడు మా యింటికి వచ్చేరు. అప్పటికి పరీక్షలు అయిపోయినై. మీరంతా ఎవరిదారిన వాళ్లు వెళ్లిపోయారు.'

అవును. ఆ తర్వాతే రఘు సంగతి నాకు తెలీదు.'

అమ్మా నాన్నతో మాట్లాడేరు. నన్ను పెళ్లి చేసుకుంటానన్నారు. 'నాకు వసంత కథ చెప్పనక్కర్లేదు. నేనేదో ఉపకారం చేసే పని చేస్తున్నావనిగాని, త్యాగం చేస్తున్నాననికాని భావించకండి. కేవలం మామూలు మనిషిగా ఇలా నిర్ణయించుకున్నాను-' అన్న వారిమాటలు విన్నాకేమంతా వారికి మనస్సులోనే ధన్యవాదాలర్పించేను. మా వివాహం జరిగింది ఆ తర్వాత వారి ప్రోద్బలంతోనే బియ్యే పూర్తి చేశాను. ఇద్దరమూ ఉద్యోగం చేస్తూ బ్రతుకును ఆనందంలా చేసుకున్నాం. రెండేళ్లనుంచీ ఈ యింటికి శని పట్టింది; నా జీవితానికే గ్రహణం పట్టింది.' వసంత కంఠం పూడుకుపోయింది. 'భార్యనై

వాళ్లిద్దరూ—నేనూ!

పూటీ, దాని వారించటానికి కూడా ప్రయత్నించక పోవటం — నేను చేసిన పొరపాటైన నేరం. అయనమీది విశ్వాసం నా నోరు నొక్కేసింది. ఆ బలహీనతే నాజీవితం శాపమై పోయింది వసంత మరి మాట్లాడలేక పోయింది.

'తాగుడంటే అసహ్యించుకునే రఘు ఇంతగా ఎలా మారిపోయాడు?' అడిగేను.

'దానికి సమాధానం తెలిస్తే—వారిస్థితికి రాకుండానే చూసుకునేదాన్ని.' వెక్కుతూ చెప్పింది.

ఆ విషయంగురించి ఇంకా ప్రశ్నించి వసంత మనస్సు క్షోభపెట్టటం యిష్టం లేక, సంభాషణ మార్చేను. వసంత సెలవు గురించి మాట్లాడి వచ్చేశాను.

—ఆ తర్వాత, నాలుగు రోజులకు, లోకల్ టపాలో వసంతనుంచీ కవరొకటి వచ్చింది. ఆతృతగా తీసి చదివేను.

మూర్తిగారు, మీ ఎదుటపడి చెప్పలేక ఇలా జాబు వ్రాస్తున్నాను. మరోలా అనుకోకండి.

ఈ పరిసరాలు, మిత్రులు, సహోద్యోగులు —వీరందరిమధ్యా ఒకప్పుడు నేను వస లక్ష్మిలా కళకళలాడేను. పూలమ్మిన వూళ్లో పుడకలమ్ముకుని తట్టుకోలేను. మీరందరు నాపై చూపే సానుభూతికీ, నాపిల్లలపై చూపే జాలికీ — రోజురోజుకీ మీకు నా ఋణాన్ని పెంచుకోలేను. అందుకని, దయ చేసి నన్ను మరో బ్రాంచికి మార్చండి. నేను పనిచేస్తున్న ఆఫీసుకు మీరే అధికారిగా రావటం — చిత్రమైన సంఘటన, నాకీ ఉపకారం చెయ్యండి. ఇందుతోపాటు నా 'రిక్వెషన్' పంపుతున్నాను.

పోతే, మరో సంగతి. మీరు ఆరోజున అడిగిన ప్రశ్నకు సమాధానం—వారి పాత డైరీలు తిరగేస్తుంటే వారోజు దినచర్యలో దొరికింది. ఆ కాగితాన్ని చించి పంపుతున్నాను. చూడండి. వారి ఆప్త మిత్రులుగా మీరీ విషయం తెలుసుకోదగినవారు. పైగా ప్రత్యేకించి మీరు దీనిని గురించి ప్రశ్నించారు కూడా. కనుక తెలుపుతున్నాను. —వసంత'

రఘు డైరీలో కాగితాన్ని చూసేను. బాగా పాతబడిన కాగితం. అక్షరాలు కూడా కలగాపులగంగా వున్నై. మనస్సు చదువుకుంది.

'ఈమధ్య 'వెట్ పార్టీ'లు ఎక్కువైనాయి. 'ఫ్యాషన్‌కి తాగటం నాకు సుతరామూ ఇష్టంలేదు' అని ప్రతిసారీ నేననటం, మిత్రబృందం పరిహసించటం మామూలైపోయింది. రేపే జనవరి ఒకటి. ఫ్రెండ్సంతా పెద్ద పార్టీ ఏర్పాటు చేస్తున్నారు. రేపు పార్టీలో నేను మందు పుచ్చుకోతలచుకున్నాను. అప్పుడెప్పుడో మూర్తి అన్నాడు, 'ఫ్యాషన్‌కి కాకపోతే ఆచారానికి తాగరా పూర్‌ఫెలో' అని. తాగుడులో వున్న ఆనందమేమిటో పూర్తిగా అనుభవించి చూడటానికి, ఇకనుంచీ నేను ఆచారంగానే తాగాలని నిర్ణయించుకున్నాను. పర్యవసానం ఎలావున్నా సరే ఐ డోన్ట్ కేరిట్.'

ఏదో నేరం చేసినవాడిలా 'నెర్వస్'గా ఫీలయ్యాను. వొళ్లంతా చెమట పట్టింది.


రఘు విచిత్ర మనస్తత్వం—నా వ్యక్తిత్వానికే ఒక సవాలయింది.

ఉన్నట్టుండి రాజ్యం—వసంత నా కళ్ల ముందు మెదిలేరు.

అవును—

రాజ్యం—వసంత! ఇద్దరూ భార్యలే!!

6—7—73



సిమీ బ్యూటీ బులెటిన్

లేక

అందానికి చిట్కాలు

అందాల తార సిమీ అందానికి, ఫాషన్‌కి తగిన చిట్కాలు తెలుపుతుంది వ్యక్తిగత మయిన ప్రశ్నలకి సమాధానాలు ఇవ్వలేనని తెలుపటానికి ఆమె చింతిస్తోంది! సాధారణంగా అందరికీ ఉపయోగంగా ఉండే ప్రశ్నలనే 'SIMI'S BEAUTY BULLETIN, Post Bag No 7117, BOMBAY 400014 కి పంపవచ్చు.

ప్ర: నాకు పదిహేడేళ్లు రెండేళ్లక్రితం నాముఖంమీద మొటిమలు లేచాయి. వాటిని చిదిపేసేదాన్ని అక్కడ మచ్చలు కింద ఏర్పడ్డాయి. ఇంకా మొటిమలు లేస్తున్నాయి ఏం చెయ్యాలి.. ?

జ: మొటిమల నెప్పుడూ చిదపకూడదు మొటిమలు అసలుఎందుకువస్తాయో తెలుసా? (అ) జిడ్డుచర్మం వున్నవాళ్లకి, (ఆ) మలబద్ధం వున్నవాళ్లకి ఇవి లేస్తాయి. 'మెడికేటెడ్‌సోప్'తో ముఖం రోజూ రెండుసార్లు రుద్దుకుంటే, వారానికి రెండుసార్లు 'బ్యూటీ మాస్క్' వేసుకుంటే ఈబెడద వుండదు. స్వీట్స్, నూనె పదార్థాలు తగ్గించాలి. పళ్లు తాజా కూరగాయలూ తినాలి. దట్టంగా మేకప్ వేసుకోవడం తగ్గించాలి. ఎనిమిది గంటలయినా నిద్రపోవాలి. రోజూ అంతో ఇంతో వ్యాయామం చెయ్యడంకూడా మంచిది.

ప్ర: నాకు పదహారేళ్లు నా వెంట్రుకలు బిరుసెక్కి పంకీలు తిరిగివుంటాయి. ఏ హెయిర్‌స్టయిల్ రాసినా వంగవు. దువ్వుకో ... నున్నగా వుండాలంటే ఏం చెయ్యాలి?

జ. ఇప్పటి యువకులందరూ అలాంటి వెంట్రుకలే కావాలనుకుంటారు. మీకు అక్కరలేదనుకుంటే వాజలైను ఎక్కువగా పట్టిస్తే చాలు, ఎలాంటి జుట్టయినా చెప్పినట్టు వింటుంది. జుట్టు కురచగా కత్తిరింపు వేయించుకుంటే ఏగొడవా వుండదు...

ప్ర: ఫిలిం స్టార్‌గా మీరు కంఠం సరిదిద్దుకొనే పాఠాలు ఏమైనా నేర్చుకుని వుండాలి, **మధురంగానూ పదాలకి అనుగుణంగాను మాటలాడ్డానికి ఏం చెయ్యాలి?**

జ: నేనే పాఠాలూ నేర్చుకోలేదు. కాని, వొకచిట్కా చెప్పగలను. రోజు అయిదు నిమిషాలు కంఠానికి ఎక్కువపని కల్పించండి 'ఏ ఇ. అయ్. వో. యు'— ఈ అక్షరాలని కలుపుతునూ—విడి విడిగానూ స్పష్టంగా ఉచ్ఛరిస్తూవుంటే మీనోటికి మంచి ఎక్సర్‌సైజు అవుతుంది. 'ఎస్' ధ్వని వినిపించకుండా 'ది కేట్ వజ్‌సిట్టింగ్ ఆన్‌దిఫ్లోర్' అని పదిసార్లు అని చూడండి.

ప్ర: తెరమీద మిమ్మల్ని చాలాసార్లు చూశాను. మీరు ఎంతో చక్కగా నడుస్తారు. మీ నడకలో సొంపును గురించిన రహస్యమేమిటో చెబుతారా!

జ: నాగురించి చెప్పారు. థాంక్యూ. కొన్నాళ్లక్రితం నడకగురించి ఆరుసూత్రాలు చదివాను. వాటిని పాటిస్తూ వుంటాను. అవి:

(అ) తలపైకి పెట్టుకుని నడవాలి.
(ఆ) భుజాలు క్రిందికి దింపాలి.
ఛాతీని వీలయినంత ముందుకు చాపాలి.
(ఇ) పొట్టలోపలికి మడవాలి
(ఈ) నడుస్తున్నప్పుడు. శరీరం బరువంతా కాళ్లమీదనే మోపాలి,
(ఉ) వెనుకపాదం తీసి వేస్తున్నప్పుడు రీవిగా వుండాలి.
(ఊ) రెండు పాదాలమీద బరువు సమానంగా వుండేట్టు చూసుకోవాలి.



ప్ర. పేలు పోగొట్టడానికి ఏంచెయ్యాలి!


జ: మార్కెట్టులో చాలా రకాలయిన మందులున్నాయి. మీ కెమిస్టుగాని డాక్టరుగాని సాయపడతారు. మీ వెంట్రుకలకి దాన్ని ఉపయోగించే ముందు శాంపుల్‌గా వాడి చూడడం మంచిది.

ప్ర: నేను మరీ అంత సన్నంకాదు. కాని, నన్ను మా వాళ్లంతా స్తంభమనీ, డ్రయిన్‌పైపనీ పిలుస్తూవుంటారు. ఏమన్నా సాయం చెయ్యగలరా?

జ: మీరు అదృష్టవంతులు. ఎక్కువగా బంగాళాదుంపలు తినండి. వెన్న, నెయ్యి, బ్రెడ్, అన్నం తినడం మొదలెడితే మీక్కావలసినంతగావూరిపోతారు మళ్లీ సన్నపడ్డానికి ఏం చెయ్యాలి, అని నన్ను మీరు అడగొచ్చు!

ప్ర: నాకుపదహారేళ్లు. నడుము, నాతుంటి భాగము పెద్దదిగావుండి వయసుకు తగినట్టుగా వుండదు. వాటిని తగ్గించడం ఎలా? రోజూ ఉదయాన్నే పరుగు పెడుతున్నాను, ఏమన్నా ప్రయోజన ముంటుందంటారా?

జ: పరుగెత్తడంవల్ల కాళ్లకి బలం. ఈవిధంగా చేసిచూడండి. నేలమీద పడుకుని చేతులు చాపండి. (శరీరానికి అతుకుకునేలా) అటూ ఇటూ దొర్లండి. రోజ రోజుకీ పదిసార్లు హెచ్చిస్తూ దొర్లండి ఒక ఆరుమాసాల్లో ఎక్కడివక్కడికి వెళ్లిపోతాయ్. ●



'స్నేహబంధం'లో రాజబాబు, రమాప్రభ.



'పల్లెటూరిబావ'లో నాగేశ్వరరావు, లక్ష్మి, శుభ.

సినిమా

పిలకబావ పట్నం పిల్ల

ఏడుకొండలుకూ, లలితకూ అది మొదటిరాత్రి సహజంగా భర్త చెంతకు చేరడానికి బిడియపడుతుంది భార్య కాని వీరి విషయంలో ఏడుకొండలే కాస్త సిగ్గుపడుతూ గదిలోకి వచ్చాడు లలిత ఇదేమీ పట్టించుకోనటు వెన్నెల్లో డాబా మీద సోఫాలో కూర్చుని ట్రాన్సిసర్ వింటూ వుంటుంది ఏం చెయ్యాలో బోధపడక గుమ్మం దగ్గరే ఆగిపోయిన ఏడుకొండల్ని చూచి 'హాయ్! పిలకబావా! క్రొత్త పెళ్ళికూతుర్లా మరీ ఏమిటీ అక్కడే నిలబడిపోయావ్! ఇలారా' అని చనువుగా పిలిచింది లలిత

'నాకేదో ఇదిగా వుంది' అన్నాడు ఏడుకొండలు ఇబ్బందిగా 'ఏమిటా ఇది! అంటూ దగ్గరకొచ్చి భుజంమీద చెయ్యేసింది లలిత 'మనకీవేళ మొదటిరాత్రి' అతి కష్టంమీద చెప్పాడు ఏడుకొండలు చాలా తేలిగ్గా నవ్వేసి లలిత 'అయితే ఏమిటి—రా బావా!' అని ఏడుకొండల్ని డాబా మీదకు తీసికెళ్ళింది

ఏడుకొండలు 'లలితా! ఈరోజు నువ్వెంత అందంగా వున్నావో తెలుసా! నీ కళ్ళు దీపాల్లా మెరుస్తున్నాయి నీ పెదవులు దొండపళ్ళలా వున్నాయంటూ కవిత్వం మొదలెట్టాడు 'బావా! నిన్ను, నీ పిలకనీ చూస్తుంటే '. అంది లలిత. 'ఏం జడ వెయ్యాలని వుందా!' 'కాదు అలా కత్తిరించి పారెయ్యాలని వుంది' అంటూ పాట ప్రారంభించింది లలిత

'ఏయ్ బావయ్యా! పిలక బావయ్యా
నీ చిలకమ్మ పిలిచింది రావయ్యా
హాటుగా, స్వీటుగా, ఆడగా, పాడగా
రావా!

అనగానే ఏడుకొండలు

'రానా! రానా!!
నువ్ రమ్మంటే రాకుండా వుంటానా
నువ్ వద్దన్నా నే నూరుకొంటానా
చిందు వెయ్యమంటే
వెయ్యకుండా వుంటానా!'

6—7—73

అంటూ హుషారుగా ఆడిపోగాడు 'కట్' అన్నారు దర్శకుడు ప్రత్యగాత్మ ఈ తమాషా దృశ్యం పి ఏ పి వారి 'పల్లెటూరి బావ'లో కనిపిస్తుంది

ఏడుకొండలుగా నటసామ్రాట్ నాగేశ్వరరావు, లలితగా లక్ష్మి నటించారు శ్రీ ఏ. వి సుబ్బారావు నిర్మించిన ఈ చిత్రం నవయుగద్వారా విడుదలవుతుంది

గిలిగింతలకి బదులు ఆవలింతలు !

రాజబాబు, రమాప్రభలు పెండ్లి ఆడి, నాలుగేండ్లు తిరగకముందే నలుగురు పుట్టారు వాళ్ల వారసులుగా భార్యాభర్తలు ఒక్క గంటసేపు కూడా ఏకాంతంగా గడపలేని విధంగా, వాళ్ల నలుగురబ్బాయిలు అల్లరిపనులు చేస్తూ వుంటారు

అది వాళ్ల పెండ్లిరోజు కనీసం ఆ రోజయినా ఆలు, మగలు ఆనందంగా గడపాలి అని నిర్ణయించారు పిల్లల నోరు నొక్కడానికి రాజబాబు ఒకచిట్కా ఆలోచించాడు పాలలో నిద్రమందు కలిపాడు నలుగురబ్బాయిల్ని పాలుతాగి పడుకోమన్నాడు, రాజబాబు నాలుగు గ్లాసుల్లో ఒకటి దొర్లిపోతుంది ఆ పిల్లలు తన తండ్రి పాలగ్లాసులో, కొంత భాగాన్ని దొర్లినగ్లాసును భర్తీచేశారు

రాజబాబు తన గదిలోకి వచ్చాడు అక్కడున్నవి మంచిపాలు అనుకుని తాగాడు తాగిన అయిదు నిమిషాలకు నిద్రపట్టింది ఇంతలో రమాప్రభ ముస్తాబై గదిలో ప్రవేశించింది తన భర్తని సమీపించింది. గిలిగింతలు పెట్టింది రాజబాబు, ఆవులింతల్ని చూచి ఆశ్చర్యపడింది,

'ఏమేమో చేస్తావనుకొన్నాను
ఎంతెంతో ముస్తాబై వున్నాను
గిలిగింతల బదులుగా ఆవులింతలా

జాముర్రాత్రి దాటందే కన్నుమూతలా ?'

అంటూ తన భర్తను మేలుకొలపడానికి ఎంతో ప్రయత్నించి విఫలురాలైంది నవ్వులజల్లు కురిపించే ఈ సన్నివేశం 'స్నేహబంధం'లో కనిపిస్తుంది పైపాటను నారాయణరెడ్డి వ్రాశారు సత్యం సారథ్యంలో ఈశ్వరి, బాలసుబ్రమణ్యం పాడారు



'డాక్టర్ బాబు'లో జయలలిత.



సినిమా

'స్నేహబంధం' పూర్తయింది

యువకుడు, ఉత్సాహవంతుడు, కథకుడు శ్రీ ఎన్ వి. సుబ్బరాజు నిర్మించిన 'స్నేహబంధం' చిత్రం జూన్ షెడ్యూలుతో పూర్తయింది ఈ చిత్రానికి యిద్దరు ప్రతిభావంతులు పనిచెయ్యడం కథకుడికి పెద్దయస్సెట్ అయి కూర్చుంది'

ఆ యిద్దరూ మీ అభిమానాన్ని ఆర్జించిన వ్యక్తులే ఒకరు 'తాత—మనవడు' దర్శకుడు దాసరి నారాయణరావు మరొకరు 'ఇల్లు—ఇల్లాలు' నిర్దేశకుడు పి చంద్రశేఖరరెడ్డి మొదట పేర్కొన్నమనిషి 'స్నేహబంధం' చిత్రానికి సంభాషణల రచయిత, రెండవవ్యక్తి, యీ చిత్రానికి దర్శకుడు

'కృష్ణ, జమున'

ఈ చిత్రంలో కృష్ణ, జమున, కృష్ణంరాజు, రాజబాబు, రమాప్రభ, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ రాధాకుమారి, శ్రీరంజని, లీలారాణి, ఆశారాణి ముఖ్యపాత్రధారులు ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని, మహేష్ కూర్పును, చలం కళను రామచంద్రరావు ఛాయను నిర్వహించారు

'హంతకులు—దేవాంతకులు' చిత్రాన్ని నిర్మించిన సుబ్బరాజే యీ చిత్రం సుబ్బు

రాజు కూడా బి అచ్యుతరామరాజు సమర్పించే యీ చిత్రం అన్నపూర్ణద్వారా విడుదలవుతుంది

కృష్ణ నుదుట కుంకుమ దిద్దిన చంద్రకళ

డాక్టర్లు దైవానికి ప్రతినిధులు భార్యలకు భర్తలు ప్రత్యక్ష దైవాలు భర్త యోగక్షేమాలను, పేరు ప్రతిష్ఠలను కోరుకునేది భార్య ఒక్కటే అందుకే ఆమెను అర్ధాంగి అంటారు

''వ్యాధిగ్రస్తులను కాపాడవలసిన బాధ్యత డాక్టర్లపైవుంది నేనే, మీ నుదుట కుంకుమ దిదుతున్నాను లేనిపోని ఆలోచనలు పెట్టుకోకుండా ధైర్యంగా వెళ్ళిరండి దిగ్విజయంగా ఆపరేషన్ చేసి తిరిగిరండి ప్రాణంతో పోరాడే ఆ పసికందును కాపాడండి పదండి,' అంటూ భర్తను పురికొల్పింది భార్య ఈ హృద్యమైన సన్నివేశం నవచిత్ర ప్రొడక్షన్స్ వారి 'పసి హృదయాలు' చిత్రంలో కనిపిస్తుంది డాక్టరుగా కృష్ణ, ఆయన అర్ధాంగిగా చంద్రకళ నటించారు

[illegible]

బలహీనత వుంటుంది అది గ్రహించి మనోధైర్యాన్ని యిచ్చే వ్యక్తి లభించినవాడు, మానవుడే దేవుడవుతాడు' బిగువైన కథాగమనంతో, ప్రేక్షకులకు వుత్కంఠ కలిగించే రీతిలో తయారైన 'పసిహృదయాలు' చిత్రాన్ని బహుచక్కగా చిత్రీకరించారు, ఆత్మబలంతో ముందడుగు వేస్తున్న ఎమ్. మల్లికార్జునరావు నవయుగద్వారా విడుదలయ్యే యీ చిత్రంలో జమున, రామకృష్ణ, అల్లు రామలింగయ్య, కె వి చలం ముఖ్య పాత్రధారులు

రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్!

ఈ సంస్థ నిర్మించిన చిత్రాలను బట్టి' అవి తెచ్చిన విజయ పరంపరలను బట్టి, యిది ప్రజలసంస్థ అని తెలుస్తుంది 'అక్షాధికారి' లో రామారావు నాయకుడు 'జమీందార్ దగ్గర్నుండి దత్తపుత్రుడు' వరకు నాగేశ్వరరావు నాయకుడు 'పిసినారి చిట్టిబాబు' లో శోభన్‌బాబు నాయకుడు కొన్ని చిత్రాలను మధుసూదనరావు, కొన్నిటిని సంజీవి, కొన్నిటిని సి ఎస్ రావ్ డైరెక్ట్ చేశారు వీరందరి శక్తి, సామర్థ్యాలను తనకు పంటబాట్టే విధంగా, లెనిన్‌బాబు కృషి సలిపారు

'లెనిన్ బాబు'

లెనిన్‌బాబు అంటే మరెవ్వరోకాదు రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ అధినేత తమ్మారెడ్డి కృష్ణమూర్తిగారి కుమారుడు 'దత్తపుత్రుడు' వీరి మొదటి చిత్రం పాటల చిత్రీకరణలో గట్టివాడు అని, ఆ చిత్రంలో పనిచేసిన వాళ్ళు, సినిమాను చూచిన ప్రేక్షకులు ఏకకంఠంతో ప్రశంసించారు ఆయన దర్శకత్వం చేపట్టిన రెండవ చిత్రమే ప్రస్తుతం నిర్మాణంలో వున్న 'డాక్టర్‌బాబు'


'డాక్టర్ బాబు'

ఈ చిత్రం పూర్తి రంగుల్లో నిర్మించబడుతూంది ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచయిత సంగీతాన్ని చలపతిరావు, ఛాయను కన్నప్ప, కూర్పును సంజీవి నిర్వహిస్తున్నారు చిత్రంలో 9 పాటలున్నాయి ఏడింటిని నారాయణరెడ్డి, ఒకదాన్ని దాశరథి, మరొకదాన్ని జాన్సన్ వ్రాశారు. పాటలు వింటుంటే గారెలు తింటున్నట్టు



'పసిహృదయాలు'లో కృష్ణ, చంద్రకళ.

గోకుల్ ఒక స్వానుభవం



ఆమె అందాలరాణి. వయ్యారాన్ని వొలికించే వన్నె చిలుక. సుగంధ సౌందర్యం వెదజల్లి ప్రతి ఒక్కరిని తన్మయపరచేది.

చందనము, విదేశ సువాసన ద్రవ్యములు, అమూల్య మూలికలను చేకూర్చి, మైక్రోఫైన్ పద్ధతితో తయారుచేయబడినది, గోకుల్ సాప్‌టాల్ టాయలట్ పౌడరు. వేసవి కాలంలో చలవ చేకూర్చటానికి, రోజంతా మిమ్మల్ని కమ్మగా ఉంచటానికి, మీ శరీరమంతా గోకుల్ సాన్‌టాల్ టాయలట్ పౌడరును వాడండి. చందన లోకంలో విహరించండి.

గోకుల్

సాన్‌డల్‌వుడ్ టాయిలట్ పౌడరు

టి.యస్.ఆర్. & కంపెని, మద్రాసు

మద్రాసువారి ప్రత్యేక తయారింపు

గోకుల్ ఒక సుగంధ స్వానుభవం

తయారీదారు

టి.యస్.ఆర్. & కంపెని, మద్రాసు

రామావరం మద్రాసు-600089



ADWAVE-TSR 8 TELR

వుంది చలపతిరావు యీ చిత్రంలో విజృంభించారనే చెప్పాలి.

లెనిన్ బాబుకు శోభన్ బాబు ప్రశంస

దర్శకుడు లెనిన్‌బాబుగారి దర్శకత్వ ప్రతిభను, హీరో శోభన్‌బాబు గొప్పగా పొగిడారు ఆయన దగ్గర పనిచెయ్యడం చాలా హాయిగా వుందని, ఆయన జీనియస్ అని శోభన్ ప్రశంసించారు.

కథ ..

సంపన్న కుటుంబంలో పుట్టిన ఒక డాక్టరు, విదేశీ చదువులు అబ్బిన ఒక డాక్టరు, అయి జి ఆఫ్ పోలీస్ కుమారుడిగా జనించిన ఒక డాక్టరు, తల్లిదగ్గర గారాబంగా పెరిగిన ఒక డాక్టరు తన లక్ష్య సాధనకోసం తల్లి, తండ్రులను, పట్నపు జీవితాన్ని, సంపన్న వాతావరణాన్ని వదిలి, గ్రామానికి వెళ్ళి మానవసేవ చెయ్యడానికి కంకణం కట్టుకుంటాడు

ధ్యేయం ఏమిటి ?

'డాక్టర్ యీజ్ యీక్వెల్ టు గాడ్' అంటారు ప్రాణాలతో పోరాడే వ్యాధిగ్రస్తులకు ప్రాణరక్షణ చెయ్యవలసిన విధి డాక్టరిది తన మనలకు అతీతమైన వ్యక్తిగా వుండాలి ఒక డాక్టరు

సినిమా

పట్నవాసాల్లో ఎందరో డాక్టర్లు వుంటారు కానీ కుగ్రామాల్లో వైద్య సహాయం లేక, అన్యాయంగా అహుతి అయ్యే అభాగ్యులు ఎందరో వున్నారు అట్టి దురదృష్టవంతులకు వుచిత వైద్యంచేసి, వారికి వెలుగు చూపించవలసిన బాధ్యత ఎతయినా వుంది అని ఎంచి పట్నంవదిలి పల్లెకు పయనం కట్టిన ఒక వుత్తమ కథానాయకుని జీవిత కథయే 'డాక్టర్ బాబు' చిత్రం

శోభన్, జయలలిత !

'డాక్టర్, బాబు' గా శోభన్‌బాబు, ఆయన ప్రేమించిన పల్లెపిల్లగా జయలలిత నటిస్తున్న యీ చిత్రంలో ఎస్వీరంగారావు, గుమ్మడి, జి. వరలక్ష్మి, విజయలలిత, రాజబాల, రాజబాబు, శీలారాణి, నాగేష్ ముఖ్యపాత్రధారులు ఈ చిత్రం లక్ష్మి ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది'



కిశోర్ ఎంత బాగా పాడారు ?

ప్రముఖ నవలా రచయిత్రి కోడూరి కవుసల్యాదేవి విరచితమైన 'ప్రేమనగర్' నవల తెలుగు, తమిళ భాషల్లో అసాధారణ విజయాన్ని సాధించిన విషయం ప్రేక్షకులకు తెలియని విజం కాదు ఇప్పుడు అదే కథను విఖ్యాత రామానాయుడు హిందీలో తీల పెట్టారు శ్రీ బి నాగిరెడ్డి సమర్పించు యీ చిత్రం, మ్యాటనీ అయొడల్ రాజేష్ ఖన్నాకు కొత్త జీవితాన్ని ప్రసాదించడం తథ్యం అదీగాక డ్రీమ్‌గరల్ హేమమాలినితో రాజేష్ నాయకుడిగా నటించే' మొదటి చిత్రం కూడా యిదే ఈ చిత్రానికి కె ఎస్ ప్రకాశరావు దర్శకుడు సంగీతానికి, ఎస్ డి బర్మన్ సారధి

ఇటీవల బొంబాయిలో ప్రసిద్ధ గాయకుడు కిశోర్‌కుమార్ జీవిత వేదాంతసారం మీద ఒక పాటపాడారు ఆయన లోగడ పాటలన్నీ ఒక ఎత్తు, ఈ పాటమాత్రం ఒక ఎత్తు అని పాటను విన్న రసజ్ఞులు తీర్పునిచ్చారు ఆనంద్‌బక్షీ వ్రాసిన ఆపాట యొక్క పల్లవి

'ఏలాల్‌రంగ్ కబ్
ముఝే ఛోడే గా' (మనసు గతియింతే)

ఈ పాటకు ఎస్ డి బర్మన్ స్వరకల్పన అద్భుతంగా అమరింది

ఇప్పటిదాకా, తెలుగు, తమిళ రంగాలనే పరిపెట్టుకున్న 'అదృష్ట జాతకుడు' రామానాయుడు 'ప్రేమనగర్' హిందీ నిర్మాణంలో అఖిల భారత ఖ్యాతిని పొందబోతున్నారు

అక్కినేని కోసం కొత్త కథ

నా దగ్గర 'అరుణ, చక్రవాకం' నిర్మాణపు హక్కులు వున్నాయి రెండింటికీ సినిమా అనుకరణ చేయించి పెట్టాను ఒకటి శోభన్‌బాబుతో తీస్తాను చక్రవాకం కథను నాగేశ్వరరావుకు వినిపించి, ఆయనకు నచ్చితే తీస్తాను లేకుంటే

ప్రముఖ నవలా రచయిత్రి కవుసల్యాదేవి నాగేశ్వరరావుగారి కోసం ఒక 'రొమాంటిక్

ట్రాజెడీ' ని వ్రాస్తూవుంది ఆ స్క్రిప్టు రాగానే, దానిని కూడా అక్కినేనికి వినిపిస్తాను ఆయనకు ఏది నచ్చితే, దానిని నిర్మిస్తాను అన్నారు, బాక్సాఫీస్ నిర్మాత రామానాయుడు

'సినిమాస్కోపు'

'నట సామ్రాట్' తో నిర్మించబోయే చిత్రం, బహుశా సినిమాస్కోపులో తయారు గావచ్చు అన్న భావాన్ని, రామానాయుడు వ్యక్తపరిచారు

'ద్రోహి' చిత్రంద్వారా ఒక యువ దర్శకుడ్ని (కె బాపయ్య) పరిచయం చేసిన నాయుడు అదే వ్యక్తిచేత మరొక చిత్రాన్ని డైరెక్టు చేయించడానికి నిర్ణయించారు

'అరుణ' కు 'జీవనతరంగాలు' ఫేమ్ తాతినేని రామారావును దర్శకుడిగా పెట్టారు, నాయుడు

శారద చేసిన పాపం యేమిటి ?

పసిపాప పారాడిన ఇంట పసిడి పండి విస్తుంది, అంటారు అందుకే ఒక కొత్త ప్రాణి బుల్లిబుల్లి చేతులతో, బుజ్జిబుజ్జి పాదాలతో తమ మధ్యకు వస్తుందంటే, ఆ కుటుంబానికంతా ఏనుగెక్కినంతా సంబరం. బలరామయ్య కుటుంబంలో ఒక నూతన శిశువు ఆవిర్భవించబోతుంది తాతా, మనవాళ్ల సంతోషానికి అవధిలేదు

లోపల తల్లి ప్రసవవేదన పడుతూంది. బయట హాలులో తాతా, మనవళ్లు ఏం బిడ్డ పుడుతుందోనని ప్రశ్నించుకుంటూన్నారు

నాకు చెల్లాయ్ కావాలి, అన్నాడు రామం ఆ, చెల్లాయ్ పుడుతుంది, అంటూ తాతయ్య జోస్యం చెప్పాడు బలే, బలే, చెల్లాయి పుడుతుంది అంటూ చంక యెగరేశాడు వాడు అనుకున్నట్టుగానే పుట్టింది

చెల్లాయి కావాలి అని పువ్వొళ్లారిన రామం, తీరా పాపాయి పుట్టగానే, ఆమెను ప్రేమించి లాలించడం మానేశాడు ద్వేషించాడు, చీవాట్లు పెట్టాడు అసహ్యించుకొన్నాడు అతగాడు ఆలా మ … కి, ఆ పాప చేసిన నేరం ఏమి … రక్తం పంచుకు పుట్టిన అన్నయ్యా తనకు ఆగర్భ శత్రువయితే, ఆమె భవిష్యత్తు ఎలా వుంటుంది ?

పై ప్రశ్నలకు సమాధానం లభించాలంటే దేవీశంకర్ పిక్చర్స్‌వారి 'విశాలి' చిత్రం చూడాల్సిందే అన్నయ్యగా కృష్ణంరాజు, చెల్లెమ్మగా శారద నటించారు ఈ చిత్రానికి అక్కినేని సంజీవి దర్శకుడు, లక్షలాది పాఠకుల మెప్పును బడసిన తమిరిశ జానకి విరచితమైన 'విశాలి' నవలయే యీ చిత్రం ఈ చిత్రానికి ఆచార్య ఆత్రేయ రచయిత సంగీతాన్ని పుహళేంది, ఛాయను ఏ ఆర్ కె మూర్తి, కళను సూరన్న, సహకార దర్శకత్వాన్ని కె వి రావు, ప్రొడక్షన్ను ఎన్ ఏ టి జనార్దనరావు నిర్వహించారు గుత్తికొండ గోపాలరావు సమర్పిస్తున్న యీ చిత్రానికి కె రామమోహనరావు, వి అప్పారావు నిర్మాతలు తారకరామ విడుదల

కొత్త నటుడు శ్రీధర్

'విశాలి' చిత్రంలో శారద సరసన శ్రీధర్ అనే కొత్త నటుడు నాయక పాత్రను పోషించాడు అతడు నాయక వేషానికి కొత్తవాడే అయినా, ప్రేక్షకులకు పరిచితుడే

'కళా వాచస్పతి' జగ్గయ్య శ్రీధర్‌చేత 'శభాష్ పాపన్న' లో విలన్ వేషం వేయించాడు అప్పుడే అన్నారు శ్రీధర్ స్టార్ అవుతాడు అని

'విశాలి' నాయిక శారదకూడా అతడ్ని అభినందించింది, చాలా బాగా చేసినందుకు చిత్రం చూచినవాళ్ల అభిప్రాయంకూడా సుముఖంగానే వుంది

ఒక కథానాయకుడికి వుండవలసిన పర్సనాలిటీ, డైలాగు డెలివరీ, నటనా ప్రతిభ శ్రీధర్‌లో వున్నాయి ఎంత క్లిష్టమైన సన్నివేశం అయినా, మితంగా చేసి, సహజంగా చేశాడు అన్న పేరును తెచ్చుకోగలిగి, శ్రీధర్ పాత్రయొక్క వైశాల్యాన్ని గుర్తెరిగి, దర్శకుడి సలహాలను స్వీకరించి సీనియర్ నటీనటుల ఆశీస్సులను అందుకొని, నటించడాన్ని అలవాటు చేసుకొన్నాడు శ్రీధర్.

ఇదే శ్రీధర్ 'రైతుబిడ్డ' చిత్రంలో జిల్లాకలెక్టరు వేషంలో కాస్సేపు కనిపించాడు ఆ కొద్దిసేపు పాత్రలోకూడా తనకు పేరు వచ్చేవిధంగా చేశాడు, శ్రీధర్ అలాంటి శ్రీధర్‌చేత, అక్కినేని సంజీవి కథానాయకుడి వేషం కట్టించారు అతడిచేత బాగా చేయించారు



'గాంధీపుట్టిన దేశం'లో ప్రమీల, కె వి. నాగేశ్వరరావు

రామినీడు చిత్రానికి సలీల్ చవుదరి

ఉత్తమ ప్రమాణాలు గల చిత్రాలను నిర్మించడం గుత్తా రామినీడుగారికి ఆది నుండి అలవాటు ఆయన ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సృష్టించడానికి కృషి సలుపుతూ వుంటారు ఇప్పుడాయన ఒక ప్రయోజనాత్మక చిత్రాన్ని తలపెట్టారు. నిర్మలా ఎంటర్‌ప్రైసెస్ పేరిట ఒక నూతన సంస్థను స్థాపించారు ఈ సంస్థలో రామినీడు, ఎల్. పద్మనాభరెడ్డి భాగస్వాములు

'ఫైర్ మెన్ చలమయ్య'

ఆయన తలపెట్టిన చిత్రం పేరులిది. చలం ముఖ్యనటుడు ఆయనతోబాటు, విజయలలిత. రాజబాబు రమాప్రభ వై, విజయ ప్రధానపాత్రలను పోషిస్తున్నారు ఈ చిత్రంలో ముగ్గురు కొత్త నటులను పరిచయం చెయ్యాలన్న సంకల్పం, దర్శకుడు రామనీడుకు ఏర్పడింది

సలహా సేకరణ ...

పౌరధర్మాలను నిర్వహించడంలో ప్రజా ప్రజాప్రతినిధులు అనుసరించే విధానాలు, పడేపాట్లు యీ చిత్రానికి ముఖ్య యితివృత్తం తెలుగు దైనందిన జీవితంలో హృదయాన్ని కరిగించేవి, వుత్తేజపరిచేవి, వుల్లాసాన్ని కలిగించేవి, మునిసిపల్ కౌన్సిలర్లకు వర్తించేవి ఆయిన వుదంతాలను తెలియచేస్తే, అనువుగాయుంటే, యీ కథలో యిముడ్చడానికి, రామినీడుగారు సిద్ధంగా యున్నారు

పాటలన్నీ చేశారు

రామినీడుగారిది 'బెస్టు టేస్టు' అనడానికి, ఆయన తీసుకునే నిర్ణయాలే వుదాహరణలు 'ఫైర్‌మెన్ చలమయ్య' చిత్రానికి ప్రసిద్ధ సంగీత దర్శకుడు సలీల్ చవుదరిని, సంగీత సారధిగా పెట్టారు చిత్రంలోని ఆరు పాటలను రికార్డ్ చేయించారు ఆరూ హిట్ అయ్యేవిధంగా, సలీల్ చవుదరి శ్రమ, శ్రద్ధ తీసుకొన్నారు.

'మధుమతి, చెమ్మీన్'

సలీల్ చవుదరి సమకూర్చిన బాణీలను ఎవరైనా మరువగలరా ? 'మధుమతి' హిందీ చిత్రం విజయఢంకా మ్రోగించడానికి, సలీల్ చవుదరి సంగీతం యాభై శాతం కారణం అని ధైర్యంగా చెప్పొచ్చు అలాగే 'చెమ్మీన్' మళయాళ చిత్రంపట్ల, సలీల్ చవుదరి తీసుకున్న శ్రద్ధాసక్తులు, రీ-రికార్డింగ్ సంగతి తెలిసిన వాళ్లకు బాగా తెలుస్తుంది.

సలీల్ చవుదరి స్క్రిప్టును సాకల్యంగా చదివి, పాటలు చిత్రీకరణచేసే సందర్భాన్ని గురించి దర్శకునితో, రచయితతో చర్చించిన పిమ్మటే బాణీలను సమకూరుస్తారు అందుకే ఆయనచేసే పాటలన్నీ పాపులర్ అవుతాయి

ఒక మహా మేధావిని, సంగీత జ్ఞాన పండితుడ్ని ఆంధ్ర ప్రజలకు పరిచయం చేస్తున్న రామినీడు అభినందనీయుడు.

'తెలుగుభాష మధురమైనది, సొంపయినది' అన్న భావాన్ని పత్రికలవాళ్లకు వెల్లడించారు, సలీల్ చౌదరి. శ్రీ రామినీడు గొప్ప భావాలు గొన్న దర్శకుడు అని, ఆయన్ను ప్రశంసించారు ఆయన గౌరవార్థం నిర్మలా ఎంటర్ ప్రైసెస్ వారు పత్రికలవాళ్లను పిలిచి, ఒక పార్టీని యిచ్చారు పాత్రికేయుల సహకారాన్ని, సహాయాన్ని సలీల్ చవుదరి అర్థించారు.

దేవుడు గీసిన గీత !

తర తరాలుగా సముద్ర కెరటాలు చెలియలి కట్టపై దాడిచేస్తూనే వున్నాయి. కానీ, ఏ కాస్తయినా భూభాగం జయించగలిగాయా .? లేదు తాత్కాలికంగా, రావడం, పోవడం తప్ప, ఏమీ జరగలేదు. జరగదు కూడా

మనిషి జీవితంకూడా అంతే. ఎంత పెరిగినా, ఎన్ని మలుపులు తిరిగినా, దేవుడు గీసిన గీతను దాటి పోలేడు మనిషికీ, దేవుడికీ మధ్యనున్నదూరం ఎన్నడూ మారదు. వారి మధ్యనున్న అనుబంధం చెరగదు ఈ పరమసత్యానికి రూపకల్పనే ఫల్గుణా కంబైన్స్ వారి 'రాముడే దేముడే' చిత్రం.

పత్రికా రచయిత రాసిన కథ

పై కథను, పత్రికా రచయిత జి వి. జి కృష్ణ వ్రాశారు మాటలను రాజశ్రీ రచించారు సంగీతాన్ని సత్యం, కళను చలం, ఛాయను మధు, నిర్వహణ బాధ్యతను ఎం కె రాధా నిర్వహించారు

'రాముడే దేముడు' అన్న భావంతో జీవితాన్ని సాగించిన సామాన్య మానవుని పాత్రను చలం పోషించాడు. డాక్టరుగా జగ్గయ్య నటించారు కథానాయికగా వాణిశ్రీ అపూర్వంగా నటించిన చిత్రం యిది ఆమె తండ్రిగా ఎస్వీరంగారావు కనిపిస్తారు సహాయ పాత్రలను విజయలలిత, జ్యోతిలక్ష్మి, అల్లు రామలింగయ్య, కె వి చలం, సాక్షి పోషించారు


'విధి వ్రాతప్రకారం, యీ ప్రపంచం నడుస్తుంది మానవుడు కేవలం నిమిత్తమాత్రుడు' అనెడి నిరక్షర సత్యాన్ని నిరూపించే కథ యిది ఫల్గుణా ఏ కామేశ్వరరావు నిర్మించిన యీ చిత్రం త్వరలో లక్ష్మీద్వారా విడుదల అవుతుంది



'నేను-శిక్ష'లో బాలయ్య, వరలక్ష్మి.


సంపూర్ణమైన నోటి రక్షణ

CIBA




ఒక్క బినాకా టాప్ మాత్రమే మీకు సంపూర్ణమైన నోటి రక్షణ నిస్తుంది. ఎందుచేతనంటే బినాకా టాప్‌లో మాత్రమే మీ నోటిలో అన్ని మూలలకు చొచ్చుకొని పోగల ఒక ప్రత్యేక పదార్థమున్నది. దంతక్షయ కారకములైన సూక్ష్మ జీవులను నిర్మూలిస్తుంది. దుర్వాసనను తొలగిస్తుంది. సంపూర్ణమైన నోటిరక్షణ తప్ప మరొక దానికి ఒప్పుకోకండి.

మీకు మీరుగా చూడగల నిదర్శనం ఇదిగో! ఈ లేబొరేటరీ ప్రయోగాన్ని మీ ఇంటిలోనే ప్రయత్నించండి, నేడే!



ఒక గాజు గిన్నెను తీసుకుని అందులో నీరు పోయండి. ఆ నీటిలో పొడి చేసిన బొగ్గు లేక రంగు పొడరును చిలకరించండి.



బినాకా టాప్‌ను కొంచము నీటిలో కలిపి ఈ ద్రావకము యొక్క ఒక బొట్టును గాజు గిన్నె మధ్యలో వెయ్యండి.



మీ మటుకు మీరే చూడండి, ఎంత వేగంగా బినాకా టాప్ అన్ని వైపులకు వ్యాపిస్తుందో ...మలినమును విడగొట్టి, స్వచ్ఛమైన, తేటమైన ఉపరితలాన్ని కల్పిస్తుందో.



బినాకా టాప్

గుండ్రని కుంచె-దివ్వెలు కల్గిన బినాకా టాప్ బ్రష్ చిగుళ్ళను చీరదు.

mcm/ct/22 tel

అంజలీదేవి చలనచిత్ర రజతోత్సవం

క్యారెక్టర్ నటిగా అంజలీదేవిని పేర్కొన వచ్చు ఆమె పరిశ్రమకు వచ్చి 25 ఏండ్లు అయింది. చతుర్భాషల్లో వుత్తమ నటిగా స్వీకరించబడింది. ఇప్పటికీ ఆంధ్రుల అభిమాన నటిగా విరాజిల్లుతూ వుంది.

ఆమెకు ఘనసన్మానాన్ని చెయ్యడానికి, ఆంధ్రప్రదేశ్ సినీ గోయెర్స్ సంఘం నిర్ణయించింది. ఆమెతోబాటు, ప్రసిద్ధ సంగీత దర్శకుడు ఆదినారాయణరావుకు కూడా అదేరోజున సత్కారం జరుగుతుంది. ఈ సన్మానసభ జూన్ 27న హైదరాబాదులో జరపడానికి ఏర్పాట్లు చెయ్యబడుతున్నాయి.

అంజలీ పిక్చర్ కంబైన్స్ వారి వర్ణ చిత్రం 'భక్తతుకారం' ప్రీవ్యూకూడా ఆ రోజు ప్రదర్శింపబడుతుందని, ఆనాటి ప్రదర్శనకు నాగేశ్వరరావు, శివాజీగణేశన్ ముఖ్య అతిథులుగా వస్తారని, ఆ సంఘ కార్యదర్శి కిషన్ చెప్పారు.

శ్రీమతి అంజలీదేవి నటించిన చలనచిత్ర ప్రదర్శన పక్షంరోజులపాటు హైదరాబాదులో జరుగుతుంది. ఆమెనుగూర్చి ఒక సావనీరు కూడా ముద్రింపబడుతుంది, అన్నారు సెక్రటరీ కిషన్.

గాంధీ పుట్టిన దేశం!

ఈ దేశంలో మనకు స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెట్టిన మహాత్మాగాంధీ పుట్టారు. ఆయన అనుకున్నవి మనం నెరవేర్చామా? సర్వమానవ సౌభ్రాతృత్వం, సమానన్యాయం వుండాలి అని ఆశించారు ఆయన. ఈ దేశాన్ని రఘురాముడు పాలించాడు, రామరాజ్యం అంటూ వుంటాము, యిప్పటికీ. ఎవరో ఒక చాకలి తాగి తన భార్యనుగూర్చి చెడ్డగా మాటాడితే, సీతమ్మను అడవులకు పంపిన మహానుభావుడు, యీ దేశాన్ని ఏలిన రామచంద్రుడు.

కానీ యిప్పుడు మనకు మిగిలినది, చవి చూస్తున్నది. అన్యాయం, అక్రమం, అరాచకం, అబద్ధం మాత్రమే. సంఘంలో ఎక్కడ చూచినా కుళ్లు తాండవమాడుతూ వుంది ఆ కళ్లను నిర్మూలించేది ఎలా? అన్న సమస్యపై నిర్మాత ఎస్. భావనారాయణ వ్రాసిన కథయే 'గాంధీ పుట్టిన దేశం' ఈ చిత్రాన్ని నటుడు, కథకుడు

సినిమా

అయిన ప్రభాకరరెడ్డి నిర్మిస్తున్నారు.

జయప్రద ఆర్ట్ పిక్చర్స్ నిర్మించే యీ చిత్రానికి మద్దిపట్ల సూరి మాటలను, కోదండపాణి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఛాయను ఏ. ఆర్. కె మూర్తి, కళను అనంతరావ్, కూర్పును మార్తాండ్ నిర్వహిస్తున్నారు. ఈ చిత్రానికి పి. లక్ష్మీదీపక్ దర్శకుడు

జయంతి పాత్ర

పతియే ప్రత్యక్ష దైవంగా హైందవ స్త్రీగా, సంఘంలో ఎవరికి ఎలాంటి అన్యాయం గాని, అవినీతిగాని జరిగితే బండరాయిలాగా వూరుకోక, న్యాయాన్ని పరిరక్షించే బాధ్యత యీ పుడమిపై పుట్టిన ప్రతి వ్యక్తిపై యుందిఅని ధర్మంకోసం పోరాడే పోరురాలిగా జయంతి నటిస్తుంది. ఆమె భర్తగా ప్రభాకరరెడ్డి నటిస్తున్నారు. ఈ చిత్రం పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

'మీనా' లో కృష్ణ!

ప్రముఖ రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన 'మీనా' చలనచిత్రంగా తయారవుతూవుంది. విజయకృష్ణ ఫిలింస్ యీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగు మే 31న ప్రారంభమైంది ఫిలిం పరిశ్రమ పెద్దలు నాగిరెడ్డి, ఏ వి ఎమ్. చెట్టియార్ గార్ల సమక్షంలో షూటింగు, విజయా గార్డెన్‌లో ఆరంభమైంది. ఈ చిత్రానికి విజయనిర్మల కథానాయిక మాత్రమే కాదు—దర్శకురాలు కూడా. నాయకుడు కృష్ణ



నటి: శ్రీ విద్య,
(చిత్రకారుడు: కొండూరు నాగేశ్వరరావు)

ఆత్రేయ పాట,

'చేనుకు గట్టుంది,
ఇంటికి గడపుంది
కంటికి రెప్పుంది
కన్నెకు హద్దుంది' అన్న పాటను రమేష్‌నాయుడు అధ్వర్యంలో, ఎస్ పి బాలసుబ్రమణ్యం పాడారు ఈ పాటను కృష్ణ ఆలాపిస్తారు, చిత్రంలో

అప్పలాచార్యా,

'మీనా' చిత్రానికి అప్పలాచార్య మాటలను రాస్తున్నారు కలం బలం వుండి కూడా, అంగబలం లేమివల్ల ప్రసిద్ధుడు కాలేకపోయిన రచయిత అప్పలాచార్య. ఇప్పుడు అతని శక్తిని పరీక్షించే బాధ్యతను అప్పగించింది, విజయనిర్మల ఇందులో. నెగ్గితే ఆఫర్లు వస్తాయి

ఈ చిత్రంలో కృష్ణ, జగ్గయ్య ఎస్వీ రాజబాబు, విజయనిర్మల, చంద్రకళ, ఎస్వరలక్ష్మి సూర్యకాంతం. రమాప్రభ, ఛాయాదేవి, అల్లురామలింగయ్య, సాక్షి రంగారావు ముఖ్య పాత్రధారులు నందిసిలో నిర్మాణ నిర్వాహకుడిగా వుండి, పనులన్నీ సామర్థ్యంతో చక్కబెట్టిన పి. వి రమణయ్య యీ చిత్రానికి నిర్మాత ఛాయను వి. ఎస్. ఆర్ స్వామి, కూర్పును కోటగిరి గోపాలరావు, కళను తోట నిర్వహిస్తున్నారు శ్రీ ఫిలింస్ విడుదల.

మొత్తానికి 'మీనా' కథను తనకే దక్కించుకొన్నాడు, రమణయ్య న్యాయం జయిస్తుంది. మంచితనం ఫలితాన్ని యిస్తుంది అని నిరూపించబడింది

—శ్రీనివాస్ ●

వీడిన మబ్బులు

(24వ పేజీ తరువాయి)

అన్నది ఏ ఒక్క భాషకిగానీ, ఏ ఒక్క దేశానికి గానీ పరిమితం కాదు. ఇంగ్లీషులో నువ్వు మంచి పుస్తకాలు చదివి ఉండచ్చు. అంతమాత్రాన తెలుగు భాషెందుకూ పనికిరాదన్నట్టుగా, తెలుగులో మంచికథలే లేవన్నట్టుగా మాట్లాడటం తప్పంటావా కాదంటావా? ఒక్క కథలూ నవలలే కాదు. నీకు చదవాలని కుతూహలం ఉండాలేగానీ తెలుగులో ఎన్నో మంచి గేయాలూ, కవితలూ, వ్యాసాలూ వచ్చాయి వస్తున్నాయి. మిగిలిన భాషల్లో మంచి కథలుంటే ఉండుగాక అంతమాత్రాన తెలుగులో మంచి కథలు లేవంటేమాత్రం నే వొప్పుకోను సుమా!'

ఝాన్సీ కళ్ళల్లోకి చూసి చిన్నగా నవ్వింది నిలయ.

'మంచిమాట చెప్పారమ్మా!' పక్కగది లోంచి చటుక్కున బయటకి వచ్చిన రామారావుగార్ని చూసి తడబడింది నిలయ.

'అంతా విన్నాను తల్లీ! ఉన్నమాట చెప్పావు. మన భాషను మనం తక్కువచేసి మాట్లాడుకోటం ఆంధ్రులకో పెద్ద జబ్బయిపోయింది. ఆ జబ్బునే ఫ్యాషనం టున్నారు కూడా. నాలుగు ముక్కలు కాలేజీలో చదివేసరికి ఇంట్లో కూడా మాతృభాష మానుకుని ఇంగ్లీషులో మాట్లాడటం గొప్పనుకుంటున్నారీకాలం పిల్లలు. వింత ఇంగ్లీషువస్తే మాత్రం, ఇంట్లో నా అన్న వాళ్ళతో రోజారోజూ స్వంతభాష వొదిలి పెట్టి పరభాషలో మాట్లాడుకోవల్సినంత ఖర్మేం వొచ్చింది? చూసేవాళ్ళకి అసహ్యంగా అనిపిస్తుంది కూడాను. విదేశాల్లో వాళ్ళు మన గ్రంథాలు, మన పురాణాలు మెచ్చుకుని చదవాలని ప్రయత్నిస్తుంటే మనం వాటిని గౌరవించలేని స్థితిలో ఉన్నాం. స్వభాషని గౌరవించలేనివాళ్ళు..'

సిగ్గుతోనూ, మొహమాటంతోనూ వంచిన తల యెత్తలేకపోయింది ఝాన్సీ ఆయన కిటువంటివన్నీ అసహ్యం అని తెలుసుకుంటే ఇన్నాళ్ళూ తాను తండ్రితో, ఆయన తెలుగులో మాట్లాడినా కూడా తను పొడిస్తున్నంత ఇంగ్లీషు గుప్పించి మాట్లాడటం గుర్తొచ్చి మరింత సిగ్గుతో మౌనంగా నిలబడిపోయింది. ఝాన్సీకి తన మీద కోపం వచ్చిందేమో తనలా వాదించ

వీడిన మబ్బులు

కూడా ఉండాల్సిందని తర్వాత అనిపించింది నిలయకి. అయినా తనుమాత్రం తప్పేం మాట్లాడింది కనక ఉన్నమాటే అంది అనుకుని తన మనసుకి తనే నచ్చచెప్పుకుందుకు ప్రయత్నించింది.

'అది కాదమ్మాయ్!' 'దేశభాషలందు తెలుగు లెస్స' అని రాయలంతటివాడన్నాడు. ఈ కాలపు కుర్రాళ్ళు తెలుగు మాతృభాష అయ్యుండి కూడా, తెలుగు పేరెత్తితేనే మొహం అదోలా పెట్టడం అలవాటు చేసుకుంటున్నారు. ఇంగ్లీషు ఒక్కటే కాదు ఇంకో పదిభాషలు నేర్చుకోమను ఉత్సాహం ఉంటే. ఎవరొద్దన్నారు? ఎన్ని భాషలొస్తే అంత మంచిది. అవసరార్థం ఉపయోగిస్తాయి ఊరు కాని ఊరు వెళ్ళినప్పుడు. కానీ ఇంట్లో మాతృభాషలో మాట్లాడటం మానెయ్యమని ఎవడైనా రూలు పెట్టాడా? ఏమంటావ్?'

'నిజమేనండీ మీరు చెప్పేది!' నా అభిప్రాయమూ — అదేనన్నట్టుగా చూసింది నిలయ.

* * *

'తను కూడా లేకపోతే తన చిన్నారి పాప గతేం కావాలి? తల్లీ తండ్రీ కూడా కరువైపోతే తన పాప నెవరాదరిస్తారు? ఎలా బ్రతుకుతుందీ లోకంలో? అనాథగా ఈ లోకంలో జీవించడంకంటే శిక్ష ఇంకేం ఉంటుంది? ఒద్దు...భగవాన్! ఒద్దు. నాకోసం కాదు. నా పాపకోసం నన్ను బ్రతకనీ!' లోక ఒడిలో చిన్నారిపాప కేరింతలు కొడుతోంది. పదే పదే పాపని ముద్దాడి కంటతడి పెట్టింది లోక మోహన్‌ని తల్చుకుని.

'గంజినీళ్ళయినా తాగి ఇద్దరం కల్సి బ్రతికితే ఆనందం ఉందిగానీ ఇటువంటి జీవితంలో సుఖం, శాంతి ఎక్కడున్నాయి మోహన్? నువ్వు మొగవాడివి ... నన్ను మర్చిపోయి ఏ బాధాలేకుండా కాలం వెళ్ళబుచ్చగలవేమోగానీ, నిన్ను తల్చుకోని క్షణం లేదు నాకు. నీ దర్శనంకోసం తపించని రోజులేదు నాకు. జీవచ్ఛవంలా బ్రతుకీడుస్తున్నాను. నీ సాహచర్యం తప్ప మరేడి చైతన్యాన్నివ్వదు నాకు. అదే నాక్కావల్సింది మోహన్... అంతే...'

'ఏమిటాలోచిస్తున్నావు లోకా!' శాంతమ్మ గొంతువిని పక్కకి తిరిగి చూసింది లోక.

'ఏం లేదమ్మా' కళ్ళల్లో కదిలే నీరు ఆవిడ కంటపడకుండా చటుక్కున తల దించుకుంది.

లోక ఒళ్ళోంచి పాపనందుకుందావిడ: 'పండంటి బిడ్డని చూసుకునే అదృష్టం ఎప్పుడో ఆ తండ్రికి.'

'అమ్మా! నీ దయే లేకపోతే నేనీపాటికే స్థితిలో ఉండేదాన్నో!'

'అలా ఎందుకనుకుంటావు! నా గొప్పేముంది? అంతా ఆ భగవంతుడి దయ. పాపని నిద్రబుచ్చి రా, భోజనం చేద్దాం' అంటూ లేచి వంటింట్లో కెళ్ళిందావిడ. మరికొంచెం సేపట్లోనే పాప నిద్రపోయింది. చాపమీద పడుకోపెట్టి, వీధి తలుపు గడియ వేసేందుకు వెళ్ళింది లోక. అప్పుడే వచ్చిన పోస్టుమాన్ ఒక కార్డు చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు. 'ఉత్తరం వచ్చిందంటూ' శాంతమ్మ కిచ్చిందా కార్డు. ఆత్రంగా అందుకుని చదివిన ఆవిడ 'అబ్బాయికా ఊర్నించి బదిలీ అయిపోయిందిట. ఇక్కడికి బాగా దూరం అయిపోయిందిట. అందుకని త్వరలోనే వొచ్చి నన్ను కూడా తనతోపాటూ తీసికెళ్ళిపోతాడుట' అంటూ కొడుకు రాసిన విషయం చెప్పింది. లోక గుండెల్లో రాయి పడింది. తనకీ అండకూడా లేకుండా చెయ్యాలని, విధి తన నెడిపిస్తోందనిపించింది. కళ్ళల్లో తిరిగే నీళ్ళతో కదలిక లేకుండా ఉండిపోయింది. లోక భుజమ్మీద చెయ్యేసి దగ్గరికి తీసుకుంది శాంతమ్మ. 'బాధపడుతున్నావా? నీకెంత బాధగా ఉందో నాకూ అంత బాధగా ఉంది. కానీ ... ఏం చేస్తాం? ధైర్యంగా పరిస్థితులెదుర్కొంటూ పోయేందుకు తగిన శక్తి ఆ భగవంతుడి నిమ్మని వేడుకోటంకంటే చేయగలిగేదేముంది మన చేతిలో. దిగులుపడకు. నన్ను మించిన ఆశ్రయం దొరకచ్చు నీకు.'

'అమ్మా' అంటూ ఆవిడ గుండెల్లో తల దాచుకుంది లోక అప్పుడే విడిపోతున్నట్టు.

(ఇంకా వుంది)

మేషం:— మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం ఆఖరులో ఆందోళన కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేతాయి. పోటీ వారిలో గౌరవం బాగుంటుంది.

వృషభం— వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఎవరితోను వాదప్రతివాదాలు తగవు. వారంఆఖరులో మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

మిధునం:— మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్ బాగుంటాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి.

స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

కర్కాటకం —వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలించగలవు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. భవిష్యత్తులో మీకు లభించే వ్యవహారాల్లో అభివృద్ధిని సాధించగలరు.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. విలాస వస్తువులు కొంటారు.

సింహం:—వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్నివ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య:— అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వారఫలం

6-7-1973 శుక్రవారం మొదలు 12-7-1973 గురువారం వరకు

తుల:— మీ కార్యక్రమాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. మీ ప్రయత్నాలు ఫలించగలవు. మీకు మున్ముందు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం —వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

ధనుస్సు:—మీ ప్రయత్నాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో అనవసరమైన శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. ఉద్యోగ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మకరం —రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మున్ముందు మీకు లాభించగల వ్యవహారాల్లో చొరవ చూపించవలసిన సమయం.

స్త్రీలకు— విలాస వస్తువులు కొంటారు. బంధువులకు సహాయం చేస్తారు.


కుంభం:—సహాయం చేస్తామన్న వారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో శ్రమ కలుగుతుంది. వారంమధ్యలో వృత్తిలోఅనుకూల వార్తలను వింటారు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అన్నివ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది.


స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలోచనలు చేస్తారు.

మీనం:— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వారం మధ్యలో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

—మహేష్





ఎస్. ఎస్. ప్రసూన

జరిగిన కథ

రమణమూర్తి, శేఖర్ బాల్య స్నేహితులు. రమణమూర్తి ఒక కంపెనీలో పని చేస్తున్నాడు. శేఖర్ స్టేట్స్‌కి వెళ్ళి భార్య సుమతితో సహా ఇండియాకు వచ్చి రమణమూర్తిని చూడ్డానికి వచ్చాడు. రమణమూర్తి భార్య ఇందిర, సుమతి ఇద్దరూ పాత స్నేహితులు. శేఖర్‌కి పేకాటపిచ్చి. రమణమూర్తికి అలవాటు చేశాడు. శేఖర్ రిజైన్‌చేసి హైదరాబాదు మారడానికి ప్రయత్నాలు చేశాడు. రాహుగారు పోవడంతో ఆవూరు బయల్దేరింది ఇందిర పిల్లలతో. తండ్రి రమణ పేరుతో విల్ వ్రాసి రాయడం చాలమందికి కష్టం కలిగించింది మిగిలిన వ్యవహారాలని లాయర్‌గారికి అప్పగించి పిల్లల్ని తీసుకుని తిరిగి వచ్చాడు రమణ. శేఖర్, సుమతి వెళ్ళిపోయాక ఇందిర అదోలా అయిపోయింది.

8

సాయంత్రం ఆరుగంటల వేళ.

పలహారం చేస్తుంటే ఎత్తుకుని బాల్కనీలో తిరుగుతున్న ఇందిర యధాలాపంగా రోడ్డువైపు చూసింది. రోడ్డు చివరి మలుపులో స్కూటర్ మీద ఎవరో జంట—రోడ్డు మలుపులో ఆగింది. వెనక కూర్చున్న అమ్మాయి దిగి చేయి వూపి టాటా చెప్పి తల వొంచుకుని వడివడిగా వెళ్తోంది. స్కూటరు ముందుకు సాగిపోయింది. అప్పుడప్పుడే అలముకుంటున్న సంజ చీకట్లలో అమ్మాయి ఇందిరకు సరిగ్గా కనుపించ లేదు. ఎర్రని చీరె పైటకొంగు, బార్డైన జడ మాత్రం లీలగా కనుపించాయి—ఎవరోలే అనుకుని ఇందిరా అంత వివరంగా చూడ లేదు. క్లాస్మేసట్లో శిరి రొంతు విన రావటంలు,

"ఇవాళ మరీ లేటయిందే మమ్మా" అంటూ ఇందిర క్రిందికి వచ్చింది. శిరిని చూడగానే, ఎర్రచీర—బారు జడ అమ్మాయి గుర్తుకు వచ్చి—లీలగా ఏదో భావం మనస్సున కదిలి—అంతలోనే తన వూహకు తానే నొచ్చుకుని మనస్సు సరుదుకున్నది. అయినా అంతరంగంలో అనుమానం పురుగులాగా తొలుస్తూనే వున్నది.

ఈ మధ్య శిరి తరుచుగా ఆలస్యంగా కాలేజీ నుండి వస్తున్నది. ఏదో చిన్నతనం—స్నేహితుల కబుర్లలో పడి ఆలస్యమవుతూందేమోనని తనూ అంతగా పట్టించుకోటం లేదు. అయినా తను కాస్త శ్రద్ధ తీసుకోటం మంచిది. అనుకుంటూనే — అప్పటికి మాత్రం శిరిని ఏమీ అడగలేదు. మళ్ళీ రెండురోజుల తరువాత — అదే స్కూటరు రోడ్డు మలుపులో ఆగటం—అమ్మాయి దిగి ముందుకు రావటం చూసింది ఇందిర. ఆమె అనుమానం పూర్తిగా తీరింది. నిస్సందేహంగా ఆ అమ్మాయి శిరే—క్షణం ఆమె బుర్ర పని చేయలేదు. కోపం—బాధ — మనస్సున ఉబుస్సున పొంగేయి. అయినా బలవంతాన నిగ్రహించుకున్నది. శిరిని చూస్తే జాలి వేసింది. అమాయకంగా పాలుగారే ఆ మోము చూస్తే ఏమీ అడగబుద్ధి కాలేదు. ఆమెని సూటిగా అడగటం కన్న — మణిని అడిగి తెల్సుకోటం మంచిది. ఇలాంటి వాటిల్లో తొందర పనికిరాదు. కాస్త ఓర్మి కావాలి. తమాయించుకున్నది ఇందిర.

వారం రోజుల తరువాత ఇందిరకు అవకాశం కల్పి వచ్చింది. ఆనాళ సెకండు శనివారం, శిరికి శెలవు, ఇంట్లోనే వున్నది. మధ్యాహ్నం మూడు గంటవేళ వాకిట్లో ఎవరో పిల్చినట్లయి, సోఫాలో పడుండి వీక్లీ చదువుతున్న ఇందిర తలెత్తి చూసింది. 'ఎవరమ్మా' అని అడిగిన ఇందిరకు,

'మణి రమ్మని కబురు చేసింది వదినా' అని ఆగకుండానే జవాబు చెప్పి గదిలోకి పరిగెత్తి గుప్పెట్లో దాచుకున్న చీటి విప్పి చూసుకునేసరికి బుగ్గలు పొంగి ఎరుపెక్కేయి.

డియర్ రాణీ,

పని మీద వూరు వెళ్ళి నాలుగురోజులు నిన్ను చూడకపోతే కొన్ని యుగాలు గడిచినట్లయాయి. ఎప్పుడెప్పుడు వచ్చి నిముందు వాలుదామా అని మనస్సు నిలవనీయ లేదు. అందుకే పది రోజులుండాలని వెళ్ళినవాడిని నాలుగురోజులకే పరిగెత్తుకు వచ్చాను. నిజం రాణీ! నిన్ను చూడక ఒక్కరోజైనా నిలవలేని నా పిచ్చితనానికి నవ్వుకోకు! ఇవాళ పదిగంటల మెయిల్లో వచ్చాను. నీ శెలవు సమక్షంలో—సాయంత్రం ఆరు గంటలకు పానగల్ పార్కులో వెయిట్ చేస్తుంటాను. తప్పక వస్తావుకదూ! రమ్మని వేడుకోలుతో—నీ రాజా.

ఆ చీటి ఒకటికి పదిసార్లు చదువుకున్నది. 'రాణి' అని ఎంత మురిపెంగా పిలుస్తాడు—తనని ఎవరూ అలా పిలువరు—శిరీ అనే అందరూ పిలుస్తారు. తేనెలూరే అతడి పెదాల్లోంచి వెలువడే ఆ తీయని పిలుపే తనని అతడికి దగ్గిర చేసిందేమో. మధురోహలు మనస్సున ముప్పిరిగొనగా—అరమోడ్పు కనులతో అపురూపంగా ఆ చీటి పెదాల కాన్చుకుని. మళ్ళీ మళ్ళీ

పోయేకుని ఓ బజార్ సాయగాలో దొరికిది

గంట తరువాత, 'వదినా మణి ఇంటికి వెళ్ళుతున్నాను. కొన్ని అలస్యమైనా ఖంగారు పడకేం' అని వదినగారికి చెప్పి—హేండ్ బాగ్ వూపుకుంటూ గాలిలో తేలిపోతున్నట్లుగా హుషారుగా వీధిలోకి పడిన శిరిని చూసి,

'పాపం! ఇంత గుమ్మగా అలకరించుకుని మణి కోసమే వెళ్తున్నావా చిట్టితల్లీ!' అని నవ్వుకున్నది ఇందిర.

సాయంత్రం వంటపనిలో వున్న ఇందిర-'వదినా! శిరి లేదూ? కనపడదేం? అంటూ వచ్చిన మణిని చూసి. తన వూహ నిజమే అయినందుకు మనస్సు బాధ పడింది. తన మనోగతం పైకి వ్యక్తం కాకుండా తెచ్చిపెట్టుకున్న నవ్వుతో ఆ అమ్మాయిని పలకరించి,

'పాపతో కబుర్లు చెప్తూ కూచో, పది నిమిషాల్లో ఈ కాస్త పని ముగించుకునివస్తాను' అని అబగబా చేతిలో పని పూర్తి చేసి మణి దగ్గరకు వచ్చి,

'రా మణీ పైకి వెళ్దాము' అంటూ మేడవేపు దారితీసింది. మణికి ఏమీ అర్థం కాలేదు. తెల్లబోయి చూస్తూ ఇందిరను అనుసరించింది.

బాల్కనీలోకి రెండు పేము కుర్చీలు లాగి, 'కూచో మణీ, నీతో కొంచెం మాట్లాడాలి' అంటూ తానూ కూర్చున్నది ఇందిర.

'ఏమిటి వదినా ఇవాళ క్రొత్తగా మాట్లాడుతున్నావు. నాతో మాట్లాడాల్సిన అంత ముఖ్యమైన విషయం ఏమిటి వున్నది ? ఇంతకీ శిరి ఎక్కడికి వెళ్ళింది' అని వింతగా అడుగుతున్న మణితో—

'అదే చెప్తాగా! నీ స్నేహితురాలి మీద నీకు ఏ మాత్రం అభిమానం వున్నా—నేను అడిగినవాటికి సూటిగా జవాబులు చెప్పాలి ఏమీ దాచకూడదు ఏం ?' అన్నది ఇందిర మణి మొహంలోకి సూటిగా చూస్తూ.

'అదేమిటి వదినా, శిరిని గురించి అంత కొత్త సంగతులు ఏమి వున్నాయి, పైగా నేను దాచటమేమిటి ?' ఖంగారుగా అన్నది.

'సరే, ఉపోద్ఘాతం ఎందుకు గాని, శిరి నీకోసమే మీ ఇంటికని నాలుగు గంటలకే వెళ్ళింది.'

మణి ఆశ్చర్యంగా కళ్లెత్తి 'నాకోసమా?



నువ్వు పొరపాటుగా వినలేదు గదా! ఈ మధ్యలో శిరికి సుందరి అనే అమ్మాయితో కొత్తగా పరిచయం అయింది. ఈ దగ్గరలోనే ఆ అమ్మాయి ఇల్లు కూడాను. ఒకవేళ తను అక్కడికిగాని వెళ్ళిందేమో.'

'సుందరో — సుందరుడో ఎవరైనా కావచ్చునులే! శిరికి బాయ్‌ఫ్రెండ్సు ఎవరన్నా వున్నారా ?'

'కో—ఎడ్యుకేషన్ అయినప్పుడు ఆ మాత్రం పరిచయస్తులు వుండకపోతారా ?'

'ఆ సంగతి నాకూ తెలుసు. కానీ— మామూలు పరిచయాలు అయితే ఫరవా లేదు. అంతకన్నా దగ్గిరైతేనే మీకూ— మాకూ చిక్కు. నీకు తెల్సినంతవరకు అలాటివాళ్ళు ఎవరన్నా వున్నారా ?'

ఇందిర అలా అడుగుతూంటే ఏమన లేక మౌనం వహించిందా పిల్ల.

'చెప్పు మణీ! శిరి నీకు స్నేహితురాలే కావచ్చు— తనకు నేను శ్రేయోభిలాషినేకదా! మరి నేను తెల్సుకోవద్దా ! నువ్వు శిరి క్షేమాన్ని ఏ మాత్రం కోరినా నీకు తెల్సినంతవరకూ దాచకుండా చెప్పు మణీ' బతిమాలే ధోరణిలో ఇందిర అడుగుతూంటే ఇంక మణికి చెప్పక తప్పలేదు. శిరి తన మీద కోపగించుకుంటుందేమోనని జంకుతూనే తనకు తెలిసినంతవరకు చెప్పసాగింది మణి.

'కాలేజీ యూనియన్ ఎన్నికలప్పుడు రాజారావనే బి.కాం. స్టూడెంటుతో మాకు పరిచయం అయింది. సెక్రటరీ తరఫున అతడు, ఇటు లేడీస్ తరుఫున శిరి ప్రచారం సాగించారు. అలా అయిన మా పరిచయం విరువవ్వుల దగ్గిర ఆగిపోతే—శిరి కాస్త ముందుకు వెళ్ళింది. ఖాళీ అవర్సులో చెట్ల క్రింద చేరి కబుర్లు—క్లాసులు ఎగ్గొట్టి మాటినీ సినిమాలకు వెళ్ళటందాకా పెరిగింది వారి పరిచయం. ఒకటి రెండుసార్లు నేను 'జాగ్రత్త సుమా' అని హెచ్చరించాను.

'ఎక్కడో వాయనమ్మలాగా వూహిస్తున్నావే! పిచ్చిగా వాగమాకు. నువ్వు అనుకున్నలాటి పరిచయం ఏమీ కాదు. కల్సి చదువుకునేటప్పుడు—కల్సి తిరిగితే తప్పేమీ లేదు. ఇలాటి సిల్లీ వూహాలే మనల్ని ఎదగనీయటం లేదు. ఫ్రీగా ఆలోచించగలిగినప్పుడే మనస్సులు వికసిస్తాయి' అని ఏమేమో అని విసుక్కున్నది. శిరి అంత ఆత్మ ధైర్యంతో వున్నప్పుడు నేనెందుకు ఆటంకపరచాలి, అని నేనూ మళ్ళీ కల్పించుకోలేదు. అంతే నాకు తెల్సింది.' మణి చెప్పటం ఆపింది.

'నిజమే కలిసి చదువుకునేటప్పుడు ఆ మాత్రం పరిచయాలు వుంటాయి కల్సి కబుర్లు చెప్పుకోనూవచ్చు. తిరగనూవచ్చు, కానీ స్కూటర్లమీద బాహాటంగా తిరగటం చూసేవాళ్ళకు బావుండదు— మర్యాదాకాదు.' అని తను ఆవాళ శిరి స్కూటరు మీద రావటం తను చూసిన సంగతి చెప్పి—వరే నువ్వు చెప్పినట్టుగా కాకుండా—నేనే అడిగినట్లు అడిగి విషయం తెలుసుకుంటాను. శిరి నిన్నేమన్నా అంటుందని భయపడకు' అన్నది మణితో ఇందిర.

'ఇంక నేను వెళ్తాను, చీకటి పడింది కూడాను' లేచింది మణి.

మణి వెళ్ళాక అరగంటకు శిరి వచ్చింది

'ఆడపిల్లలు చీకటిపడ్డాక ఇంతసేపు బైట తిరగకూడదమ్మా' మెత్తగా అన్నది ఇందిర.

'బైట ఎక్కడ ? మణి ఇంట్లోనేగా' తలెత్తి ధీమాగా అన్నది శిరి.

ఆపిల్ల అంత ధైర్యంగా దబాయిస్తుంటే

రాగి అడ

కావలసినవి కొలతలు (ముగ్గురికి)

రాగిపిండి	100	గ్రా.
శనగపప్పు	50	గ్రా.
కందిపప్పు	50	గ్రా.
పెసరపప్పు	50	గ్రా.
పచ్చి మిరపకాయలు	5	గ్రా.
అల్లం	2	గ్రా.
మజ్జిగ	20	మి. లీ.
ఉప్పు	10	గ్రా.
నూనె	50	మి. లి.
మినపప్పు	50	గ్రా.

అన్ని పప్పులూ రాత్రంతా నానబెట్టి అంత మెత్తగా కాకుండా రుబ్బాలి. ఇందులో రాగిపిండి, మజ్జిగ, మిరపకాయలు, అల్లం, ఉప్పు కలపాలి. దోసె పోయడానికి వీలున్నంత పల్చగా అయ్యేట్టు నీళ్ళు పోసి కలపాలి. అట్టు లాగే పెనంమీద పోయాలి.

—కూ. శా.

ఇందిరకు కోపం వచ్చిందా

'మణి దగ్గిరా' శిరి కళ్ళల్లోకి గుచ్చి చూస్తూ అన్నది ఇందిర.

ఇందిర మాటలోని కరుకుతనానికి శిరి బిత్తరపోయింది. వదినగారు ఎప్పుడూ తన నిలా నిలదీసి అడగలేదు. ఇవాళ ఏమిటి చెప్మా అన్న భయంవేసింది.

జవాబేమీ చెప్పకుండా తల దించుకుని తన గదిలోకి వెళ్ళింది.

ఇందిరఏమనుకున్నదో గొంతు మృదువుగా మార్చి—'కాళ్ళు కడుక్కొని త్వరగా రా, మీ కందరికీ ఒకసారే అన్నాలు పెట్టేస్తాను' అన్నది.

రోజూ పిల్లలతో అల్లరిచేస్తూ — కబుర్లుచెప్తూ అరంటసేపు కంచంముందు కూచునే శిరి— ఆవాళ మౌనంగా గబగబా తినేసి లేచిపోయింది

రమణ ఆఫీసునుండి వచ్చాక. భోజనాలు అయి వంటిల్లు సర్ది— పిల్లలకు పక్కలు వేసి— పాపను నిద్రపుచ్చేసరికి పదిగంటలయింది శిరి ఏమిచేస్తున్నదోనని ఆమె గదిలోకి తొంగిచూసింది ఇందిర. మంచం మీద పడుకుని వనలేదో అతి దీక్షగా చదువుతోంది శిరి. వదిన్నిచూసి గబుక్కున పుస్తకం దిండుకింద దాచేసి లేచి కూచున్నది. ఇందిరవచ్చి ఆమె పక్కనే కూచుని,

'సాయంత్రం మణి వచ్చింది నీకోసం' అన్నది పరిశీలనగా ఆమె ముఖంలోకి చూస్తూ.

శిరి అదిరిపడింది. మొహం పాలిపోయింది. వదినవైపు చూడలేక తల దించుకున్నది.

'ఎవరతను?' వీలైనంత మృదువుగా అడిగింది ఇందిర.

'ఎవరూ' తలవంచుకునే అన్నది శిరి.

'ఇంకా దబాయించాలని చూడకు. నేను చూశాను. నువ్వు ఎవరో అబ్బాయితో స్కూటరుమీదవచ్చి రోడ్డు మలుపులో దిగి రావటం' ఇప్పుడేమంటావు అన్నట్టు కళ్ళల్లో గుచ్చి చూసింది.

ఇందిర చూపుల్ని తప్పించుకుంటూ — ఇంక దాచి లాభం లేదనుకున్నదో ఏమో !

'రాజా రావని, మా కాలేజీ స్టూడెంటే కొద్దిగా పరిచయం' మెల్లగా నసిగింది.

'స్కూటర్లమీద షికార్లు కొట్టడం కొద్ది పరిచయమేనా ?' గద్దించి అడిగిన ఇందిరకు శిరి జవాబు చెప్పలేదు.

'ఏం మాట్లాడవు? ఇవాళ వెళ్ళింది కూడా అతనిదగ్గిరకే కదూ!'

కాదని చెప్పలేక, అవుననే ధైర్యమూ లేక భయంతో గుండె శరవేగంతో కొట్టుకుంటూంటే — కళ్ళల్లో నీళ్ళు తిరిగి చెంపలమీదకు జారాయి.

ఇందిర గబుక్కున శిరిచేయి తన చేతిలోకి తీసుకుని,

'చూడమ్మా శిరీ, నేను నీకు అమ్మలాటిదాన్ని— నేను కాక నీ మంచి చెడులు చూసేవాళ్ళెవరు చెప్పు? నీకా చిన్నతనం, లోకమంతా ఇంద్రధనుస్సులాగా కనిపించి— మురిపించే వయస్సు— మంచి- చెడులు తెల్సుకోలేని అమాయకత్వంలో — పెడమార్గాల్లో అడుగిడితే— సరిదిద్దే బాధ్యత పెద్దవాళ్లది కాదటమ్మా, ఇలాటి వాటిల్లో జాప్యం అసలు కూడదు. దాచటం మరీ ప్రమాదం— చెప్పమ్మా శిరీ— ఎవరతను? మీ స్నేహం ఏలాటిది?'ఇందిర అనునయంగా బ్రతిమాలే ధోరణిలో అడుగుతూంటే — ఇక శిరికి చెప్పక తప్పలేదు.

'మొదటమొదట — అందరితోలాగానే అతడితోనూ స్నేహంగా వుండేదాన్ని— క్రమంగా సన్నిహితులమైనాము. రోజూ కల్సుకుంటేగాని తోచేది కాదు. అతడూ అంతే— నీకు చెప్పాలని చాలాసార్లు అనుకున్నాను. కాని చెప్పలేకపోయాను! అలా చెప్తూ శిరి కొంతసేపు ఆగి మరి కాస్త ధైర్యాన్ని పుంజుకుని—

'అయినా నేను తప్పు చేస్తున్నానని ఎప్పుడూ అనుకోలేదు. రోజులు మారిపోతున్నాయిగా వదినా! వ్యక్తులైన యువతీ- యువయువకులు తమ అభిరుచులకు అనుకూలమైన జీవిత భాగస్వాముల్ని తామే ఎన్నుకోటంలో తప్పు లేదనుకుంటాను. అసలదే పిల్లలకు పెద్దలకూ సుఖం కూడను.'

అంత ధైర్యంగా అంటున్న శిరిని ఆశ్చర్యంగా చూసి ఫక్కున నవ్వింది ఇందిర— 'సరే నీ అభిప్రాయాలతో నేనూ ఏకీభవిస్తాను. కానీ, మంచి— చెడుల్ని బేరీజు వేసుకునే వయస్సు నీకున్నదా? రాబోయే కష్టనిష్టూరాల్ని ఎదుర్కొనే గుండె నిబ్బరం వున్నదా? పెద్దవాళ్ళ సహకారం— అండదండలు లేకుండా బ్రతకగలమనే ధైర్యం వున్నదా! చెప్పు శిరీ—నీవు ఇంకా మైనరువే. అంత లోతుగా జీవితాన్ని గూర్చి ఆలోచించ గలిగే పాటి నీ వయస్సు ఎదగలేదు. అంతటి ఆత్మ ధైర్యమే నీకుంటే కాదని మేమూ అనము —అయినప్పటికీన్నీ—మాకు తెలియ చేసే బాధ్యత నీకున్నది; కాదనకు, ఇంతవరకు నిన్ను పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు చెప్పించిన వారు నీ పెళ్లి విషయంలో కల్పించుకో రాదనటం భావ్యంకాదు. అవునా శిరీ!'

'నీవు చెప్పింది నిజమే వదినా— కానీ నేను అంతదూరం ఆలోచించలేదు. ఆ టైము వచ్చినప్పుడు తప్పక చెప్పేదాన్నేను. నీవు నన్ను అపార్థం చేసుకోవద్దు వదినా'

'ఇంకా ప్రేమించుకోటం దగ్గిరే వున్నారంటావా? ఇంకా పెళ్ళి దాకా రాలేదన్న మాట. పోనీ—పెళ్లి చేసుకుంటానన్నాడా? అదీ లేదా?' ఇందిర వేళాకోళంగా అన్న దానికి శిరి జవాబేమీ చెప్పకుండా తల వొంచుకున్నది.

'అసలు అతడి కులం ఏమిటి? ఏ వూరు వారిది' ఇందిరే తిరిగి అన్నది.

'ఏమో నేను అడగలేదు' బెదురుగా వదిన కళ్ళల్లో చూసింది. ఇందిర గట్టిగా నవ్వింది.

'భలే బాగా వున్నది, కులము గోత్రము తెలీక, వూరూ పేరు అడక్కుండానే మనస్సు ఇచ్చావా పిచ్చిపిల్లా! అందుకే ప్రేమ గుడ్డిది అంటారు. ఆ గుడ్డితనంలో దారి తప్పి ముళ్ళకంపల్లో కాలిడకుండా పర్యవేక్షించి సరిదిద్దే బాధ్యత పెద్దవారిదే. అది పిల్లలు తెల్సుకోలేక— పెద్దరికం చలాయించి—పిల్లల కోరికల్ని అణగతొక్కుతున్నారని భ్రమపడి పెద్దవాళ్లపట్ల కక్షలు పెంచుకుంటారు'


శిరి భయంగా ఆమె మొహంలోకి చూసింది.

'అలా భయపడ్తావేం నీకు ఇష్టం లేని వాడిని తెచ్చి కట్టబెడ్తామని ఎప్పుడు అనుకోవద్దు — నీకోరిక తీర్చటమే మాకు సంతోషం — కానీ మనకెంతవరకు అనుకూలమో చూడవద్దా! ఒకసారి అతణ్ణి మన ఇంటికి తీసుకురా—మిగతా వివరాలు మేం తెల్సుకుంటాం—సరేనా'

'అల్లాగే వదినా—అడిగి చూస్తాను'

'నేను ఏమో అన్నానని బాధపడకు శిరీ—మేము ఏమి చేసినా నీ శ్రేయస్సు కోసమేనని మర్చిపోవద్దు. నీవు బాగా ఆలోచించి నిర్ణయం చేసుకు అతణ్ణి మన ఇంటికి తీసుకురా' అని మరోసారి నవ్వు చెప్పి—వెన్నుమీద ధైర్యాన్ని ఇమ్ముతున్నట్టు తట్టి వెళ్లింది ఇందిర.

* * *



కార్తీక మాసం తెల తెల్లవారు రోజులు. సూర్యోదయం తొమ్మిది గంటలయినా — ఇంకా చలి వణికిస్తోంది.

ఆవాళ ఆదివారం ... బి. కాం. బి. ఎస్.సి ఫైనల్ స్టూడెంట్సు అంతా వనభోజనాల ప్రోగ్రామ్సు వేశారు. విద్యార్థులు—విద్యార్థినులు కాక వలుగురైదుగురు లెక్చరర్సు కూడా వారి ఫ్యామిలీస్‌తో సహా వచ్చారు. ఇంగ్లీషు లెక్చరర్ శ్రీధరం గారి బావమరది రాజయ్యగారికి పెద్ద మామిడితోట వున్నది. ఆ తోటలో వున్న చిన్న డాబాలోనే వారి నివాసం కూడాను. ఆ తోటలోనే భోజనాలకు ఏర్పాట్లు జరిగేయి.

తోటంతా శుభ్రపర్చి ఒక పక్కగా తవ్విన గాడిపొయ్యి మీద ఇద్దరు వంట బ్రాహ్మలు చక చక వంటలు చేస్తున్నారు. అప్పటికే తయారయిన కాఫీ — ఉప్మాలు పొగలుచిమ్ముతూ కమ్మని వాసనలు వెదజల్లుతూ ఆహ్వానిస్తున్నాయి.

రక రకాలుగా అలంకృతులైన అమ్మాయిలు—అబ్బాయిలు బిల బిల్లాడుతూ వచ్చి ఉప్మా, కాఫీలమీద తమ ప్రతాపం చూపసాగేరు.

అప్పటివరకూ నిశ్శబ్దం— గాంభీర్యం నిబిడీకృతమైన ఆ ప్రదేశమంతా—అబ్బాయిల గల గల కబుర్లతోను — అమ్మాయిల కిలకిల్లోను — ఒక్కసారి చైతన్యవంతమైనది. కాఫీల అధ్యాయం ముగిసేక— అందరూ లేచి జట్లు జట్లుగా విడిపోయి కబుర్లు చెప్పుకుంటూ చెట్ల క్రింద తిరగసాగేరు.

చరితార్థులు

నేలంతా కొండమల్లి తీగలు అల్లుకుని —మామిడిచెట్ల కొమ్మలగుండా జాలువారే సూర్యకిరణాలు—ఆ మల్లి తీగల మధ్య పారాడుతూ—బంగారు జరీ డోర్యాలు గల పచ్చ పట్టు తివాచి పరిచినట్లుగా అందగించింది. రాత్రి కురిసిన మంచుబిందువులు ఆకుల చివర నిలచి తివాచీమీద అక్కడక్కడా మంచి ముత్యాలు పొదిగినట్లుగా మిల మిల మెరుస్తూ, రమణీయము శోభస్కరము అయిన ఆ పరిసరాలు—చూపరుల్ని ఆనంద రసాబ్ధిలో ముంచి—ముగ్ధుల్ని కావిస్తున్నాయి.

అబ్బాయిలో కల్సి తిరుగుతున్న రాజా— అమ్మాయిల మధ్య కబుర్లు చెప్తున్న రాణి —వాళ్ళుండి విల్లా చీలిపోయారో ఇద్దరూ ఒక మూలగావున్న గున్నమామిడి చెట్టు క్రిందికి చేరారు.

'రాణీ—ఈ తోటా — ఈ పరిసరాలు ఎంతో బావున్నాయి కదూ! అందమైన ఈ ప్రకృతి మధ్య—ఆకుపచ్చని చీరెలో అందంగా అలంకృతవైన నీవు సాక్షాత్తూ వనలక్ష్మిలాగా వున్నావు సుమా!' అతడి కంఠం మెత్తగా కణికింది.

ఆమె చెక్కిళ్ళు మంకెనపూవుల్లా పెదాలు మనోహరంగా విచ్చుకున్నాయి.

'మరి నీవో? వనరాజువా' పక్కున నవ్వింది.

'సరిగ్గా చెప్పావు. నీవు నాకు రాణి—నేను నీకు రాజా. మనిద్దరం ఈ వనసామ్రాజ్యాన్ని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలేద్దాము' అంటూ అమాంతం ఆమెని చేతుల్లోకి ఎత్తి కిందుగా వంగిన మామిడి కొమ్మమీద కూచోపెట్టి తానూ పక్కన కూచున్నాడు.

'అబ్బ! ఏమిటిది?' చిరుకోపంతో మూతి ముడిచింది. అలా ఆమెని చూస్తే అతడికి మరింత సరదా వేసింది.

'రాణీ జన్మంతా నీ సమక్షంలో ఇలా గడిచిపోవాలనే కోరుతున్నాను. ఐ—లవ్—యూ' చెవిలో గుస గుస లాడేడు.

ఆమె కళ్ళల్లో మెరుపులా అతడికి ఆమోదాన్ని తెలిపాయి. అతడు ఉత్సాహంగా కొమ్మ వూపుతూ

ఉయ్యాలా- జంపాలా
మమతా మల్లెలు విరిసి
విరుల డోలికలోనా
రాజా—రాణీ తూగే జంపాలా
రాగరంజితమైన ఉయ్యాలా—
వుయ్యాలా— జంపాలా.'

ఉత్సాహంగా అతను పాడసాగేడు.


ఆమె కిలకిలా నవ్వి చప్పట్లు చరిచి— 'అబ్బా అబ్బాయిగారికి కవిత్వం వచ్చేస్తోందే' అన్నది.

'అవును మరి, అందమైన అమ్మాయిల్ని చూస్తే— అందు నా ప్రేయసి సమక్షంలో చెప్పకుండానే కవిత్వం సెలయేరై జాలువారుతుంది.'

ఆమె ఏదో అనేలోపుగా, అక్కడికి వచ్చిన అబ్బాయిలు కొందరు వీళ్ళను చూసి. 'భలే — భలే గొప్ప పిక్చర్ సినిమా! టికెట్ లేకుండానే ఉచితంగా ప్రదర్శించబడుతోంది—అలసించినచో ఆశాభంగము పొందగలరు' అని గట్టిగా అరిచాడు. అందులో ఒకడు.

'ఒరే పాపం ప్రేమకులురా! గొడవ చేస్తే బెగిరిపోగలరు. ఆ పాపం మనకెందుకు' అన్నాడు మరొకడు.

వీళ్ళ మాటలకు — రాణి వులిక్కిపడి గభాల్న కొమ్మమీదినుండి దూకి— గబగబా



చెల్లి మధ్య నడిచి మాయమయింది.

'ఛీ...ఛీ— వుత్త రోగ్స్‌రా మీరంతానూ. బొత్తిగా మేనర్సులేదు' తానూ కొమ్మదిగి విసుక్కున్నాడు రాజా.

'అమ్మాయిల్తో సరాగాలు ఆడటమే మేనర్సు అయితే, ఆ మంచి సుగుణం మాకు లేదురా — అదేదో మాకూ కాస్త నేర్పి పుణ్యం కట్టుకోరా బాబూ' అన్నాడా గుంపులో ఒకడు ముందుకువచ్చి—

'అవునోయ్ అది గొప్ప సుగుణమే — నేర్చుకుంటే వచ్చేది కాదోరేయ్— అయినా పిచ్చి సన్నాసుల్లారా — నాలుగేళ్ల కాలేజీ జీవితంలోనూ ఒక్క అమ్మాయి మనస్సునైనా ఆకర్షించలేని మీ మగజన్మ లెందుకురా తగులడను. సిగ్గు—సిగ్గు.'

'ఒరే— అంతమాటనకురా— బాబ్బాబూ ఆ కిటుకేదో మాకూ ఉపదేశించి మా జన్మలు తరింపేట్లు చేయరా తండ్రీ.'

'అదీ—అల్లా దారికి రండి. అవధరింపుడు శిష్యపరమాణువుల్లారా! అప్పుడు శౌనకాది మహామునులు ఏమన్నారంటే?...ఏదీ గోల్డ్‌ఫ్లేక్‌వుంటే అందుకోరా చంద్రిగా.'

'సారీ లేవురా'

'పోనీ బర్కిలీ అయినా [illegible]'

'నీమీద ఒట్టు.'

'ఏడవలేక పోయావు!'

'ఏందుకురా ఇవన్నీ.'

'ఏందుకేమిటి? ప్రేమాగ్ని రగుల్కొనేందుకు సమిధలురా నాన్నా ... పోనీ దగ్గర్లో డ్రింక్స్ ఏమన్నా దొరుకుతాయేమో చూడు.'

'ఒరేయ్ పిచ్చివేషాలువేస్తే తన్నుగలం జాగ్రత్త— తిన్నగా చెప్పేడవరా ఫూల్.'

'ఇంత ముఖ్యమైన విషయాలు వుపదేశించే గురువునిలా అవమానిస్తే మీకు జన్మజన్మలకూ లవ్ అంటే తెలీకుండా పోతుంది.'

'ఒరే ఒరే అంత శాపం పెట్టకురా— వాడి మాటకేంగాని, నువ్వుకోరిన గురుకట్నం రేపు సమర్పించుకుంటాం గాని, ఇప్పటిమటుకు మమ్మల్ని క్షమించి చెప్పి పుణ్యం కట్టుకోరా' బ్రతిమాలే ధోరణిలో మరోడు అన్నాడు.

రాజ గొంతు సవరించుకొని పోజాగా అభయముద్ర దాల్చి నిలబడి ఏమో చెప్పబోయాడు. అంతలో పులిహార తాలింపు వాసన తోటంతా ఘుమాయించింది.

'అబ్బ ఏంత కమ్మటి వాసన్, నోరూరుతోందిరా' చంద్రం అన్నాడు.

'అవునురా— ఆ నల్లటి వంటాయన లేడూ, ఆవ పెట్టిన అరటికాయ కూడ భలే మజాగా చేస్తాడులే, ఆ ఒక్క కూరతోనే అర్ధశేరు బియ్యపన్నం లాగించేయొచ్చు!'

తన మాట వినకుండా వాళ్లలా తిండి రంధిలో పడటం రాజాకు చికాకు కలిగించింది.

'ఛీ, మీకెప్పుడూ తిండిగోలే — ఇంకా మరో సంగతి మీ మట్టి బుర్రలకేమి ఏక్కుతుంది' విసుక్కున్నాడు.

'అవునురా బాబూ! తిండి తరువాతనేగా ఏదైనా? కడుపులో కాలుతుంటే ప్రేమా—గీమా కల్లో కూడా తలవడు. పీడి ప్రేమాయణం తరువాత విందాం గాని పదండోయ్ కడుపులో ఎలుకలు గంతులేస్తున్నాయి' అంతా ముందుకు కదిలేరు.

'ఏడవండి మీ ఖర్మ' తనూ వాళ్ల వెనుకే నడిచాడు రాజా.

మౌనభోజనం



బులుసు వెంకటరమణయ్య - ధర్మపథం

మనకు మితముగా భోజనం చేయడం ఎంత ముఖ్యమో మౌనంగా భుజించడమూ అంత ముఖ్యమే. మౌనంగా భుజించడమంటే భోజనం చేసేటప్పుడు మాటలాడకుండా ఉండడమని అర్థం.

కొందరి నోరు ఊరికే ఉండలేదు. ఎప్పుడూ ఏదో ఒకటి వాగుతూనే ఉంటుంది. దానికి కట్టుబాటు ఉండదు. ఆ విధంగా ఉండడం ఉచితం కాదు. విశేషించి—భోజనం చేసే సమయంలో ఎంత మాత్రం ప్రక్కనున్నవారితో మాటలాడకూడదు.

ఇతరులతో మాటలాడుతూ భోజనం చేస్తే ఆ మాటల సందడిలో పడి పరధ్యానంగా ఉండడం వల్ల అక్కరలేని పదార్థాలను వడ్డింపించుకోవడం, కావలసిన పదార్థాలపట్ల ఉపేక్ష వహించడం జరుగుతుంది. అమితంగా భోజనం చెయ్యడమూ సంభవించవచ్చు.

ఆ సమయంలో ఇతరులతో సంభాషించినప్పుడు వాగ్వివాదం జరగడం, మనస్తాపాలు కలగడం కూడా సహజమే. అలాటి స్థితిలో భోజనం చెయ్యకుండా కొందరు లేచిపోవడమూ, తిన్నవారు సంతృప్తి లేకుండా ఉండడం జరుగుతుంది. ఇలాటి చిక్కులు సంభవించకుండా ఉండడానికే భోజనం చేసేటప్పుడు మౌనంగా ఉండాలనీ, మౌనభోజనం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందనీ మనవారు చెప్పవలసి వచ్చింది.

వారు చెప్పిన దిదీ—

'మౌనేన భుజమానాస్తు
స్వర్గ ప్రాప్తి న సంశయః
సంజల్పన్ భుంజతే యస్తు
తేనాన్న మశుచి ర్భవేత్.
పాపం స కేవలం భుంక్తే
తస్మాన్మౌనం సమాచరేత్,
ఉపవాససమం భోజ్యం
జ్ఞేయం మౌనేన......!'

'భోజనం చేసేటప్పుడు మౌనంగా ఉండేవారికి స్వర్గం లభిస్తుంది. సందేహం లేదు. మాటలాడుతూ భోజనం చేస్తే, భుజించే అన్నం అశుచి అవుతుంది. దాన్ని భుజిస్తే పాపం కూడా సంభవిస్తుంది. అందువల్ల భోజనం చేసే సమయంలో మాటలాడకూడదు.

మరొక విశేషం—భోజనం చెయ్యడం కంటె ఉపవాసం శ్రేష్ఠమనిగదా మనవారు చెప్తున్నారు! మౌనంగా భోజనం చేస్తే అది ఉపవాసంతో సమానమైనదని – దానివలె పుణ్యప్రదమైనదని తెలుసుకోవాలి' అని పయి శ్లోకాల అభిప్రాయం.

మౌనంగా భుజించడం ఐహికంగానూ, ఆముష్మికంగానూ కూడా ఉత్తమమైనది. ●

చరితార్థులు

అప్పటికే వంటలు తయారయినయ్యి. విశాలమైన మామిడిచెట్ల క్రింద అరిటాకులు పరిచి చకచకా వడ్డనలు చేస్తున్నారు.

ఎదురెదురుగా బారులు తీర్చి కూర్చున్న అబ్బాయిలు–అమ్మాయిలు పకపకలాడుతూ. కబుర్లు చెప్తూ భోజనాలు చేసే ఆ దృశ్యం బహుసరదాగా వుండింది. లెక్చెరర్లు కూడా తమ హోదాల్ని మరిచి కేరింతాలు కొడ్తూ పిల్లల్లో పిల్లలై ఆల్లరి చేస్తున్నారు.

జీడిపప్పు– కిస్‌మిస్ దట్టించిన సేమ్యా పాయసం, జాంగ్రీ–పులిహోరలతో ఫూటుగా తినిలేచారు అంతా.

చెట్ల క్రింద చాపల మీదపడి దొర్లుతూ కొందరు భుక్తాయాసం తీర్చుకుంటూంటే—మరి కొందరు కార్డ్సు పరిచి చతుర్ముఖ పారాయణం మొదలెట్టేరు. రాజా వాళ్ల బృందం అమ్మాయిలకు కాస్త దగ్గర్లో చేరి హస్కు మొదలెట్టేరు.

'ఒరే చంద్రం ఏదన్నా పాడరా' మధు అడిగేడు కాస్సేపు బ్రతిమాలించుకుని తన కీచు కంఠం ఎత్తేడు చంద్రం.

'పాటలైతే వచ్చుగాని—
పాడనైతే నేర్చుగాని
పాపిష్టి సిగ్గు నన్ను—
పాడనియ్యదు
వంటలైతే వచ్చుగాని—
వడ్డనైతే చేస్తుగాని
వల్లమాలిన వయసు
నన్ను వండనియ్యదూ.'

అంతా గొల్లున నవ్వేరు. 'ఈ నాయనమ్మ పాట ఎక్కడ నేర్చుకున్నావురా బాబూ— ఇంక వూరుకో — చాల అలసిపోయావు. 'ఒరే రాజా నీవు పాడరా' మళ్ళీ అడిగించుకోకుండా మొదలెట్టేడు రాజా.

'మూడ చక్కని చిన్నది
మేడ గదిలో వున్నది
ఏడు మల్లెల ఎత్తురా
వింతలేని నగలురా,
వంకలేని సొగసురా
వాలు కన్నుల చిన్నది.'

'ఛీ...ఛీ వీడికెప్పుడూ ఆడపిల్లల గోలే— బాబ్బాబూ నీకు పుణ్యం వుంటుంది ఇంక వూరుకో. అమ్మాయిలదగ్గర ఇలాటివి పాడితే నన్ను తరిగొట్టగలరు. ప్చ్... ఒక్కడికన్నా కాస్త సంగీతజ్ఞానం లేదు. సంగీత– సాహిత్యాలు ఎరగనివాడు దున్నపోతుతో సమానమంటారు.

మధు మాటకు రాజా పకాల్న నవ్వి. 'ఒరే నువ్వు మాలో ఒకడివేగా, నీ లెక్కలేమి వున్నది' అన్నాడు.

'అర్నెల్లు సావాసం చేస్తే వారు— వీరు అయారుట, నీ చెలిమి మహత్యంరా నాన్నలు' అన్నాడు మధు. వీరి మాటలు ఇలా సాగుతూనే వున్నాయి.

అప్పటికే పొద్దువాలి చిరు చీకట్లతో పాటు—చిరుచలికూడా మొదలైంది. 'ఇహ లేవండహో' అని ఒకరినొకరు హెచ్చరించుకుంటూ గబగబా సామాన్లు సర్ది రిక్షాల మీదవేసి- ఇళ్ళదారి పట్టేరు అంతా.

(ఇంకా వుంది)



గట్టు తెగింది

డి. కామేశ్వరి

రాత్రి తొమ్మిగంటలు! అంత పెద్ద పట్టణం అప్పుడే గాఢనిద్రలో మునిగి వట్టు కనుమూసినా గాఢాంధకారం! కమ్ము పొడచుకున్నా కానరాని చీకటి! మనుష్య సంచారం లేదు...కనుమూసినా నిశ్శబ్దం... రోజూ విడతెగని జనప్రవాహం కదలాడే రోడ్లు అన్నీ నిర్మానుష్యమై వున్నాయి. అంత పెద్దపట్టణమూ ఏ దేవతాగ్రహానికో గురిఅయి శాపగ్రస్తమయి శిలగా మారి పోయినట్టు నిశ్చలంగా నిలబడ్డ రోడ్లు మాత్రం కనిపిస్తున్నాయి... మనుష్యులందరిని మంత్రించి కదలకుండా చేసేసినట్టు అందరూ యిళ్లల్లో బిగుసుకుపోయారు. ఎవరో రాక్షసులు ఊరిమీదపడి దోచుకోడానికి వస్తే అంతా భయంతో యిళ్లల్లో దాంకున్నట్టుండిపోయారు ... ఆ రాక్షసు అడుగుల చప్పుళ్లలా గస్తీ తిరుగుతున్న పి. ఆర్. పి. బూట్ల టకటకలు ప్రజల గుండెలమీద సవారి చేస్తున్నట్టున్నాయి ... ఆ రాక్షసులు బరువుగా ఊపిరితీస్తున్నట్టు మధ్యమధ్య పి. ఆర్. పి జీపులు, వేన్లు రోడ్లమీద రొదచేసుకుంటూ పహారా కాస్తున్నాయి... యిళ్ల కిటికీలలోంచి కనబడే క్రొవ్వొత్తి హరికెన్‌లాంతర్ల గుడ్డి వెలుగూ లేకపోతే ఆ పట్టణం పూర్తిగా ఏ మారణాయుధానికో వేలమట్టమయిపోయిందనుకునే ఆస్కారం వుంది.

ప్రజలంతా యిళ్లల్లో తలుపులు బిగించుకుని, వున్నదేదో తిని, మరి చీకట్లో చేసేదేంలేక నిద్రపోవడానికి ప్రయత్నిస్తున్నారు కొందరు. ఆ అదృష్టానికి నోచుకోని కొందరు ఇంటికి రాని భర్త గురించో, కొడుకుల గురించో ఆదుర్దా పడుతూ ఎక్కడున్నారో, ఏమయ్యారో అనుకుంటూ ఇంట్లో వుండలేక, బయటికి వెళ్లలేక తచ్చాడుతూ ఆదుర్దాపడుతున్నారు... పడుకున్నవాళ్లకి నిద్రపట్టకుండా గుండెలమీద ధన్‌ధన్‌మని రిజర్వు పోలీసుల బూట్ల చప్పుడు అదరగొడ్తోంది.

ప్రజాజీవితం ఎక్కడికక్కడ స్తంభించిపోయిన ఆ కాళరాత్రి ... ఆ చీకట్లో ... పార్వతమ్మ అలా మంచంమీద మేకులా కూర్చుంది.

'ఎంత సేపలాకూర్చుంటావు...పడుకో..' పడుకో' అన్నారు సీతారామయ్యగారు మూడో సారి. ఆమె మాట్లాడలేదు. ఆమె కళ్లు కిటికీలోంచి చీకటిని చీల్చుకుని అంధకారంలోకి చూస్తున్నాయి.

'పడుకో పార్వతీ, ఎంతకని అలా కూర్చుంటావు... ఈ కర్ఫ్యూ వుండగా వాడిప్పుడింటికి ఎలా రాగలడు...'

'ఎక్కడున్నాడో, ఏం చేస్తున్నాడో ... ఏమయ్యాడో... ఎలా నిద్రపోనండి...తిండి తిన్నాడో లేదో. మధ్యాహ్నం రెండుగంటల కింట్లోంచి వెళ్లాడు ... ఏమయ్యాడో...' ఆవిడ గొంతు పట్టుకుంది.

'ఎక్కడో ఏ స్నేహితుడింట్లోనే వుండిపోయి వుంటాడు, నీవిలా బెంగపడి యిప్పుడు చెయ్యగలిగింది ఏముంది?...అయినా వాడికి బుద్ధిలేదు...కర్ఫ్యూ పెట్టాలని తెలిసి తిన్నగా యింటికి తగలడకుండా ఏం చేస్తున్నాడు...' కోపంగా అన్నారు సీతారామయ్య గారు. ఆయన మనసులోనూ కొడుకు పట్ల ఆదుర్దాగా వుండకుండా ఎలా వుంటుంది. ఆదుర్దాపడడం మినహా ఏం చెయ్యలేని నిస్సహాయతలో ఆయనకి కోపం వస్తోంది.

'వద్దురా నాయనా యింట్లోంచి వెళ్ళకురా అంటే విన్నాడా? ... వద్దురాబాబూ యీ గొడవలో తల దూర్చకురా అని నెత్తి కొట్టుకు చెప్పాను. నా మాట లక్ష్యం వుంచేనా! బజార్లో సాయంత్రం కాల్పులు జరిగాయట. ఇద్దరు కుర్రాళ్లు చచ్చిపోయారట, పదిమందికి దెబ్బలు తగిలాయట

[illegible]న్నారు... ఏడ గాంవు లో వున్నాడో ఏమిటో...ఆ మాట విన్న దగ్గర నించి వాళ్ళిద్దరికీ చేతులు ఆడడం లేదు... ఏమయ్యాడో, ఎక్కడున్నాడో...' అంటూడింక మాట్లాడలేక పోయింది.

'ఏదొచ్చినా ముందీ స్టూడెంట్సుకే... అన్నింటికి మేమున్నాం అని తయారవుతారు...వాళ్ళకోసం మనం యిలా బెంగలు పెట్టుకు చావడం,...కానీ, మన అదృష్టం యిలావుంటే అలా అవుతుంది...దేముడి మీద భారం వేయడం మినహా మనం ఏం చెయ్యగలం— చెప్పగలమా, వాళ్ళని ఆపగలమా?...'

'ఏమిటండీ యీ గొడవ...యింకెన్నాళ్ళండీ...ఎప్పటికి తగ్గుతుంది యీ గొడవ ...ఎన్నాళ్ళింకా ఈ బాధలు! చదువు సంధ్యలు లేకుండా పిల్లలు తిరుగుతున్నారు. ఆఫీసులు లేవు, జీతాలు లేవు... అసలేందుకండీ ఈ అల్లర్లు...' అధమం రోజుకో సారన్నా పార్వతమ్మ అమాయకంగా ప్రశ్నవేస్తుంది.

పాపం పాతకాలం పార్వతమ్మకి యీ 'ముల్కీ' గొడవేమిటో ఎంత చెప్పినా అర్థం కాదు! ఈ [illegible] ఏమిటో, ఈ ఆవేశాలు, కక్షలు ఏమిటో బోధపడదు! యీ బంద్‌లు, కర్ఫ్యూలు, పోలీసులు, కాల్పులు, యిదంతా ఎందుకో అర్థం కాదు. బంద్‌కి అర్థం ఏమిటో...తెలియక పోయినా ఆ రోజు బజార్లో ఏమీ దొరకవని, కర్ఫ్యూ అంటే మనుష్యులు యిళ్ళలోంచి బయటికి వెళ్ళకూడదని మాత్రం యిప్పుడిప్పుడు తెలుస్తోంది...ఆంధ్రులు, హైదరాబాదు వాళ్ళు వేరవడానికి దెబ్బలాడుకుంటున్నారని...యింట్లో కొడుకు, తండ్రి మాట్లాడుకునే మాటల వల్ల యిప్పుడిప్పుడు కొద్దిగా అర్థం అవుతూంది. 'వేరవడం ఎందుకండీ, హైదరాబాదువాళ్ళ తెలుగు వాళ్ళేకదా!' అంటుంది. మహా మహా నాయకులే ఆ ప్రశ్నకి జవాబు చెప్పలేక తల క్రిందులవుతూంటే ఆ తండ్రీ కొడుకులు ఏమని జవాబివ్వగలరు! 'నీ కర్థం కాదులే వూరుకో' అని విసుక్కుంటారు తప్ప ఆవిడకి విడమర్చి చెప్పరు, కరెంటు లేక చీకట్లో తడుముకుంటూ వంట చేసుకోడానికి పైపుల్లో నీళ్ళు రాక బిందెడు నీళ్ళకి నానా అవస్థపడే వేళ, పాలు రాక ఏ డబ్బా

గట్టు తెగింది

పాలతోనో కాఫీ త్రాగాల్సి వచ్చినప్పుడు, ఆ డబ్బాలకి కరువొచ్చి బ్లాకులో కొండెక్కి మాయమైపోయినప్పుడు ఉత్త కాఫీ డికాషన్ తాగాల్సివచ్చినప్పుడు, యిల్లు కదలడానికిలేక కూర నార కొనుక్కునే వీలులేక ఏ ఊరగాయతోనో అన్నం తినాల్సివచ్చినప్పుడు, పని మనుష్యులు రాక యింటెడు చాకిరి చేసుకుంటున్నంతసేపు... కాలేజీలు, స్కూళ్ళు లేక పిల్లలు గోల యింట్లో భరించలేక ఆవిడ...'ఏం గొడవమ్మా ... దిక్కుమాలిన గోల...తిని కూర్చోక ఏందుకొచ్చిన దెబ్బలాటలంట. ఎప్పుడూ ఏదో గోల...చదువు సంధ్యలు లేక పిల్లలు బలాదూరులా తిరుగుతున్నారు...ఈ రైళ్ళు కూడా ఆపుచేసేస్తున్నారు, ప్రయాణాలు చేయాల్సిన వాళ్ళెలా చస్తారనుకున్నారో ... అమ్మాయికి ఏడు నెలలు నిండిపోతాయి...యీ గొడవ ఇలా వుండగా రైళ్ళేవీ నడవనపుడు అల్లుడు అమ్మాయిని పంపనంటాడు...ఈ గొడవ ఎప్పటికి తగ్గేను, అదెప్పుడొస్తుందో —ఓపలేని పిల్ల ఎలా చేసుకుంటుందో... నేనుండీ లేనిదాన్నయ్యాను ... ఈ గొడవెప్పుడు తగ్గుతుందో అదెప్పుడు వస్తుందో ...విస్సుగాడి పెళ్ళి మాఘ మాసంలో పెట్టుకున్నాం ముహూర్తం...యీ గొడవ ఇలా వుంటే యింకేం పెళ్ళి ... కుదరక కుదరక సంబంధం కుదిరిందంటే ఆ ఆలశ్యానికి తోడు యీ ఆలశ్యం ఒకటి... ఏమిటో పాడు గోల...' రోజల్లా ప్రతి సందర్భంలో ఆవిడ విసుక్కుంటూనే వుంటుంది గట్టిగానే.

'వూరుకో అమ్మా, నీ కెంతసేపూ అక్కయ్య పురుడు, అన్నయ్య పెళ్ళి గోల, పాలు లేవో, కూరలు లేవో అనే గోల తప్ప...అవతల పరిస్థితి ఎలా వుందో... ప్రజలు ఎలా గగ్గోలు ఎత్తిపోతున్నారో నీకేం తెలుసు, మనుష్యుల ప్రాణాలకి గడ్డిపోచ విలువనీయకుండా కాల్చి పారేస్తూంటే ...పాలో,...కూరలో అంటావేమిటి! ఎన్ని త్యాగాలుచేస్తే స్వాతంత్రం వచ్చింది, మరింకెన్ని త్యాగాలు చేస్తే మనం ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకోవాలి, యీ మాత్రం కష్టాలకి ఓర్చుకోలేకపోతే, యీ మాత్రం త్యాగాలు చేయలేకపోతే మనం యింకేం సాధించగలం ?' ఉడుకురక్తంలో వున్న కొడుకు ఆవేశంతో ఉద్రేకంతో తల్లి చాదస్తం మాటలకి విసుక్కుంటూ కేకలేస్తాడు. ఆమెలో లోపించిన దేశభక్తిని నిరశిస్తాడు.

కొడుకు బయటకు వెళ్తున్నప్పుడల్లా 'వెళ్ళద్దురా నాయనా, నీ కెందుకు తల దూరుస్తావు యిలాంటి వాటిల్లో...నామాట వినరా' అంటూ ఆదుర్దాగా గోల పెడుతుంది. బతిమాలో, కోపగించో కొడుకుని వీధిలోకి వెళ్ళకుండా చెయ్యాలని తాపత్రయ పడుతుంది. ఉడుకురక్తం పొంగులారే ఆ కొడుకకి తల్లి ఆదుర్దా ఎలా తెలుస్తుంది. ఆవిడ వంక కోపంగా విరసనగా చూస్తాడు.

'ఇదిగో అమ్మా... నీలాంటి వాళ్ళుండబట్టే ఆంధ్రుల గతి యిలా వుంది...నీ కొడుకు యింట్లో కడవలో చల్ల కదలకుండా కూర్చోవాలి, తక్కినవాళ్ళంతా పోరాడి సాధిస్తే అప్పుడు నీ కొడుకు కాలేజిలో చదివి, ఉద్యోగాలు సంపాదించుకుంటాడు...అవునా..ఆంధ్రులకి ఐకమత్యం లేనివాళ్ళని వూరికే అన్నారా ... నీలాంటి వాళ్ళుండబట్టే...' రూకుడుగా అంటాడు. పార్వతమ్మ ఏం మాట్లాడలేక విసుక్కుంటుంది. 'ఏమోరా నాయనా అన్ని ఆవేశాలూ నీకే, ఆ సుబ్బమ్మగారి మనవడు చూడు ఇల్లు వదలకుండా బుద్ధిగా యింట్లో కూర్చుని చదువుకుంటాడు...'

'ఆ...ఆ...వాడో ఆడారివెధవ...తప్పు... తప్పు – అలా అని ఆడవాళ్ళని అవమానించకూడదు... ఆడవాళ్ళూ మాతో సమానంగా ఈ సమరంలో పాల్గొంటున్నారు...నాతోటి వాళ్ళందరికీ లేని ప్రాణభయం నాకేనా ... నేనేనా ఏమిచెయ్యకుండా చేతులు ముడుచుకుని యింట్లో కూర్చుంటాను...' ఆవేశంతో, ఉద్రేకంతో ఊగిపోతూ అంటాడు.

'అవును నాయనా బజార్లంట గొంతులు చించుకుంటూ తిరగడం, బస్సులు తగలెట్టడం, ఏది కనిపిస్తే అది విరక్కొట్టడం, రైళ్ల లైన్లు పీకడం, రాళ్ళు రువ్వడం యిదంతా దేశభక్తి అంటే ... బస్సులు తగలెట్టుకుంటే, రైళ్ళు లేకపోతే, చదువులుపోతే ఎవరికిరా నష్టం... ఎవరిని ఉద్ధరించడానికిరా ఈ గోల అంతా...'

"నేను ఆ ఐదు రోజులు ఎవరి ముందుకూ వెళ్ళేదాన్ని కాదు.



ఇప్పుడు నాకు 'కేర్ ఫ్రీ' సానిటరీ నేప్‌కిన్‌లను గురించి అదృష్టవశాత్తు తెలిసింది మరియు నెలలో 30 పూర్తి రోజులు హాయిగా వున్నాను!"

వండర్‌రాప్‌గల క్రొత్త కేర్‌ఫ్రీ స్త్రీయొక్క దేహమునకు పూర్తి సౌఖ్యమును, పూర్తి రక్షణను యిస్తుంది.

నెలలో ఆ ఐదు రోజులు స్త్రీయొక్క దేహమునకు ఒక ప్రత్యేకమైన రకపు రక్షణ తప్పకుండా కావాలి. ఆ బాధ్యతను తీసుకొనుటకు యిప్పుడు కేర్‌ఫ్రీ ఉంది.

కేర్‌ఫ్రీ యొక్క పై పొరయగు సాటిలేని వండర్‌రాప్ చెమ్మను లోపలి పొరలలోనికి త్వరగా పీల్చుకొంటుంది కనుక మీ చర్మము పొడిగా ఉంటుంది మరియు మీరు సౌఖ్యముగా ఉంటారు.



కేర్‌ఫ్రీ మాత్రమే నేప్‌కిన్ లోపలి పొరలలోనికి చెమ్మను ఏకరీతిగా చేరేలా చేసే, ప్రత్యేకమైన పీల్చే గుణముగల పదార్థముతో తయారుచేయబడినది. అందువలన ఒకేచోటు తడిసి పాడవదు.

నేప్‌కిన్ అడుగు భాగమంతా మరియు రెండు వైపులా చుట్టివున్న నీలి అంచు కారణముగా మరక పడుతుందను బాధ ఉండదు.

కేర్‌ఫ్రీ వాడుకలో ఎంతో వీలైనది. ఎందుకంటె, దానిని కడుగుకోవచ్చును. కనుక మీరు బయట తిరుగునపుడు లేక ప్రయాణములో చికాకు పడరు.

కేర్‌ఫ్రీ మీ దేహమునకు సౌఖ్యముగా పరిపోయేలా మార్చుకోగలిగే సైజులో లభిస్తోంది. ప్రతి ప్యాకులోను ఉచితముగా యివ్వబడే కేర్‌ఫ్రీ బెల్టు పెట్టబడింది.

అమ్మయ్య! మీరు నెలలో 30 పూర్తి రోజులు హాయిగా ఉండగలరు!





జాన్సన్ & జాన్సన్

స్త్రీలకు హాయియైన రక్షణకు

• ట్రేడ్ మార్కు జాన్సన్ & జాన్సన్ ఇండియా 1973


'నీకేం తెలీదు ఊరుకో అమ్మా... యింత గొడవ జరిగితేనే కాని పట్టించుకుంటారనుకుంటున్నావా...ఎక్కడో ఢిల్లీలో కూర్చున్నవాళ్లకి మా గోడు మామూలుగా వినిపిస్తుందనుకుంటున్నావా?... ప్రతిదానికి యింత రాద్ధాంతం జరిగితేతప్ప నాయకులకి చురుకు పుట్టదు...'

'బాగుంది నాయనా అయినా నాకు తెలీక అడుగుతా, ... యిలా యెప్పుడూ ఎవరో ఒకరు దేనికోదానికి గొడవచేస్తూ వుంటే పాపం ఆ 'ఇందిరమ్మ' మాత్రం ఏం చేస్తుందిరా, అన్నింటికి అంటే వాళ్లు మాత్రం ఏం చేస్తారురా...యిప్పుడు ఇక్కడ యిలా ప్రత్యేకరాష్ట్రం యిస్తే, మరెవరో చాలామంది గొడవచేస్తారని, ఆలోచిస్తున్నారని మీ నాన్న అన్నారు ... రేప్పొద్దున వాళ్లందరికీ కూడా అడిగినవన్నీ యిలా యిస్తూ చింతకని పోతారు...అయినా వున్నవాళ్ళు వుండకుండా ముందు వాళ్ళతో ఎందుకు కలవాలి,... యిప్పుడెందుకు వాళ్ళు ముఖం ఈ కీచులాడుకోడం...'

'అదే అసలు జరిగిన పొరపాటు, అప్పుడు ఈ నాయకులంతాకలిసి అటూ యిటూ ప్రజలకేం తెలియకుండా వాళ్లిష్టంవచ్చిన నిర్ణయాలు చేసేసుకుని ఒప్పందాలు చేసుకున్నారట, విశాలాంధ్ర కోసం! ప్రజలఅభిప్రాయం, సమ్మతం. అప్పుడు ఎవరికీ అక్కరలేకపోయింది... నిజం బైటికి వచ్చాక ... ఆ నిర్ణయాలు యిలా అటు

గట్టు తెగింది

ప్రజానీకానికి అసంతుష్టి కారణమైంది... ఈనాడు దాని ఫలితం అనుభవించేది అమాయక ప్రజలు అయ్యారు ... యింత దాకా వచ్చాక, యిలా ఒకరిపట ఒకరు ద్వేషంతో కొట్టుకునేకంటే విడిపోవడం మంచిది. ఇద్దరికి రాజీ కుదరదని బోధ పడ్డాక యింకా సమైక్యత కావాలని ఆశించడం వ్యర్థం. అది యింక జరగదు ... అన్నదమ్ములు ఆస్తులు పంచుకు విడిపోవడం లేమా, అలాగే ఇదీనూ, అవనీ, ముక్కలవనీ దేశం... ఈ అయిన ముక్కలకి యిదో ముక్క తోడు అవుతుంది. అంతేగాని దేశంలో యెక్కడా లేని యెవరికీ లేని రూలు ఆంధ్రులకే నెత్తిన రుద్దితే ఆ అన్యాయాన్ని మేం యింకా సహించం. ఏమయినా సరే మా రక్తం ధారపోస్తాం, ప్రాణాలు త్యాగం చేస్తాం ... యీ అన్యాయాన్ని ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకుంటాం... చివరి వరకు పోరాడుతాం ...ఆంధ్రులంటే అసమర్థులు కాదని నిరూపిస్తాం...మేం పోరాడేది అన్యాయంతో — న్యాయం ఎప్పటికైనా గెలుస్తుంది...' పిడికిలి బిగించి ఉద్రేకంగా ఉపన్యసిస్తున్నట్లు అంటున్న కొడుకుని వింతగా చూస్తుంది ఆమె, ఆ ఆవేశం, ఉద్రేకం కొడుకులోనే గాదు,...కొడుకు కోసం యింటికి వచ్చే కుర్రాళ్ళందరిలోనూ — ఒకటే ఉత్సాహం ఉద్రేకం...! ఏదో ఏ ఆటో, సినిమా చూడ్డానికో వెళ్ళినంత ఉత్సాహంగా, చావంటే భయమన్నా లేకుండా అందరూ కట్టకట్టుకుని గుంపులు గుంపులుగా తోసుకుంటూ, నవ్వుకుంటూ పరిగెడుతున్నారు ... 'ఒరేయ్ యివాళ 'ఆల్ ఇండియా రేడియో' దగ్గిర పికెటింగ్ చెయ్యాలిరా' అనో, ఫలానా పోస్ట్ఆఫీసు తగలబెట్టాలనో, రైలుస్టేషను మీద దాడి చెయ్యాలంటునో చెప్పుకుంటూ చేతి కందిన ఏ కర్రో పట్టుకుని పోతోవుంటూ పొంగుతున్న కుర్రాళ్లని చూస్తూ, వీళ్లకింత భయం లేదేమిటి చెప్మా, ఇలా తయారయ్యారేమిటి అనుకుంటూ విస్తుపోతుంది, యిదంతా దేశభక్తేనా అనుకుంటుంది, చదువుకుంటున్న కుర్రాళ్ల సరే, అంట్లు తోమే అప్పి, పాలు పోసే నరసమ్మ, చాకలి అందరూ ఒకటే గోల. 'పండు దొరికింది గదా అని యిలా ఏదో వంకన ప్రతిరోజూ పని ఎగగొడితే ఎలాగే...' అంటే 'ఏటమ్మ గోరూ...ఊరంతా అట్టుడికి పోతంటే గిన్నెలంటారేటి, మాకు పాణం మీద తీపి నేదేంటి, రోడ్డుమీదకి వస్తే కాల్చి పారేస్తాండారు పోలీసోళ్ళు' అంటుంది. 'దొంగ ముండ. కర్ఫ్యూ వుండగా గాని, ఇప్పుడు ఇది రోడ్డుమీద ఊరికే నడిచి వస్తూంటే కాల్చి పారేస్తారా ఎక్కడన్నా' విసుక్కుంటూ గొణుక్కుంటుంది ఆవిడ ఏం చెయ్యలేక. 'ఇవి పాలా నీళ్లా' అంటే చాలు పాల మనిషి భారతం విప్పుతుంది. 'ఏమిటమ్మగారు...యింకాయిస్తాపోస్తున్నా మీకుపాల ఓడిక గదా అని...ఊర్లో పాలచుక్క లేదు. వంటే పిల్లలకి కూడా పాలు లేక ఏడుస్తున్నారు...మావోళ్ళందరూ శేరుకి శేరు నీళ్ళు కలిపి మూడు రూపాయలకమ్ముతున్నారు... నేనింకా మీకాపాటి యిస్తున్నాను...' అంటుంది ఉద్ధరిస్తున్నట్టు... దాన్నని ఏం లాభం...నిజం అంతే! పాలేమిటి, కూరలేమిటి. దినుసులేమిటి ఏదడిగితే దాని ధరలు రెండింతలు మూడింతలు పెరిగిపోయాయి, కొన్ని అసలు మార్కెట్లో కనిపించడం లేదు. ఓ ప్రక్క దేశభక్తి, త్యాగం అంటూనే, అందివంతమేరా, అవకాశమున్నంత వరకు ఈ అవకాశంలో డబ్బు చేసుకోవాలనుకునే — మనుష్యుల స్వార్థం



పార్వతమ్మకి ఆశ్చర్యం కలిగిస్తుంది.

ఏడుపుతేనేం— ఏవరు పడితేనేం—నిప్పు అంటించారు. అది అంటుకుంది. దావానలంలా; నాలుగు వైపులా రాజుకుంది. ఆ కారు చిచ్చుని యింక ఆర్పడం వివరితరం కాదని అందరికి అర్థమవసాగింది. సమైక్యత కుదరదని, రాజీకుదరదని అర్థమవసాగింది నాయకులకీ! యిటు అటు సంతృప్తికరంగా నిర్ణయాలు చేయడం అన్నది అసంభవమని వేర్పాటు తప్పదని అందరికీ బోధపడింది. అది జరిగేలోపల యింకెందరు ప్రాణాలు కోల్పోవాలో, యింకెంత ఆస్తి నష్టం జరగాలో...ప్రజలు యింకెన్నిరోజులు అవస్థపడాలో దేవుడి కెరిక!

*   *   *

మర్నాడు ఉదయం ఏ రెండు గంటలు కర్ఫ్యూ తొలగించారు, ప్రజలు అవసరాల కోసం!

వెంటనే నేల యీనినట్లు, పుట్టలోంచి బయటకు వచ్చిన చీమల బారులా...ఎక్కడ పడితే అక్కడ మనుషులు ... ఆ రెండు గంటలలో తమ తమ పనులు పూర్తి చేసుకోవాలన్న ఆరాటంలో పరిగెడుతున్నారు మనుషులు ... అప్పటికప్పుడు దుకాణాలు తెరిచేశారు...ఎటు చూసినా హడావిడి... గాభరా...

కర్ఫ్యూ తొలగించిన పది నిమిషాలకి హడావిడిగా యింటికి వచ్చాడు ప్రసాద్. రాత్రంతా కలతబడిన మనసుతో నిద్ర లేకుండా కొడుకుకోసం ఆరాటపడ్డ పార్వతమ్మ—కొడుకు కంటపడగానే అప్పటివరకు పడ్డ ఆరాటం మరిచి కోపంగా, ఏడు రెళ్లింది. 'ఏమిరా, కర్ఫ్యూ పెట్టగానే యింటికి రాకుండా ఎక్కడేడుస్తున్నావురా, రాత్రంతా నీకోసం ఏమయ్యావోనని ఏడుస్తూ కూర్చోవాలా...ఆ మాత్రం బుద్ధి వుండక్కరలేదురా...' కొడుకు మొహం చూసిన ఆవిడ వాగ్ధోరణి ఆగింది. 'అదేమిటిరా అలా వున్నావు. రాత్రి భోజనం చెయ్యలేదా ఏమిటి, అయ్యోయ్యో ... మొహం ఏమిటిరా అలా వుంది, అసలెక్కడున్నావురా రాత్రి...యింకా ఏ స్నేహితుడింట్లోనో వున్నావనుకున్నాం... ఏం జరిగిందిరా... ?' ఆవిడ ఆదుర్దాగా కొడుకు నుదురు ముట్టుకు చూసింది. ప్రసాద్ మొహం ఒక్క రాత్రిలో గుర్తుపట్టలేనంతగా మారింది, మొహం వడలిపోయి, వన్నెబడి,

గట్టు తెగింది

ఎర్రటి వాచిన కళ్ళు...చెదిరిన క్రాపు... కళ్ళలో నీరసం కాక వ్యధ...నలిగిన మాసిన బట్టలు...కొడుకు అవతారం చూసి పార్వతమ్మ బెదిరింది ... ప్రసాద్ 'అమ్మా!' అంటూ చేతుల్లో మొహం కప్పుకుని కుర్చీలో కూలబడ్డాడు

'ఏం జరిగిందిరా ... అదేమిటిరా అలా వున్నావు?...' ఆవిడ భయం మరింత ఎక్కువయింది.

'అమ్మా, శ్రీనివాస్ చచ్చిపోయాడమ్మా ...చంపేసారమ్మా...' అంటూ బావురు మన్నాడు.

'ఆ...' పార్వతమ్మ నిర్ఘాంతపోయింది. 'ఎప్పుడురా ... అదెప్పుడురా ... ఎలా చచ్చిపోయాడురా...'

'నిన్న ఫైరింగులో గుండు తగిలింది... చచ్చిపోయాడు. సీనూ యింక లేడు...' చిన్నపిల్లాడిలా ఏడుస్తూ అన్నాడు ప్రసాద్.

'అయ్యో!'... పార్వతమ్మ అంతకంటే మాట్లాడలేకపోయింది. ఆవిడ గొంతుతో దుఃఖం అడ్డుపడింది. ఆవిడకళ్ళు నీళ్ళతో నిండిపోయాయి. శ్రీనివాస్-సీనూ...ఒకటో క్లాసునించి కాలేజివరకు కూడా కొడుకుతో కలిసి చదువుకుంటున్న ఆ కుర్రాడికి — ప్రసాద్‌కి ప్రాణస్నేహం అని ఆమెకి తెలుసు. ఒక కంచంలో తిని ఓ మంచంలో పడుకునే స్నేహం , ఇద్దరిదీ ... ఎన్నిసార్లో తన చేతుల్తో భోజనం పెట్టింది. 'పెద్దమ్మా' అంటూ చనువుగా పిలుస్తూ , యింట్లో తిరిగే శ్రీనివాస్‌పట్ల ఆమెకి పుత్రవాత్సల్యం వుంది. కలిసి చదువుకుంటూ, కలిసి షికార్లు, సినిమాలు తిరుగుతూ ఇద్దరూ ఒకే ప్రాణంగా తిరిగారు యిన్నాళ్ళూ... శ్రీనివాస్ మరణం, అందులో దుర్మరణం కొడుకుమీద ఎంతలా దెబ్బతీసి వుంటుందో ఆవిడకి అర్థం అయింది. కళ్ళెదుట జరిగిన ఆ ఘాతుకానికి కొడుకు ఎంత చలించి వుంటాడో ఆమెకి అర్థం అయింది. పాపం వాళ్ళవాళ్ళకి ఒక్కడే కొడుకు. ఆ ... నింట్లో పుట్టాడు. అపురూపంగా పెరిగాడు! ఆఖరికి ఇట్టుమని ఇరవైయేళ్ళు నిండకుండానే దుర్మరణం...ఆ తల్లి తండ్రుల దుఃఖం తల్చుకుంటుంటే పార్వతమ్మ కడుపులో దేవినట్టయింది. ఆ క్షణంలో కొడుకు క్షేమంగా వున్నాడన్న సంతోషాన్ని శ్రీనివాస్ మరణించాడన్న నిజం అధిగమించింది.

'ఎంతకష్టం వచ్చిందిరా పాపం వాళ్ళకి. ఏ రోగమో వచ్చిపోవడం వేరు. యిలా వున్నపాటున చచ్చిపోతే వాళ్ళెలా భరిస్తున్నారో ఆ దుఃఖం ... అందుకే వద్దురా నాయనా ఇల్లువదిలి వెళ్ళకండ్రా అని మొత్తుకున్నాను. నామాట విన్నారా ... యెంతఘోరం జరిగిందీ ... ఓసారి వెళ్ళి చూసి వస్తానురా...మీనాన్న బజారెళ్ళారు, తొరగావస్తే వెళ్ళివద్దాం. మళ్ళీ కర్ఫ్యూ పెట్టేస్తారు గాబోలు...' ఏదేదో గాభరాగా అంటూ హడావిడి పడింది పార్వతమ్మ.

ప్రసాద్ కళ్ళు తుడుచుకున్నాడు. 'కొడుకు చచ్చిపోతే పాపం ఓదార్చడానికన్నా మనిషిలేకుండా వాళ్ళిద్దరే అలా ఒకరినొకరు ఓదార్చుకుంటూ కూర్చున్నారమ్మా. కర్ఫ్యూ పెట్టగానే ఎక్కడివాళ్ళక్కడ వుండిపోయారు ... సీనూ ఆస్పత్రికి తీసికెళ్ళే త్రోవలోనే చచ్చిపోయాడు...తీసికెళ్ళి డాక్టర్లు సర్టిఫికెట్టు యిచ్చాక మేం ఇంటికి తీసికెళ్ళాం... ఈ లోపలే కర్ఫ్యూ పెట్టేశారు, తక్కినవాళ్ళంతా ఇళ్ళకి పరిగెత్తారు... నేను వుండిపోయాను...'

'మంచిపని చేశావు...ఆమాత్రం మనిషి సాయం వుండకపోతే మరింత బెంగపడిపోయేవారు...'

'అబ్బా...నిన్న రాత్రంతా వాళ్ళ ఏడుపు చూడలేక పోయానమ్మా ... నేనేం చెప్పగలను, ఏమని ఓదార్చగలను ... చూడలేక పోయాను... వాళ్ళమ్మగారు మాటిమాటికి తెలివి తప్పిపోయేవారు...ఆయన, నేను అలా రాత్రంతా కూర్చున్నాం ... శవాన్ని తీసికెళ్ళడానికన్నా ఏం యేర్పాటులు చేయడానికి లేదు ... యిప్పుడింక వెళ్ళాలి ... గబగబా ఏర్పాటులుచేసి తీసికెళ్ళాలి ... ఒక్కసారి యింటికివచ్చి మీకుచెప్పి వెళ్ళాలని వచ్చాను కాస్త కాఫీ యియ్యమ్మా, త్రాగివెడతాను...' అంటూ హడావిడి పడ్డాడు వెళ్ళడానికి.

'మళ్ళీ వెడతావురా...అయ్యో వద్దురా ...మళ్ళీ కర్ఫ్యూ రెండు గంటలలో పెట్టేస్తున్నారు, ఎక్కడో ఎక్కడిపోతావు ...వెళ్ళొద్దురా నా మాట విను...మీరు విన్నటివాళ్ళుగాదు, ఏదో గొడవ చేస్తారు, పోలీసులు మళ్ళీ కాలుస్తారు ... వెళ్ళొద్దు నాయనా, నా మాట విను...' కడుపు తీపితో ఆవిడ ఆదుర్దాగా గోలపెట్టింది.

'అమ్మా!' ప్రసాద్ తీక్షణంగా చూశాడు 'అవతల సీనూ చచ్చిపోయి...వాళ్ళ వాళ్ళు

విన్నపోయస్థితిలో వంటరిగా వురోటో వెన్ను విళ్ళవ్దంటున్నావా... యిదే నీ కొడుకయి... ఏవరూ నీ యింటి గుమ్మం తొక్కకపోతే నీ కెలా వుంటుంది... ఈ సమయంలో యిలా మాట్లాడుతావా...యివాళ సీనూ అయ్యాడు, రేపు నేనయితే...' కఠినంగా అన్నాడు.

'వూరుకోరా నాయనా, ఏందుకురా అలాంటి మాటలు...నా మాట వినవూ... ఆఖరికి ఆ సీనులా నీవూ ఏప్పుడో ఏదో చేసి నా కడుపులో చిచ్చు పెడతావు, నాకు తెలుసు ... యిదంతా ఇందుకే వచ్చింది. నాలాంటివాళ్ళని ఏడిపించడానికే ఈ గొడవంతా వచ్చింది...' అని కంఠం రుద్ధమయింది. కొడుకు విసుగ్గా చూశాడు.

'వూరుకో అమ్మా... ఏప్పుడూ యిదే గోల నీకు, చస్తే ఏం, ఓ మంచి పనికోసం ఒకకోసం ప్రాణం యిచ్చే అదృష్టం కావాలన్నా అందరికీ రాదు, నాకేం చావంటే భయంలేదు. యీ పోలీసులు, యీ కర్ఫ్యూలు మమ్మల్నేం చెయ్యలేవు...మా ఆశయసిద్ధికోసం మేం అందరం ప్రాణాలియడానికి సిద్ధంగా వున్నాం ... యింత మాత్రానికే బెదిరి యింట్లో కూర్చునే టంత పిరికిపందలంకాం మేము... అందరిని పిలుస్తాను, అందరం కలుస్తాం ... సీనూ అంతిమ యాత్రకి అందరం కలిసి పెద్ద ఏత్తున ఏర్పాటులుచేసి ఊరంతా ఊరేగించాలని...ఊరేగింపు, యింకెందరు యిలా ప్రాణాలర్పిస్తే తప్ప మన నాయకులకి బుద్ధి పుట్టదా అని ప్రశ్నిస్తాం...' ఆవేశంగా అంటూ గుమ్మం దాటుతున్న కొడుక్కి పార్వతమ్మ గాభరాగా అడ్డు వెళ్ళింది...'ఒరేయ్...నా మాట వినరా... వెడితే వెళ్ళావుగాని మళ్ళీ కర్ఫ్యూ పెట్టేలోగా తిరిగిరా నాయనా ... అనవసరంగా మొండితనంచేసి ప్రాణాలతో చెలగాటాలు ఆడకండిరా...' ఆవిడ మాటలు గాలిలో కలిసిపోయాయి ... ప్రసాద్ పరుగులాంటి నడకతో సందు తిరిగిపోయాడు.

ఏడా పెడా సంచులతో కూరలు, దినుసులు మోసుకొచ్చిన సీతారామయ్యగారు ఇంట్లోంచి దూసుకుపోతున్న కొడుకుని ఆదుర్దాగా గుమ్మంలో నిలబడి కేకలు పెడుతున్న భార్యని చూసి కాస్త ఆశ్చర్యంగా "వీడు మళ్ళీ ఏక్కడికి పోతున్నాడు?' అని అడిగారు. అంతవరకు ఆరాటాన్ని, ఆవేదనని ఒంటరిగా అనుభవిస్తున్న పార్వతమ్మ భర్త కనపడగానే, అడగ్గానే ఆవేశంగా అంతా చెప్పుకొచ్చి...'వెళ్ళండీ, వాడ్ని పిలుచుకుని రండి. మీరు కేకలేస్తే వస్తాడు, త్వరగా వెళ్ళి తీసుకురండి, లేకపోతే యీ ఆవేశంలో ఏం అఘాయిత్యం చేస్తాడో... ఏప్పుడేం ముంచుకొస్తుందో... యివాళ రేపు ఏం జరుగుతుందో...' ఆవిడ గోలపెట్టాక తొందర చేసింది. అంతా విని నిట్టూర్చారు సీతారామయ్యగారు...'లాభంలేదు పార్వతీ...వాడ్ని ఆపడం మనవశంలో లేదు...బజార్లో చాలా

'విద్యార్థులకి రాజకీయాలు అవసరం!'

'ఇప్పటి ప్రభుత్వం ఎలా వుంది? భవిష్యత్తులో మనకి ఎలాంటి ప్రభుత్వం కావాలి? తెలుసుకోడానికి స్టూడెంట్స్ పాలిటిక్స్‌లో వుండితీరాలి' —అన్నాడు ఎ. జి. అశోక్ సికిందరాబాదు నివాసి, ఉస్మానియాలో బిఎస్సీ ఫైనలియర్‌లో వున్నాడు.

అశోక్ స్టూడెంటు లీడరు.

'యూనివర్సిటీల్లో చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. రిపేర్ చెయ్యాలంటే స్టూడెంట్స్ పార్టిసిపేషన్ తప్పకుండా వుండాలి' అన్నాడు. తన నాయకత్వంలో చేసిన మంచిపనుల గురించి చెప్పాడు.

అశోక్ అభ్యుదయవాది. ఆదర్శంగా నిలబడ్డాడని చెప్పడానికి, అతను

క్యాంటర్వ్యూ

చేసిన సాహసాలు అనేకం వున్నాయి.

'స్టూడెంట్స్ అంతా మంచివాళ్లే కాని మన రాజకీయనాయకులు తప్పు దారిన పట్టిస్తున్నారు. విద్యార్థి ఎప్పుడూ ఆత్మస్థయిర్యంతో వుండాలి. స్వార్థం కూడదు. 'బ్రాడ్ బేస్డ్ మైండ్'తో ఆలోచించాలి' అంటూ సందేశాన్నిచ్చాడు.

'పరీక్షల్లోనూ ఎడ్యుకేషన్ సిస్టమ్‌లోనూ మార్పు రావాలి' అంటాడు అశోక్.

అతనికి 'ఫస్టు' పాలిటిక్స్ అంటే ఇష్టం. తర్వాత గార్డెనింగ్, డిబేటింగ్ అతని హాబీలు.

ఛేస్, హెరాల్డ్‌రాబిన్స్ అభిమాన రచయితలుగావున్న అశోక్ సినిమాలు ఎక్కువగానే చూస్తుంటాడు.


హిందీ తారల్లో శత్రుఘ్నసిన్హా, షర్మిలాటాగోర్ అభిమాన తారలు.

తెలుగులో నాగభూషణం, జమున.

ఇంగ్లీషులో రిచర్డ్‌బర్టన్, సోఫియాలారెన్ అంటే అభిమానం.

తెలుగులో మనుషులు మారాలి చిత్రం బాగా వచ్చిందట.

అశోక్ అందరి విద్యార్థుల్లాంటి వాడు కాదు ప్రత్యేకమైన అభిలాషలు కలవాడని చెప్పడానికి మరో ఉదాహరణ: 'ఆయ్ వాంట్ టు సర్వ్ మై మదర్‌లాండ్. మిలిటరీకి వెళ్దామను



ఎ. జి. అశోక్

కుంటున్నాను. ఇది నా కల' అన్నాడు.

'ప్రేమ—పెళ్లి'మీద అభిప్రాయం అడిగాము.

'నా అభిరుచికి తగిన అమ్మాయి లభిస్తే ప్రేమించి పెళ్లిచేసుకోవడానికి నాకు అభ్యంతరం వుండదు' అన్నాడు. వరకట్నంమీద తీవ్రమైన అధిక్షేపణ కనబరిచాడు.

'పరీక్షలో పాలిటిక్స్‌వని చెయ్యకుండావుంటే తప్పకుండా పాసవుతాను' అన్నాడు అశోక్. బెస్టాఫ్ లక్...!

—సీతారాజు.

గట్టు తెగింది

గొడవగా వుంది...నిన్న చచ్చిపోయిన, దెబ్బలు తగిలినవారి గురించి...యీ కుర్రాళ్లందరూ చాలా గొడవ ప్రారంభించారు. మళ్ళీ ఏదో గొడవ జరుగుతూంది, లాఠీచార్జి జరుగుతుంది ..మళ్లీ వెంటనే కర్ఫ్యూ పెట్టేస్తారనుకుంటున్నారు ... అందుకే గబగబా వచ్చేశాను ... కుర్రాళ్లందరూ ఆవేశంతో శివం ఎక్కిపోయి రాళ్లు రువ్వుతున్నారు...

'అయ్యయ్యో...అలాగండీ, వీడు కంపుని చేరేసి కుర్రాళ్లందరూకలిసి సీనూని ఊరేగింపుతో తీసికెడతారట ... పోలీసులమాట వినరుగాబోలు...మళ్లీ కాల్పులు జరుగుతాయేమిటో ... అలా చూస్తారేమిటండీ, నయానో భయానో వాడ్ని యింటికి లాక్కురండీ...'

'వాడు రాడు పార్వతీ, యిప్పుడు వాళ్లెవరిమాటా వినే స్థితిలో లేరు ... వాడు వస్తానన్నా కక్కురవాళ్లు రానిస్తారా ... డి. ఎస్. పి.ని ఘెరావో చేశారు ...ఏమో చాలా గొడవగా వుంది. మళ్ళీ షాపులు అవి మూసేస్తున్నారు...అందుకే ఏవో దొరికినవి నాలుగుకొని వచ్చేశాను...'

'మరెలాగండీ, మనం చూస్తూ వూరుకోవలసిందేనా!' ఆవిడ ఆరాటంగా అంది.

'అంతే...దేముడిమీద భారంవేసి వూరుకోవాలి, మన అదృష్టం ఎలావుంటే అలా జరుగుతుందనుకోవాలి... ప్రశాంతంగా పారే నదిని వరద వెల్లువచ్చి కొట్టేసింది ... గట్టు తెగింది. ఆ ప్రవాహాన్నింక అడ్డగలగడం బిగరితరం ... ఆ గండి పూడ్చగలగడం ఎవరి శక్యం!... గండి పూడిస్తేగాని వెల్లువ ఆగదు ... వరద తగితేకాని గండి పూడ్చడం జరగదు ... ప్రస్తుత పరిస్థితి యిది ... యింకా వెల్లువలో యెందరి ప్రాణాలు కోల్పోవాలో, యింకెంత నష్టం జరగాలో...ఇదంతా ఎందుకొచ్చిందో... ఏం జరుగుతుందో...' ఆయనలో ఆయన గొణుక్కుంటూ సీతారామయ్యగారు వంటింట్లో లోపలికి నడిచారు.

పార్వతమ్మ అయోమయంగా గుమ్మంలో నిలబడిపోయింది విటో చూస్తూ. బహుశా ఆవిడ ఆ కవపటని దేముడిని కొడుకు క్షేమం కోసం ప్రార్థిస్తుందేమో! ●

ఒక వారం విపరీతం ఫాలాక్షుడు

ఇష్టంలేని పెళ్లి

తెంకనికోట్ట అనే వూరిలో తిమ్మరాయప్ప అనే ఆయన తన కూతురు 18 ఏళ్ళ మారమ్మకి వో పెళ్లిసంబంధం ఖాయం చేశాడట. వరునికి అదివరకే పెళ్ళయి, భార్య చనిపోయిందట. ఈవిషయం తెలిసి, మారమ్మ తనకి పెళ్ళి వద్దని, రెండోపెళ్ళివాడిని చేసుకోనని అన్నదట. కానీ, మారమ్మమొర ఎవరూ వినలేదట. పెళ్ళయి, పెళ్ళివారామెను తీసుకుని, తమ వూరు సాలివారం తీసుకుపోతే, ఆరాత్రి ఆమె అక్కడ ఎవ్వరూ చూడని సమయం చూసి, తనగదిలో వురిపోసుకుని చనిపోయిందట.

అన్నమాటకోసం ఆత్మహత్య

పోయిన దిండిగల్లు ఎన్నికలలో నిశ్చయంగా పాతకాంగ్రెసు వ్యక్తే గెలిచితీరుతాడని, అలా గనుక జరగని పద్ధతిలో తాను ఆత్మహత్య చేసుకుని తీర్తానని లంకకు చెందిన వో యువకుడు తన స్నేహితులతో పందెం కాశాడట. ఆప్రకారమే పాతకాంగ్రెసు వోటమివిని అతను ఆత్మహత్య చేసుకుని, అన్నమాట నిలబెట్టుకున్నాడట.

డబ్బుకోసం దారుణహత్యలు

తూత్తుకుడి గ్రామంలో ఆరుముఖత్తమ్మాళ్ అనే 50 ఏళ్ళ ఆవిడ, ఆవిడకూతురు 15ఏళ్ళ సుబ్బులక్ష్మి వుండేవారట. ఆరుముఖత్తమ్మాళ్ భర్త ఎనిమిదేళ్ళ క్రితమే చనిపోయాడట. ఆవిడ పెద్దకూతురు 30 ఏళ్ళ ముత్తాక్షికూడా ఆవూళ్ళోనే తన భర్తతో వుండేదట. ఆరుముఖత్తమ్మాళ్ మరది శంకరపాండ్యదేవర్ ఏదో ఒక పోలీసు కేసులో యిరుక్కుని దానికి ఖర్చుకోసం లస్తమానూ ఆవిడను డబ్బు అడుగుతూండేవాడట. ఇచ్చినంత కాలం యిచ్చి, ఆమీద, ఇహ నేనివ్వనందటావిడ. దాంతో శంకరపాండ్యదేవరుకు కోపం వచ్చి బలమైన కత్తితో ఆవిడ చేతులూ కాళ్ళూ నరికి, అడ్డొచ్చిన 15 ఏళ్ళ సుబ్బులక్ష్మిని కూడా నరికేశాడట. ఇద్దరూ విల విలా తన్నుకుని చనిపోయారట. ఆతరువాత పొలంలో పనిచేస్తున్న ముత్తాక్షిని చంపబోతే చంపకు చిన్నాన్నా అని ఆమె దండంపెట్టిందట. శంకరపాండ్యదేవర్ ఆమె రెండుచేతులనూ నరికేసి ఆనక తల నరికేశాడట. వారివంటిమీదనగలుతీసుకుని, పరారై పోయాడట.

నష్టాన్ని తట్టుకోలేక ఆత్మహత్య

మంగళూరులో 60 ఏళ్ళ రామస్వామినాయక్ అనే ఆయన తను చేస్తున్న కళ్ళజోళ్ళవ్యాపారంలో తీరనినష్టం సంభవించేసరికి దాన్ని తట్టుకోలేక, విషం త్రాగి, ఆత్మహత్య చేసుకున్నాడట. ఆయనకు భార్య ముగ్గురు పిల్లలు వున్నారట.

పాలకల్తీకి శిక్ష

పత్తికొండ అనే వూరిలో వొయిద్దరు పాలవర్తకులు కల్తీపాలు అమ్మినదానికి మెజిస్ట్రేటు నరసయ్యగారు చెరి రెండొందలూ జరిమానా విధించారట. ఆడబ్బు చెల్లించనిచో చెరి మూడు నెలల కఠిన శిక్ష అనుభవించినా తనకు సమ్మతే అన్నారట

గస్తీపోలీసు ఆత్మహత్య

సిత్తావాయ్‌తలై అనే వూరు రైల్వేస్టేషనులో వున్న పోలీసు స్టేషనులో 31వ తేదీ రాత్రి గస్తీ కాపలా కాస్తూ, డ్యూటీలో వున్న 27 ఏళ్ళ ఆరుముగం తన చేతిలోని తుపాకీతో తానే కాల్చుకుని, ఆత్మహత్య చేసుకున్నాడట. ఈతనికి వివాహమై వో యేడాదే అయ్యిందట.. అసలీ ఆత్మహత్యకు కారణం మాత్రం తెలియలేదట.



తప్పించుకోలేని విధి!

31వ తేదీ రాత్రి మద్రాసునుంచి ఢిల్లీవెళ్తున్న విమానంలో ప్రయాణం చేస్తున్న నీటిపారుదల శాఖ ఉపమంత్రి బలిగోవింద్ వర్మ మోహన కుమార మంగళాన్ని తన పక్కన కూర్చోమన్నారట. తనకు మధ్యవరుసలోనె హాయిగా వుంటుందని చెప్పి, మోహన కుమారమంగళం మధ్యవరుసలో కూర్చున్నారట. విమాన ప్రమాదంలో శ్రీ వర్మ బ్రతికి బయటపడ్డారట— హతవిధి పరిపాకఃకేనవా లంఘనీయ !!!

భూసంస్కరణలకి తర్పణ

మైసూరు రాజ్యసభలో భూసంస్కరణలబిల్లు స్వరూపమే సర్వనాశనమై పోయిందని, తన విచారాసమ్మతిని ప్రకటిస్తూ ఇండిపెండెంట్ సభ్యుడు వాట్సాళ్ నాగరాజన్ నిలబడి గ్లాసుడు నీళ్ళతో 'స్వాహా, స్వాహా' అంటూ తీవ్రంగా తర్పణాలు వొదలనారంభించారట. సభాధ్యక్షురాలు నాగరత్నమ్మ గారి కోరికనుగానీ, ఆజ్ఞనుగానీ విని తర్పణాలు ఎలపనందువల్ల ఆయనను నలుగురు మోసుకుని, బయటకు తీసుకు పోయారట.

బ్రిటిష్ మంత్రివర్గంలో స్త్రీసమస్యలు!

బ్రిటిష్ మంత్రివర్గంలో ఎంతమందికి కసబి వ్యభిచారిణులతో సంబంధం వున్నది అన్నవిషయం స్కాట్లండ్ యార్డ్ అపరాధ పరిశోధక శాఖ పరిశీలించి, విమాన దళ శాఖమంత్రి లార్డ్ లాంబ్టన్‌కు కూడా సంబంధం వుందని తెలియజేయ్యడంతో ఆయన రాజీనామా చేయడానికి సిద్ధపడ్డారట. స్త్రీ సమస్య అనాదిగా రాజకీయాలన్నీ తాకుతూనే వుండిస్మి

మేనల్లుడిని కాళికి బలి!

క్విలన్‌నుంచి 16 కిలోమీటర్ల దూరంలో వున్న అమూలవన అనే వూరిలో అళగేశన్ అనే ఆయన తన మేనల్లుడు దేవదాస్ అనే కుర్రాడిని భద్రకాళికి బలియిచ్చాడట. భద్రకాళిగుడిలో వోపెద్ద గొయ్యిత్రవ్వి సిద్ధంగా పెట్టుకుని, దేవదాసును గుడికి తెచ్చి గొడ్డలితో నరికి భద్రకాళికి నైవేద్యం పెట్టి, ఆనక ఆశరీరాన్నిముక్కలు ముక్కలుగా నరికి ఆగోతిలో వేసి, కప్పివేశాడట. ఈ విషయం తెలిసి దేవదాసుతండ్రి, తదితర వూరు పెద్దలూ ఆగుడి తలుపులు పగలకొట్టి అళగేశన్ని పట్టుకుని, పోలీసులకు అప్పగించారట.

సంజీవ్ సమక్షంలో జయా అమితాబ్‌ల వివాహం!

నటి జయబాధురికి నటుడు అమితాబ్‌బచన్‌కు జూన్ 3వ తేదీన బొంబాయిలో చాలాసీదాగా, సాదాగా వివాహం అయ్యిందట. చాలా కొద్దిమంది ఆహూతులలో శ్రీమతి గాంధీ కుమారుడు సంజీవ్ గాంధీ కూడా వున్నారట— అవునా!

ఒకవారంపిపరీతం

ఎడ్లబండీతో రైలు ఢీ

ఒకటో తారీఖు తెలతెలవారుతుండే సమయంలో తిరుపతినుంచి విజయవాడకు వస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్ మోదుకూరు లెవెల్ క్రాసింగు వద్ద వో రెండెడ్లబండిని గుద్దిన ఫలితంగా మూడు ప్రాణాలు పోయాయట. రెండెడ్లతో సహా బండి వాడుకూడా చనిపోయాడట. రైల్వే అధికార్లు లాతని కుటుంబానికి 300 రూపాయలు మంజూరు చేశారట—మరి ఎడ్లకుటుంబాలకో మరి!

వంటపాత్రలు దొంగతనం

లండనులో 21 ఏళ్ళ హిలరీ జేన్ మాంటిలో అనే ఆమె దొంగతనం చేసి, వంటపాత్రలన్న అమ్మిన నేరానికి న్యాయమూర్తిగారామెకు 12 నెలలు కారాగార శిక్ష విధించారట. అవివాహితైన ఆ హిల్లరీ నిండు గర్భిణిట. అయినా సరే ఆమె శిక్ష అనుభవించి తీరాలని జైల్లోనే ఆమెకు ప్రసూతి సౌకర్యాలేర్పాటవుతాయనీ కూడా అన్నారట. నవంబరుతో ఆమె శిక్ష పూర్తవుతుందట.

అత్తపోరు భరించలేక ఆత్మహత్య

ధర్మపురి జిల్లా కుండలపట్టి గ్రామానికి చెందిన కన్నయ్య భార్య 30 ఏళ్ళ మునియమ్మకు, ఆమె అత్తగారికి అనుక్షణం పడేది కాదట. ఈ పోరులో పరాజయాన్ని సహించలేక, మునియమ్మ మామిడిపండు రసంలోను, పాలల్లోనూ విషం కలిపి, అది తన నాలుగేళ్ళ దశరథరామన్, ఏడాది పిల్లాడు రవికి యిచ్చి, తానూ తీసుకుందట. దాంతో వాంతులు చేసుకుని, కొద్దిసేపటిలో ఆమె, ఆమె యిద్దరు కొడుకులూ కూడా చనిపోయారట.



బియ్యంకొరత - తలంబ్రాలకి స్వస్తి!

దేశంలో బియ్యంకొరత దృష్ట్యా పెళ్ళిళ్ళలో తలంబ్రాలు పోసుకోడానికి స్వస్తి చెప్పాలని, అసలే బియ్యందొరకని యీరోజులలో బియ్యాన్నలా తలంబ్రాలుగా జేసి వృధా చేయడం విచారకరమనీ ఫిలిప్పీన్స్‌లో జాతీయ ధాన్య సంస్థ అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేసిందట — వాటెబ్రాటెండియా!

* * *

జానపుడ్‌లో పోలీసులు వో వ్యభిచార గృహం మీద దాడి చేసి, 12 మంది యువతులన్న రక్షించారట. ఈ అందమైన అమ్మాయిలన్న హైదరాబాదు, బొంబాయి వంటి నగరాలనుంచి ఎవరో తెచ్చి అక్కడ వ్యభిచారగృహానికమ్ముతారట —వే కొన్ని!

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి...

ఎస్. వి. పి, జగ్గయ్యపేట

నిరుద్యోగ సమస్యవలన పూరికే కూర్చుని విసుగుచెంది విరక్తికల్గి ఆత్మహత్యను పూనుకునే యువకులు చాలా మంది వున్నారు. వీరికి మీరెలా పూరట కల్గిస్తారు?

ఉద్యోగం అంటే వైట్‌కాలర్ జాబీలే అనే దృష్టి మార్చుకోనన్నాళ్ళూ యువతకి నిరుద్యోగ సమస్య తప్పదు. చదువుకున్నంతమాత్రాన శారీరక శ్రమ తప్పనుకుంటే ఎలా?

వి. కె ఆర్, విజయవాడ

ఆడదాని ఘనత ఏమిటండీ?

సంఘ భవిష్యత్తు తల్లుల చేతుల్లోనే వుంటుంది నాయనా—కుటుంబరావ్గా, ప్రపంచం ఆడదాని మూలంగానే చేయిజారి పోతూందన్నది మీరంతా నమ్మితే—దాన్ని ఆడదే కదా తిరిగి రక్షించకలదు?

ఎమ్ కె; ఎమ్. వి, నందిగామ

ప్రశ్నావళి చదువుతున్నంతసేపూ బాగానే ఉన్నా చదివిన తరువాత ఏం పొందామన్న ప్రశ్నకు జవాబు దొరకడంలేదు.

వేరుసెనక్కాయలు, సిడతకింద పప్పు, కాలక్షేపం బటాణీలు, చేగోడీలు, సొప్పసెనగలు—యివన్నీ తినేశాక... ఏం పొందామని ఎవరూ ఆలోచించరు. తింటున్నంతసేపూ హాయిగా, సరదాగా కారంగా, పుల్లగా వుండదా?! రాసిన ప్రతిదీ దివ్య ప్రబంధంగా వుండాలనీ, కీసిన ప్రతిగీతా విశ్వాంత కళా ఖండం అయివుంటుందనీ, చేసిన ప్రతిపనికీ 'ఇదీ' ఫలితం అంటూ కంటికి కనబడాలనీ, మనస్సుకి తెలియాలనీ అనుకోడం అత్యాశ. సరదాకి మనుషులు కొన్ని పనులు చేస్తారు. నాటికి 'ఎన్ జోయ్‌మెంట్' ఫలితం

ఎమ్ ఎస్, కాకినాడ

మీ రెప్పుడు అమెరికా వెడతారు?

ఇప్పటికే— యీ సంవత్సరాంతానికి హో పాతిక ముప్పయి 'సేచూసినఅమెరికాలు' వస్తాయి. మళ్ళా నేనూ రాసి చెప్పడానికి కొత్త అమెరికా వుండదు. అంచేత మానేశాను శర్మగారూ!

పి. వి. ఆర్. కె, ఆర్, రాజమండ్రి

నేను మీ జీవితచరిత్ర రాయాలనుకుంటున్నాను.

శ్రీమతి దండుగ. ఏ దుర్గాబాయిగారి జీవిత చరిత్రేనా వివరేనా పూనుకుని రాయాలి. ఆదొక మార్గదర్శి అయి కొన్ని వేల మహిళలకి ఉత్సాహాన్ని, ముందుకు సాగడానికి దోహదాన్ని కలుగ చేస్తుంది. అటువంటి మహనీయురాలి జీవిత చరిత్ర రాసినా, చదివినా అర్థం ఉంది. ఆనందం వుంది.

ఆర్. పి. యు, అంపలాం

స్త్రీకి ఆత్మత్యాగం గొప్పదా?__ఆత్మ వంచన గొప్పదా?

నూటికి తొంభయిమంది స్త్రీలు ఆత్మ వంచన చేసుకుంటూనే బ్రతికేస్తుంటారు అది గొప్పనికాదు—తప్పనిసరి!.....ఇక స్త్రీలకి ఆత్మ త్యాగం, సహజగుణం. పురుషులకది కష్టతరం.

ఎల్. వి. ఆర్, ఖమ్మం

నా స్నేహితుడు పత్రిక రాగానే 'ప్రశ్నావళి' శీర్షిక వేరుచేంచి ముక్కలుచేసి పారేస్తాడు. ఏమిటిరా? అంటే 'కసి' తీర్చుకున్నా అంటాడు. ఏందుకేనా మంచిది కొంచెం జాగ్రత్తగా వుంటారా కె. రా. గారూ!

యీ తాటాకు చప్పుళ్ళకి బెదిరిపోయే కుందేలుని కాదు స్వామీ, ప్రశ్నావళి కాగితం వెనకవెనక్క ఏముందో ఏమిటో యీసారి కొంచెం చూసుకు చింపమనండి. ఏ సినిమా న్యూస్సేనా మిస్సవ కలదు!

ఎమ్. పి ఆర్, సుల్తానుబాద్

నేటి రోజుల్లో పరీక్ష రాయాలంటే కలంతో కత్తికూడా కావాలిట. మరి కత్తి ఏందుకండీ?

మహా! తెలియనట్టు! కాపీ కొట్ట నివ్వకపోతే పరీక్షాధికారి పని పట్టడానికి!

వి. వి. ఎన్, జోగిపేట

నేను పెళ్ళాడబోయే అమ్మాయి కలవారి కుటుంబంలోపుట్టి, పరువు ప్రతిష్ఠ ఉండి, చదువు సంస్కారవుండి శీలవతి గుణవతిగావుండి మా తల్లితండ్రులను గౌరవించే అమ్మాయిని నేను అర్ధాంగిగా స్వీకరించాలని నిశ్చయించాను.

మంచిది. అలాండి అమ్మాయిలు చాలామందే వుంటారు. కాని వాళ్ళూ మీలాగేచదువు, సంస్కారం పరువు, ప్రతిష్ఠ మొదలైనవన్నీ కల అబ్బాయిలు కావాలనుకుంటారు. ఎలా మరి! అంచేత కట్నంగ మాట చూసుకో తమ్ముడూ—మీ మగవాళ్ళకి కట్నం బాగా యిచ్చే వాళ్ళయితే—అమ్మాయిలో— మీరు కోరిన సర్వ లక్షణాలూ వున్నట్టుగా భావిస్తారా? ●

స్తారు. ఒకటే అరా కొరవగా కన్పిస్తే యింకో అయిదో పదో ఎక్కువ అడిగితే సరి—సరిపోతుంది. డబ్బుకీ—పెళ్ళికీ లింకె పెట్టే సి కుర్రాళ్ళకి కోర్కెలు వుండకూడదు. లాభాలే చూసుకోవాలి.

ఎ. పి. ఆర్, ఎన్. ఎస్. కె, ఖమ్మం

ఈ మధ్య స్త్రీల పేరులతో పురుషులు రచనలు వ్రాయడం శ్రోతల ప్రశ్నలకు జవాబులు యిస్తున్నారు. మీకుకూడా ఏవరైనా వున్నారేమోనని— అనుమానం;

మీకా అనుమానం అక్కరలేదు. నన్ను దాచకల వారెవరూ నా వెనుక లేరు!!.....ఆడపేర్లతో రాయడమేకాదు, బహుమతులు కూడా అందుకుంటున్న సిగ్గుపడని 'మగ ఆడ రచయిత'లున్న యీ రోజుల్లో సిసలైన నాలాంటి ఆడ రచయితలు అవస్థ పడుతున్నాం. ఆడపేరు పెట్టుకున్నా కనీసం యిది నా 'కలంపేరు' అని చెప్పుకునే సంస్కారమేనా లేకుండా పెళ్ళాలని పల్లెసీటికి కూడా వినియోగిస్తుండడం చూస్తుంటే— సిరి సౌరుషం ఏమైపోయింది? అనిపిస్తుంది.

పి. జి. కె పి, ఎస్ జి. ఎల్, జంతిన (ఒరిస్సా),

మీ జీవితాన్ని దేనితో పోల్చుతారు? దాని విలువెంత?

ఇంకా దేనితో పోల్చుకోవాలో తెలియడంలేదు బ్రదర్! తెలియందే దాని విలువ ఎలా చెప్పడం!

కె డి, ఆర్, గూడపల్లి

స్త్రీపట్ల మీ అభిప్రాయం ఏమిటి? స్త్రీకి విద్య ఏంతవరకు అవసరం?

స్త్రీపట్ల నా అభిప్రాయం విడిగా చెప్పక్కరలేదు సోదరా! నేను స్త్రీజన పక్షపాతినని, వాళ్ళ గొప్ప చాటుతూ, వారిని ఆకాశానికెత్తుతూ, నెత్తికేసుకువస్తాననీ, అంతా తిడుతూనే వున్నారు! ఇక పురుషుడు ఏంతవరకూ చదువుకోవచ్చునో తెలిసే కదా. స్త్రీ కూడా అక్కడిదాకా చదువుకోవచ్చునని తేలడానికి! విద్యా సముపార్జనకి స్త్రీ పురుష భేదం లేదు. ఎవరిష్టం వచ్చినంత వారు చదువుకోవచ్చు.

సత్యశ్రీ, కొత్తగూడెం

స్త్రీకి ఆడది అన్న పదం సరిగ్గా సరిపోయిందా, అది ఆడకుండా యితరులను బాగా ఆడీయ్య కదలదంటాను. మీరేమంటారు?

ముందు సభ్యత నేర్చుకోమంటాను. మీకంటే ఏం తీసిపోయిందని స్త్రీని 'అది, ఇది' అంటున్నారు. మీలాంటివాళ్ళ చేతుల్లో గౌరవం మర్యాద, వ్యక్తిత్వం అన్ని చంపుకుని తోలుబొమ్మలాగా ఆడుతోంది కనుక ఆడది అంటున్నారు. అంతేగాని ఆడించగలదనికాదు. నిజంగా మీరనుకుంటున్నట్టు ఆడది సెమన్నీ ఆడిస్తున్నట్లితే ఇలా రాయకలరా?

నేనంత కష్టపడలేదేమో! 'ఏలా మాట్లాడలి, ఏలా పిలవాలి?' అని నాలో నేనే ప్రశ్నించుకున్నాను.

పేరు అడగవచ్చు నేమో?

అవును. సంభాషణ అలా మొదలుపెట్టవచ్చు!

గోడకు వీపును ఆన్చి, నైలాన్‌తెర పై భాగం గుప్పిట్లో పట్టుకుని, ఆమెవైపు తిరిగి అన్నాను. 'నీ పేరడగవచ్చా!' అని.

ఆమె మాట్లాడలేదు. ముందు తాను కూర్చున్న భంగిమలో అలాగే కూర్చున్నది.

'సిగ్గు పడుతున్నావా?'— ఈ ప్రశ్న అడిగిన తర్వాత జ్ఞాపకం వచ్చింది – వార కాంతలకు సిగ్గేమిటని! నా ప్రశ్నకు నేనే సిగ్గుపడ్డాను.

ఆమె సమాధాన మివ్వలేదు.

'మాటలు రావా?' తియ్యగా అడిగాను కాలి బొటనవ్రేలితో తివాచీమీద రాస్తూ.

ఆమె, క్రిందకువాల్చిన తన ముఖం పైకెత్తలేదు. మేలిముసుగు సవరించను గూడా లేదు!

'ఊహూఁ! ఇంత కళాత్మకంగా, నా అభిరుచులకు తగ్గట్టుగా ఇన్ని ఏర్పాట్లు చేసిన నీకు, మాటలురావని నేననుకోలేను. చెప్పవా? తియ్యగా నీ పేరు చెప్పవా?' బతిమాలుతూ అడిగాను.

రేడియోగ్రామ్‌లో ప్లేటు మారింది. ఎమ్. ఎస్. గోపాలకృష్ణన్‌గారి వాయులీన వాద్యం హిందోళ రాగాలాపన జరుపుతోంది. అతిమధురంగా!

'ఈ రాగమంటే నాకెంతో యిష్టం! నీకూ యిష్టమేనా?' అన్నాను గోముగా!

ఔనన్నట్లు తలమాత్రం పంకించింది.

కాని ఆమె మౌనవ్రతం నన్ను కలవర పెడుతోంది.

'ఈ వృత్తిలో ఏమైనా కొన్ని లాంఛనాలున్నాయా? అవి నాకు తెలియడంలేదా?! మొరటుగా తెరతొలగించుకుని, జబ్బ పట్టుకుని మంచంమీద కూర్చోపెట్టి మాట్లాడిస్తేగాని మాట్లాడే అలవాటు ఈమెకు లేదా?' అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను.

ఆ సుందరం కూడా ఆ విషయంలో నాకేమీ చెప్పలేదే?!

పోనీ, ఆ విషయం ఆమెతో అంటేనో?!

'నీ పేరేమిటో నాకు తెలియగూడదని నీ ఉద్దేశ్యమైతే ఆ విషయం పై నిన్ను

ఒక పౌర్ణమి రాత్రి

(11వ పేజీ తరువాయి)

మాట్లాడించను. కాని నీతో మాట్లాడడానికి నీకో పేరుండాలిగనుక నాకు వచ్చిన ఒకానొక కథానాయిక పేరుతోనే నిన్ను పిలుస్తాను. 'వనితా' అని పిలుస్తాను. నీకు ఇష్టమేనా?' అన్నాను. రంగు టద్దాల కిటికీవైపు చూస్తూ!

సమ్మతి వ్యక్తపరచినట్లు తల వూపింది ఆమె.

'చూడు వనితా! ఇలా మీసంటివాళ్ళ ఇంటికి రావడం ఇదే నాకు మొదటిసారి! నిన్ను మాట్లాడించడానికి నే చెయ్యవలసిందేమైనా ఉంటే, ఆ లాంఛనాలని వివరించు.' అంటూ బతిమాలుకున్నాను.

ఆమె ఇంకా మౌనంగా నే ఉండిపోయింది!

కలవరంతోపాటు ఒక విధమైన ఆవేశం, విషాదం, నా మనసునిండా అలుముకున్నాయి.

చేతులు రెండూ కట్టుకుని, సీలింగ్ వైపు చూస్తూ అన్నాను.

'వనితా! ఇది నా జీవితంలో పరీక్షా సమయం! కలవరంతో అలసిపోయిన నా హృదయం నీ మౌనంతో మరింత కలవర పడుతోంది. చల్లని వెన్నెలలో తెల్లని టెరిలిన్ చీర మేలిముసుగులో ఒంటరిగా తన ప్రియుడికోసం నిరీక్షించే సుందరాంగిను నా కథల్లోనూ, కవితల్లోనూ ఊహించుకోడం తప్ప, కంటితో ప్రత్యక్షంగా ఇంతవరకూ చూడలేదు! నా హృదయంలో ఎక్కడో మారుమూలన దాగివున్న తృప్తి చెందని కోరికను నా పాత్రలచేత పలికించడం తప్ప, రహస్యంగా నేను విప్పి నీవంటివారితో ఇంతవరకూ ఎప్పుడూ చెప్పుకోలేదు. కడలిలోని కెరటాలలా అనుక్షణం నా మనసులో పొంగే భావాలనీ, విషాదాలనీ, ఏకాంతంగా నీ వంటి మగువ వద్ద చెప్పి తృప్తిచెందాలనీ, నా హృదయ భారం తగ్గించుకోవాలనీ, నివురుగప్పిన నిప్పులా నా గుండెల్లో రగుల్కొనే బాధను శాశ్వతంగా చల్లార్చాలనీ ఇన్ని మెట్లెక్కి, ఇంత దూరం వచ్చాను. వనితల రక్త మాంసాలతో వాణిజ్యం సలిపే వ్యక్తిగా నన్ను జమకట్టవద్దని ప్రాధేయపడుతున్నాను!'

ఒక్క నిట్టూర్పు విడిచి ఆమె వైపు చూశాను. నా మాటలు ఆమెలో చలనం కలిగించాయి. ఆమె అప్పటినుండి లేచి రేడియోగ్రామ్ ఆపుచేసి, తిరిగివచ్చి, తెరకు ఆవతలివైపు నాకు దగ్గరగా కూర్చుంది. అసంకల్పితంగా నేనూ కూర్చున్నాను; ఆ మెత్తని తివాచీ మీద. తెర క్రిందనుండి ఆమె చేతిని నా కందించింది. మృదువుగా నున్న ఆమె చేతిని నా చేతుల్లోకి తీసుకున్నాను. నాలో ఆవేశం పరాకాష్ట నందుకుంది. కళ్ళు మూసుకుని శూన్యంలోకి చూస్తూ అన్నాను.

'నా వ్యక్తిత్వాన్ని ఇప్పటికైనా నవ్వు అర్థం చేసుకున్నావని తలుస్తాను వనితా! ఈ ఆప్యాయతకోసమే, ఈ లాలనకోసమే ఇన్నేళ్ళుగా, ఇన్నాళ్ళుగా మథనపడ్డాను. ఇలాటి అనుభూతి, ఈ స్థాయి ఆనందం, నా జీవితంలో అనుభవించి, సమంగా పదేళ్ళయింది. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనే గడిపిన ఆఖరి రోజులవి! ఆ తొలియవ్వనంలో, ఆమె స్నేహంలో పొందిన ఆనందంలో, ఎన్నో కథలూ, గేయాలూ రాశాను. నా కథలకు బహుమతులు వచ్చాయి. నా గేయాలు ప్రశంసలందుకున్నాయి. మా స్నేహం యొక్క సారాంశం ఆ కథలుగానే, ఆ గేయాలుగనే మిగిలిపోయింది. ఆ రోజు కూడా, ఇలాగే మృదువైన ఆమె చేతిని నా చేతిలోకి తీసుకుని ముచ్చటగా ముద్దెట్టుకుని, మా యిద్దరి ప్రేమ పవిత్రబంధంగా మారాలనీ, మేమిద్దరం వివాహం చేసికోవాలనీ నా కోరిక వెలిబుచ్చాను. ఆ తరువాత మా యిద్దరిమధ్యా కొన్ని మాటలు జరిగాయి. ఆ మాటలు మొదట మా చేతులను విడదీశాయి. తరవాత నా మనసును కూడా విడదీశాయి. ప్రేమించడం అనేది కేవలం పెళ్ళిచేసుకునేందుకు కాదనీ, ప్రేమ అనేది యవ్వనదశలో సాధారణంగా అందరూ చేసేపనే అనీ, దానికంత పవిత్రతను జతపరచడం అనవసరమనీ, పాశ్చాత్య నాగరికతనుచూసి మనం నేర్చుకోవలసిన విషయాలు చాలావున్నాయనీ, మొట్టమొదటిసారిగా ఆమె మనోభావాన్ని వ్యక్తపరచింది. మా చేతులు చాలాసార్లు కలుసుకున్నా, మా కళ్ళెన్నోసార్లు మాట్లాడుకున్నా, మా చెంపలనేకమార్లు రహస్యాలు చెప్పుకున్నా, ఆమెప్పుడు తన పాతివ్రత్యాన్ని భంగపరిచేవిధా

తాను తలచలేదంటి: అంతే, ఆనాటితోనే ఆమె నా జీవితంలోనుంచి జారుకుంది. పైపై మెరుగులు చూచి భ్రమపడి పోయాననీ, తొందరపడి ఆమెపై ఆశలు పెంచుకున్నాననీ, ఆమె కోరుకున్నది పాలరాతిలా, పచ్చని దబ్బపండులా వున్న నా శరీరాన్ని కాని, నా మనసునుగాదనీ అంతవరకూ నేను తెలుసుకోలేక పోయాననీ నన్ను నేనే నిందించుకున్నాను. భగ్న ప్రేమికులున్నాయి పిచ్చివాడిలా తిరిగాను కొన్నాళ్ళు.

'ఆ తరువాత నాకు ఉద్యోగం వచ్చింది. వివాహం జరిగింది లాంఛనంగా. పిల్లలు కూడా పుట్టుకొచ్చారు. వరసగా ఫలగురు. కాని నా రచనా జీవితం ఆనాటితోనే అయిపోయింది. యాంత్రికంగా జీవితం సాగిస్తున్నప్పుడు ఏదో ఒక సమయంలో ఆ మధురక్షణాలు గుర్తుకు రాక మానవు! కాని ఆ విషాదాన్ని ఎలా వ్యక్తపరుచుకోడం? ఆ భారాన్ని ఎలా తీర్చుకోవడం?! నా బాధను ఎవరితో పంచుకోవడం?'

మృదువుగా తన చేతిని విడిలించుకొంది ఆమె. ఆ కటిలిక తిరిగి వన్ని లోకంలోకి తీసుకువచ్చింది. తెరలో నుండి ఆమెవైపు చూచాను. కళ్ళలో నుండి చెక్కిళ్ళపైకి రాలిన రెండు నీటి బిందువులను ఆ చేతితో తుడుచుకుని, తన చేతిని మళ్ళా నా కందించింది నాలో ఆవేశం హెచ్చుస్థాయిలో విహరించింది

ఆమె చేతిని నా హృదయానికి హత్తుకున్నాను.

'నేను నిజంగా ధన్యుణ్ణి వనితా! నీ కథను విని, నాతోపాటు ఏడ్చేవాళ్ళు అసలీ ప్రపంచంలోనే ఎవ్వరూ ఉండరని ఇన్నేళ్ళు దిగులు చెందాను. నా విషాద గాథ విని ఒక్క వనిత కళ్ళల్లోనైనా ఒక్క నీటిబొట్టునైనా రాల్చగలిగితే, అదే నాకు పదివేలు! యన్ననాని కొత్తగా అర్థం తెలిసే ఆ రోజులో మనసు ఆరాధించే మగువచెంత గడిపిన ఆ మధురక్షణాలు నాకేగాదు ఏవ్యక్తికైనా ఎలో సురపురాని మట్టాలు! అలా పెరిగి, అనుబంధం వివాహబంధంగా మారాలని ఆమెను నేనారాధించాను. ఆమె దృక్పథాన్ని అర్థం చేసుకోలేక భగ్నప్రేమికున్నయూను ప్రపంచానికి ఈ విషయాలేవీ తెలియవు. అనాడన్ని కథలు రాసేవాణ్ణి ఈ నాడెందుకు రాయడం లేదని కనిపించినప్పుడల్లా అడుగుతుంటారు స్నేహితులందరూ? ఆవేశంరాదని చెప్తే వినరు నా మనోవేదన అర్థం చేసుకోలేరు. తిరిగి నా నుండి అనాటి కమ్మని కవిత్వాన్ని బయటకు పలికిద్దామని నా పాత స్నేహితులంతా చేసిన ప్రయత్న ఫలమే మన ఈ నాటి ఈ కలయిక. ఎంత అర్థించినా వినక వన్ని పనికి ఒప్పించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, మనసులోని బాధను శాశ్వతంగా మరచిపోవాలనీ, నేనీ పనికి పూనుకోడానికిన్ని షరతులు పెట్టాను. సంగీతమంటే యిష్టమున్న యువతి కావాలన్నాను. నాట్యం చేతనయిన మగువ కావాలన్నాను. నా వయస్సు కంటె కొంచెం తక్కువ వయసుగల మదవతి కావాలన్నాన. అన్నింటి కంటె మించి, మంచి మనసుగల ఆడది కావాలన్నాను'

నా ఆవేశంలో నుండి తేరుకునే సరికి ఆమె చేతులు నా చేతుల్లో లేవని గ్రహించాను. మనకగా మాత్రం ఆమె కనిపిస్తోంది మోకాళ్ళపై కళ్ళు తుడుచుకుంటూ!

చెప్పలేని తృప్తి ఏదో నా మనసుని తేవరిరిపోరింది: నా హృదయం భారం పూర్తిగా తగ్గిపోయింది. కృతజ్ఞతాపూర్వకంగా ఆమెకు చెప్పాను. 'వనితా, నన్ను క్షమించు! ఎంతో ఆహ్లాదకరంగా గడవవలసిన ఈ సమయాన్ని ఇలా విషాదమయం చేశాను. కాని నా వరకూ ఇది నిజం — విషాదంలోనే ఆనందముందని పిస్తుంది. నే పిచ్చిగా వాగుతున్నాననీ, సోది చెప్పి విసిగిస్తున్నాననీ, నువ్వు నన్ను పరిహాసిస్తావనుకున్నాను. నా విషాదంలో పాలు పంచుకుంటూ నా హృదయ భారం తగ్గించిన నీకెంతేనా ధన్యవాదాలు ఒకరి విషాదాన్ని అర్థం చేసుకోడం అందరికీ చేతనైన పనిగాదు. చేసేది ఎంతో చెడ్డపని అయినా, నీ దగ్గరకు రావడం నా అదృష్టం. నే వచ్చింది కేవలం శారీరక సుఖం కోసం గాదనీ, మనసు విప్పి మాట్లాడడానికనీ నీవిపాటికి తెలుసుకునే ఉంటావు. మనోవేదనతో కృంగి కృశిస్తున్న నగారికి మీ మందిరాలలో శాంతి కల్గిస్తారనీ, గాయపడిన హృదయాలకు కట్టుకట్టి గాయాలు మాన్పే శక్తి మీలో వుందని నాకు తెలుసు యుద్ధాలకు వెళ్ళిన మహావీరుల ఆవేశం వెనుక పతితలైన మీ వంటి వనితలెందరో ఉండి వున్నారని నాకే



జూన్ 15వ తేదీన షష్టిపూర్తి జరుపుకున్న శ్రీ తిరుమల రామచంద్ర, శ్రీమతి అనంతలక్ష్మి

ఒక పౌర్ణమి రాత్రి

ప్రోత్సాహంతోనే ఆ పేరులు యుద్ధాలు జయించగలిగారనీ కూడా నాకు తెలుసు. అయినా మీ వృత్తిపై నాకు పరమ అసహ్యం! మనసు విప్పి మాట్లాడే మగువలు మీలో అసలుండరని ఇటువంటి రాత్రి గడపిన నా స్నేహితులు ప్రోత్సహించినా, ఇన్నాళ్ళూ కాదన్నాను! ఇప్పుడనిపోతోంది నా స్నేహితులు నన్ను మోసం చెయ్యలేదని— నీకు నిజంగానే మనసుంది!!'

ఆమెకు మరి కొంచెం దగ్గరగా జరిగాను. తెర తొలగించి ఆమెను నావైపు తీసుకున్నాను. ఆప్యాయంగా ఆమె చేతిని పట్టుకుని నిలబడ్డాను ఆమె కూడా లేచింది. మౌనంగా ఆమెను మంచం వద్దకు నడిపించాను. పరుపుపై కూర్చుని ఆమెను కూడా ప్రక్కనే కూర్చుండపెట్టుకున్నాను. ఆమె కళ్ళల్లోకి చూద్దామని మేలి ముసుగు తొలగించబోయాను. ఆమె కన్నీటి ధారలతో నా చేయి తడిపింది. ఆశ్చర్యంతో చేతిని వెనక్కు లాక్కున్నాను. ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఒక్కసారిగా లేచి నించున్నాను. ఆమె ఏడుపు నాపై సానుభూతి ప్రకటించడం వల్ల మాత్రమే కాదని అనిపించింది. జాలిగా అడిగాను. 'నీ శరీరంతో వ్యాపారం చేయడానికి నే రాలేదని నే నుందే చెప్పాను. నీవంటి వాళ్ళతో గడపడం ఇదే నాకు మొదటిసారి ఏ కారణంగానైనా నీకిది బాధగా ఉంటే చెప్పు—ఇందులో బలవంతం లేదు!'

ఆమె అక్కడ నిలబడలేక పోయింది. తెరచాటుకు పోయి రోదిస్తోంది. నా ఆవేశం చల్లారిపోయింది.

'డబ్బు పుచ్చుకుని మోసం చేశావని నేనసలు అనుకోను. చెప్పు వనితా! నిజం చెప్పు!' ప్రతిమాలుతూ ఆమె దగ్గరకు వెళ్ళాను.

మొట్ట మొదటిసారిగా ఆమె నోరు విప్పి, గద్గద కంఠంతో చెప్పింది. 'మీలాంటి మనసు గలిగిన మనిషి ఇక్కడికిరావడం ఇదే మొదటిసారి! మనసున్న మగవారు గనుక, మా వృత్తిలోని కష్టసుఖాలు ఊహించుకోగలిగే మనిషి గనుక. మీ దగ్గర చనువు తీసుకొని చెపుతున్నాను. ఈ గది బయట నా జీవితం గురించి చెప్తే మీరు కంట తడిపెట్టకుండా ఉండలేరు. నేను గాఢంగా ప్రేమించే నా అందాలపాప, మూడు నెలల పసిగుడ్డు వింతో జ్వరంతో నిన్నటి నుండి బాధపడుతోంది. దాని వళ్ళు కాలిపోతోంది. ఎన్ని మందులిచ్చినా ఇంకా అలాగే వుంది. బలవంతంగా దాన్ని విడిచిపెట్టి వచ్చాను. ఇలా నే రాకపోతే నా సంపాదనకు నష్టం వస్తుంది. నా ఉద్యోగం ఊడిపోతుంది. నా జీవితం నరకమైపోతుంది. అందుకే వచ్చాను; కాని కరుణ గల మీ వద్ద ఈ సత్యం దాచలేక పోయాను. ఇప్పుడు మీకే సుఖమూ ఇవ్వలేను. క్షమించి నన్ను వదిలిపెట్టండి, వెళ్ళి పోనీయండి.' ముఖం తెరలో దాచుకుని రోదించింది.

అయోమయంగా ఒక్క నిముషం పాటు ఆమెవైపూ ఆ గదిలోని వస్తువుల వైపూ చూచాను. నా శరీరం నిండా తేళ్ళూ పాములూ పాకినట్లయింది. ఒక్క నిట్టూర్పు విడిచి గది బయటకు వచ్చాను. ఆ వయసు మళ్ళిన నయారి కోసం చూడకుండానే గబగబా మేడమెట్లు దిగేశాను.

* * *

నాలు రోజుల తర్వాత, యాంత్రికంగా ఆఫీసులో పని చేసుకుంటున్న నా మేజామీద ఒక ఉత్తరం పడింది. కవరు చించుకుని కంగారగా చదివాను.

'పూజ్యులైన మోహన్ గారికి మీ వనిత నమస్కరించి వ్రాయునది—పదేళ్ళ క్రిందట ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిసరాలలో మనం గడిపిన ఆ కొద్ది నెలల కాలాన్ని మీరింకా మననం చేసుకుంటూండడం నా అదృష్టం. పవిత్రమైన మీ భావాలలోని అర్థాలు తెలియక, మీ స్నేహాన్ని పోగొట్టుకొని, చూచిన మగవాళ్ళనందర్నీ పిచ్చిగా ప్రేమిస్తూ, చుక్కానిలేని పడవలా జీవితం సాగించి, మోసపోయి, పతితనై ఈనాడీ జీవితం సాగిస్తున్నాను. 'ఒకే భార్య — ఒకే భర్త' అనే సిద్ధాంతం ఒక్కటే మన సంస్కృతినీ, మన సంఘాన్నీ కాపాడగలదని—ఆ సిద్ధాంతాన్ని పాటిస్తూ ఉన్న మీ కంటె, దాన్ని వ్యతిరేకించిన నేను తెలుసుకోగలిగానని రాస్తే మీరు తప్పక సంతోషిస్తారు. ఆ చట్టానికి బద్ధులై మీకలా బ్రతికేవారు ఈ రోజుల్లో చాలా అరుదు. అందుకనే, నిష్కళంకమైన మీ జీవితానికి మచ్చ కలుగ కూడదనే, చివరి ఘడియల్లో, మొన్నరాత్రి అలా ప్రవర్తించాను. వింతో పవిత్రమైన భావాలుగల మీ వంటి వారికి అప్పటికే పాతివ్రత్యం పోగొట్టుకొన్న నేను భార్యగా ఉండకూడదని ఆనాడు మీ స్నేహానికి కావాలనే దూరమయ్యాను. మీ మంచి నియమానికి భంగం కలగకూడదని మొన్నరాత్రి అలా నటించాను. మీ వంటివారు మన సంఘంలో నూటికొకళ్ళైనా ఇంకా ఉండడం వింతేనా అవసరం మొన్న రాత్రి మీరు గడిపిన కొద్ది క్షణాలలోనూ ఆనాడు మనం గడిపిన మంచి రోజులు గురుతుకు వచ్చాయి. మీపై మళ్ళీ కోంక గలిగినా, మీ కోరిక తీర్చాలనే ఆశ నన్ను రేకెత్తించినా మీ ఆత్మని, శరీరాన్ని కలుషితం చేయకూడదని ఆఖరి సమయంలో చిన్న అబద్ధమాడేను. నిజానికి నాకు పిల్లపాపలు లేరు!

మొన్నరాత్రి మీరు రాబోతున్నారని ముందుగా నాకు తెలిసినప్పుడు మొదట చాలా ఆశ్చర్యపడ్డాను. మీ రీపనికి ఇష్టపడ్డారా అని. తరువాత చాలా భయపడ్డాను. మళ్ళీ మీకు నా ముఖం ఎలా చూపించాలా అని. నన్ను నన్నుగా ప్రేమించిన మీతో ఇంతవరకూ నేననుభవించిన కష్టాలు చెప్పుకుని వాపోవాలనీ, నాకు నచ్చిన విధంగా ఒక్కరాత్రి గడపాలనీ కూడా అనిపించింది. కాని ఆఖరికి నిర్ణయించుకున్నాను. మీ నియమాన్ని భంగపరచకూడదనీ, మీకు నా ముఖం చూపకూడదనీ.

కవితల్లడానికీ, కథలు రాయడానికే ఆవేశం రావాలనీ, ఆనందం కావాలనీ, ఇలాటి పనులు మరెప్పుడూ మీరు చేయకూడదని అర్థిస్తూ, మీ శ్రేయస్సు కోరే—మీ వనిత.' ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press: 8 & 9, Thambu Chetty Street, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Editor : S. Radhakrishna.



"శ్రీవారు—మావారు" చిత్రంలో వాణిశ్రీ.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.